కాకలవిటులచూపు కాంతలపైనుండినట్లు।
తేకువనుండవలదా దేవునిమీఁదటను॥
పసిబిడ్డలకు నాస పాలచంటిపైనున్నట్లు।
కొసరి భక్తివలదా గోవిందునిపై ।
వెసఁదెరువరి తమి విడి వలసినున్నట్లు।
వసియించవలదా శ్రీవల్లభుమీఁదను॥
నెప్పున ధనవంతుఁడు నిధిగాచియుండినట్లు।
తప్పకశ్రీవేంకటేశుఁ దగులవద్దా।
అప్పసమైన భ్రమ అలజాలాలకున్నట్లు।
యిప్పుడేవుండవలదా యీతనిమీఁదను॥ ౪.౨

సాళంగనాట.

పల్లవి

యెట్టుగడించె దైవము యిందరికినిసుఖము ।
పట్టినభ్రమవంటిది పంచేంద్రియసుఖము ॥

(చరణము)

పచ్చివలెనె తోచు పండ్లముక్కలువోపు ।
మచ్చికం గాంతలతోడి మదసుఖము ।
వచ్చినట్టనెవుండు వండవండనట్లౌను ।
పచ్చి తా తొల్లి జేసినదానఫలసుఖము ॥
మోవనియట్లువుండుము లిగెపాటిభారము ।
భావించి యెత్తుకొన్న సంపదసుఖము ।
కైవశమైనట్లుండు కడదంకావళకులే ।
తేవల ననుభవించే దేహభోగసుఖము ॥
మిక్కిలితీపై వుండు మీసాలమీదటితేన ।
చక్కటినానాటి సంసారసుఖము ।
తక్కక శ్రీవేంకటేశు దాసులకు చిక్కివుండు ।
అక్కడ నిక్కడను బ్రహ్మానందసుఖము ॥ ౪౩

కొండమలహరి.

పల్లవి

యెన్నండుదేవునిం గనేమెన్నండు బుద్ధిరింగేము ।
తన్నుందానే హరి మమ్ము దయఁజూచెగాక ॥

(చరణము)

మాటాడుటొక్కటేకాని మాకునుఁబసులకు ।
చాటువఁ బంచేంద్రియాలు సర్వసమమే ।
గాటానఁజెరియుంచుటేకాని రాళ్లకునుమాకును ।
యీటులేని భవబంధాలిన్నియును సమమే ॥

దొడ్డదేహమింతేకాని దోమలకును మాకును ।
జడ్డులేని జీవాత్మ సర్వసమమే ।
ఒండినరుచులెఱుంగుటొక్క విశేషమేకాని ।
యెడ్డతనము మాకై తేని జంతుసమమే ॥
చేరెచదువులేకాని చిలుకలకు మాకును ।
సారెకు నక్షరములు సర్వసమమే ।
యీరీతి శ్రీవేంకటేశుండిటు నన్నుగాచెంగాక ।
నేరమి యిన్నాళ్ళు నాదే నేనిందరిసమమే ॥ ౫౪

గుండక్రియ.

పల్లవి

వివరించిచూడఁబోతె వెరగయ్యీనాకునేడు ।
తవిలిపుట్టిననాడు తనువులెందుండెనో ॥

(చరణము)

జనని గర్భములోన సరినేనుండేనాఁడు ।
యెనసియేడనుండెనో యీయాస ।
మునుపనంతకు తొల్లిమునింగి పరలోకము ।
కొనలనుండెడినాడు కోపములెందుండెనో ॥
పొత్తుల లోపలి నేను పొడలువెట్టినాడు ।
యిత్తల జవ్వనమదమెందుండెనో ।
నిత్యము నిదురలోననే గలలాగన్నినాడు ।
యెత్తి యీకాపురము లివి యెందునుండెనో ॥
మానక పంచేంద్రియమత్తుండన్నై వున్ననాడు ।
యీ నేటి బ్రహ్మానందమెందుండెనో ।
తానే శ్రీవేంకటేశుండు దయఁజూచెఁగాకనన్ను ।
ఆనుకొన్న కర్మము యేమిటఁతానుండెనో ॥ ౫౫

గుజ్జరి.

పల్లవి

పాపముచేరువ ప్రాణునికి ।
యేపుసపుణ్యంబేదోకాని ॥

(చరణము)

ముక్కనునున్నది ముంగోపంబిది ।
యెక్కువశాంతంబెందున్నదో ।
చిక్కనియాసలు చేత్రిలోనున్నది ।
గక్కనవిరతేకానముగాని ॥
కన్నులనున్నది కామాంధకారము ।
యెన్నిక విజ్ఞానమెందున్నదో ।
వున్నదినాలుక నూరకధైన్యము ।
యిన్నిట ధైర్యంబెఱుగముగాని ॥
అవిగో తనువున ననాచారములు ।
యీవల సధర్మంబెందున్నదో ।
వివరమెసంగి శ్రీవేంకటేశనా ।
భవమీడేర్చంగ బ్రబికితింగాని ॥

శుద్ధవసంతం.

పల్లవి

కలకాలమెవ్వరికిగా బాటువడదేహి ।
వలలంబడి తుదనొకరివాఁడుగాడాయె ॥

(చరణము)

పాపకర్మపుమనసు పంచేంద్రియములకే ।
చూపించెగాని దయంజూడడాయె ।
దీపనపుటన్యాయదేహంబు రుచులకే ।
వాపించె ననుమొకము వడిందనుపదాయె ॥

సిగ్గుమాలినవయసు చెలుల యెంగిలిమోవి ।
కొగ్గించి దొరతనంబొసగదాయె ।
నుగ్గయినయీయాస నూరుగురిఁగొలిపించి ।
తగ్గించిగర్వంబు దరిజేర్పదాయె ॥
మాలుగలసినబ్రదుకు మాయలోనేకలిపి ।
యేలకో ఘనసుఖంబియ్యదాయె ।
యీలోన శ్రీవేంకటేశ్వరుండు ననుఁగాచె ।
నాలోనిపొందికలు నాకునరుచాయె ॥ ౪౭

గుజ్జరి.

పల్లవి

తెలిసిబ్రదుకరో దేహులాల ।
వలెననితలంచిన వారివాఁడేదేవుండు ॥

(చరణము)

తనుంగొలువకుండితే తారమువెట్టఁడేలిక ।
పెనంగి కొలువకున్నఁబెట్టుదేవుండు ।
జనుగుచు విడుతురు చుట్టాలు దరిద్రులై తే ।
వెనువెంటనెంతయిన విడువఁడుదేవుండు ॥

అంతట ముదిసితేను అంగలు రోతురు ।
అంతరాత్మ యెన్నఁడు రోయఁడుదేవుండు ।
వింతగా నన్నదమ్ములు విసానకలుగుదురు ।
బాఁతనే తానలుగఁడు పుట్టించినదేవుండు ॥

వొదిగిమూలనుండితే పూరివారుమరతురు ।
వదలకెందున్నా మరువఁడుదేవుండు ।
తుదిముట్ట రక్షించు దుఃఖములెల్లనణంచు ।
యెదుట శ్రీవేంకటేశుఁ డీతండెపో దేవుండు ॥ ౪౮

అధ్యాత్మ సంకీర్తనలు

గుజ్జరి.

పల్లవి

సిగ్గుమాలినజీవుండు దా।
మొగ్గిన-చోటనే ములుగుగాక ॥

(చరణము)

ఆలుబిడ్డలకున్నై యెల్లకాలము।
పాలుమాలక పాటువడి।
తీలుగావచ్చితే దేవునిదూరును।
యేలనాడే యిదియెఱుంగడా ॥

కిమ్మల విషయకింకరుండై తా।
నమ్మదువోయె నందులకే।
కమ్మకోవచ్చిన కమ-ముదూరును।
యిమ్మలనాడిదియెరుంగడా ॥

బ్రతికెనన్నాళ్లు భ్రమసి దేహమే।
మితిలేక వొమిమీదట।
గతియని శ్రీవేంకటపతిజేరు।
హితవని నాడెయెరుంగడా ॥

గొళ.

పల్లవి

అప్పుడే కృతార్థుండు అప్పుడేలోకపూజ్యుండు।
తప్పులేదు ముప్పులేదు దైవమేగురుతు ॥

(చరణము)

యెవ్వడు పుణ్యుండుగాడు యెవ్వడు పాతకిగాడు।
యివ్వలఁ దొంటిజన్మము లెంచిచూచితే।
నెవ్వగని జీవునికి నేరుపేది నేరమేది।
అవ్వల శ్రీహరిశరణన్నదే గురుతు ॥

పుట్టని కులములే విభజించని వస్తువేది।
యిట్టియాజీవుల నెల్లయెంచిచూచితే।
గుట్టు తెత్తిసితిమిందు కొంచెమేది దొడ్డయేది।
అట్టునిట్టు హరిదాసుడై నదే గురుతు॥
యెటెంగి జేయుటేది యెఱుంగక మానుటేది।
తటోబ్రపంచమునందు దలపోసితే।
మెఱయ పరుసమంటే మఱిపైండేనిను మేమి।
గుఱిగా శ్రీవేంకటేశు గొలుచుటే గురుతు॥ ౪.౧

శుద్ధవసంతం.

పల్లవి

యేది యిందులో సుఖ మెవ్వరుమంచివారలు।
పాదుదెలియనిప్రాణి భ్రమయింతేగాక॥

(చరణము)

భోగింపుచు పిండిపిండిపూచి రక్తమాంసము।
లాగతిం బుత్రదారాదులలయింతురు।
చేగదేరవెట్టిగొనేచేతుల యిడుములెల్ల।
సాగిన సభలలోన సంసారము॥

వుఱక మేనిలోజొచ్చి వొగి నింద్రియాలకిచి।
అఱమఱపించజొచ్చె నన్నపానములు।
యెటెంగెటెంగియుండగా నేలినవానికమ్మించె।
తటెం దన జన్మమెల్ల ధనధాన్యములు॥
వొప్పి గురిగాక వూరకున్న నతిథుల।
కప్పన మప్పించెను గృహారామములు।
యిప్పుడే శ్రీవేంకటేశుండేలి మమ్ముంగాచెగాక।
పుప్పిగాదినే నిన్నాళ్లు పుణ్యపాపములు॥ ౪.౧

అధ్యాత్మ సంకీర్తనలు

శుద్ధవసంతం.

పల్లవి

హరిభక్తిగలిగితే అన్నియు ముఖ్యముగాక ।
విరహాచారములెల్ల వృథావృథా ॥

(చరణము)

మిక్కిలి నీటమునింగేవిూనుకదిస్నానమా ।
కోర్కెరధ్యానముచేసుకోరి అదియోగమా ।
నిక్కి మేకఆకుమేయు నిండనదితపమా ।
చింతలకిందువేలే జిబ్బటము సిద్ధుండా ॥
పులుతు గుహాలనుంటే పొల్లింపబుషులా ।
యెలుగు గడ్డమువంచు నింతలోనేయోగ్యుండా ।
యిలం బటులాకాశానకేగితే దేవతలా ।
వొలసి కోతి యడవినుంటే వనఘాసమా ॥
మాకులు మాటలాడవు మౌనవ్రతములా ।
కోకగట్టరు బాలులు కోరిదిగంబరులా ।
పైకొని శ్రీవేంకటేశు భక్తుండేమిచేసినను ।
చేకొని లోకములోన చెల్లుబడులే ॥ ౬౨

గుజ్జరి.

పల్లవి

చెప్పంబోతే బసలేదు శ్రీపతిదాసులుననన్ను ।
తప్పకచేపట్టితేనే ధన్యుండనే నైతిని ॥

(చరణము)

భ్రమసి పొరల తోలు పై వేసుకొన్నవాడ ।
యెముకలఇంటిలో ఇరవై నాడ ।
తమ్మితొడమల మూత్రతతులం బాయనివాడ ।
అమర మా కులగోత్రమడుగనేమిటికి ॥

పుట్టిన-చోటడిగితే పూచి-చెప్పరానివాడ ।
ముట్టరాని -చోటనే ముసిం గేవాడ ।
చుట్టుకొన్న వెంట్రుకల జూబులకొప్పువాడ ।
వెట్టిమాయిల్లువరుస వెదకనేమిటికి ॥
నానుచున్న నోరులోని నరాలనాలికవాడ ।
యేనిజమునెరంగ యెడ్డెవాడను ।
లోనుండి శ్రీవేంకటాద్రి లోకేశుండుననున్ననేలె ।
తానకపుమాగుట్టు తలంచనేమిటికి ॥ ౩

బాళి

పల్లవి

యెవ్వరుననున్నుద్ధరించేరింతట వెఱవకుమని ।
అవ్వలనివ్వల శ్రీహరియేకాకి ।

(చరణము)

రాపులం బంచేంద్రియపు రాచపైరుమేయగాను ।
పాపపుణ్యమనేటి బండెంజిక్కితి ।
వొట్టిసంసారమునే వొందముపైనడవగాను ।
కూపపుజన్మముపాలై కూయుచునున్నాడసు ॥
ఆసలనేటి పెద్ద అంగిటగాలాలుమింగి ।
కొనేటిమాయ వంటింటి కుందేలినైతి ।
బాసదప్పి చిత్తమనేబండారము గొల్లలాడి ।
లాసికామాదులనే తలారులచేబడితి ॥

కాంతలమోహమనేటి కారడవిలోఁజిక్కి ।
అంతట విజ్ఞానమార్గమటుదప్పితి ।
యింతలో శ్రీవేంకటేశునెరింగించే మాగురుండు ।
మతికెక్కించంగ నేను మంచి మేలుగంటి ॥ ౪౨

సాళంగనాట.

పల్లవి

నేడే హరిసేవలయితే నిత్యభోగములు।
పోడిమి దెలుసుకోవే బుద్ధిరంగి జీవుడా ॥

(చరణము)

ప్రక్కనమనసులోన పాలుద్రాగినట్లనే।
చక్కని మాయలలో సంసారభోగములు।
నిక్కినిక్కి నీళ్లలో నీడచూచినట్లనే।
దిక్కుల కర్మఫలము దివ్యభోగములు।
కన్నులుమూసి మదిలో గలలుగనినట్లనే।
పన్నిలోకముల ప్రపంచభోగములు।
అన్నిట దెరలో బొమ్మలాటలాడినట్లనే।
సన్నలంబుట్టి పెరిగే జన్మభోగములు ॥
కడుంజందమామగుట కలుమ్రింగినట్లనే।
తడవిమోహించు చిత్తజభోగములు।
యెడయక శ్రీవేంకటేశుండు గరుణించితే।
అడియాలపు టీవులు ఆత్మభోగములు ॥

బాళి.

పల్లవి

తెలసినవారికి తెరువిదే మరిలేదు।
నళినాతుంబొగడెడి నామములోనున్నది ॥

(చరణము)

ఆకాసానలేదు మోక్షమటుపాతాళమున లే।
దికడ భూలోకమందు యెందులేదు।
పైకొని ఆసలెల్ల పారదోలివెదకితే।
శ్రీకాంతుంబొగడేటి చిత్తములోనున్నది ॥

సురులవద్దలేదు సోదించనమృతము ।
సరిదిక్కు-లందులేదు జలధిలోలేదు ।
శరణాగతుల పాదజలములుచేచి-కొనే ।
హరిదాసులఁబూజించే అరచేతనున్నది ॥
రాజసాన సుఖమేది రాసికమ-మందునేది ।
వజతోడనియతుండై వుండినానేది ।
సాజానశ్రీవేంక టేశు సరిముద్రలుధరించే ।
తేజముతో విజ్ఞానదేహాములోవున్నది ॥

భైరవి.

పల్లవి

హరిశరణాగతి యందుల కౌషధ ।
మిరవుగ నెఱింగిన నెక్క-దువిషము ।

(చరణము)

చంచున నొడిసేటి సపక్షమువంటిది ।
కంచములో తనకమ-ము ।
అంచేజననమరణాదులే కొరలు ।
పంచలనాడును పట్టంగరాదు ।
బలుసంసారము పడిగదీనికిని ।
పొలసిదేహమను పుట్టంబడే ।
నలి నహోరాత్రపు నాలికలు గొడయు ।
బలిమినూక పట్టంగరాదు ।
మహిసుఖదుఃఖములు మలకలుమలకలు ।
సహజపుంబొరలే సంపదలు ।
యిహమున శ్రీవేంక టేశుండాడించి ।
బహుగతినేమిటం బట్టంగరాదు ॥

అధ్యాత్మ సంకీర్తనలు

ఆహిరి.

పల్లవి

అలరజంచలమైన ఆత్మలందుండని యలవాటుసేసె నీ వుయ్యాలా ।
పలుమారు నుశ్వాసపవనమందుండని భావంబు దెలిపె నీ వుయ్యాలా ॥

(చరణము)

ఉదయాస్తశైలంబు లొనరంగ భవములైన వుడుమండలము మోచె నుయ్యాలా ।
అదననాకాశపద మడ్డదూలంబైన అఖిలంబునిండె నీ వుయ్యాలా ।
పదిలముగ వేదములు బంగారుచేరులై పట్టవెరపై తోచె నుయ్యాలా ।
వదలకిటు ధర్మదేవతపీఠమై మిగులవర్ణింపనరుదాయె నుయ్యాలా ॥

మేలుకట్లయి మీకుమేఘమండలమెల్ల మెఱుంగునకు మెఱుగాయె నుయ్యాలా ।
నీలశైలమువంటి నీమేనికాంతికిని నిజమైనతొడవాయె నుయ్యాలా ।
పాలిండ్లుగదలంగ పయ్యదలుకాపాడ భామినిలువడినూచ నుయ్యాలా ।
వోలిబ్రహ్మాండములు వొరగునోయని బతినోయ్యనోయ్యన వూచిరుయ్యాలా ॥

కమలకును భూసతికి కదలుకదలుకు మిమ్మగోగిలింపంగజేసె నుయ్యాలా ।
అమరాంగనలకు నీ హావభావవిలాసమందంద చూపె నీ వుయ్యాలా ।
కమలాసనాథులకు గన్నులపండుగై గణుతింపనరుదాయె నుయ్యాలా ।
కమనీయమూర్తి వేంకటశైలపతినీకు కడువేడుకై వుండె నుయ్యాలా ॥ ౬౮

నాట.

పల్లవి

ఘోరవిదారణ నారసింహాని ।
విరూపముతో నెట్లుండితివో ॥

(చరణము)

ఉడికెడి కోపపుటూపులం గొండలు ।
పొడివొడియై నభమున కెగయ ।
బెడిదపురవమున పిడుగులువోరుగంగ ।
యెడనెడ నీ వపుడెట్లుండితివో ॥

గుటగుటరవములు కుత్తెకంగులుకుచు ।
గిటగిటం బండ్లు గింటుచును ।
తటతటం బెదవులు దవడలువణంకగ ।
ఇటువలె నీ వపుడెట్లుండితివో ॥

కాలానలములుగ్రక్కుచు నయన ।
జ్వాలల నిప్పులుచల్లుచును ।
బాలాతపముతో బ్రహ్మాండకోట్ల ।
కేలికవై నీ వెట్లుండితివో ॥

గొళ్ళమెఱుంగుల పెద్దపెద్ద ।
వేళ్ళదిక్కులు వెదకుచును ।
నీళ్ళతీగెలు నిగుడంగ నొరను ।
చిళ్ళుగమ్మంగ నెట్లుండితివో ॥

హిరణ్యకశిపు నేపడంచి భయం ।
కరరూపముతో గడుమెఱసి ।
తిరువేంకటగిరిదేవుండ నీ వింక ।
యిరవుకొన్న నాడెట్లుండితివో ॥

గొళ.

పల్లవి

నేలమిన్ను నొక్కటైన నీబంటువొక్కటి ।
వేలనే యతనునిం దెగవేసెఁగా నీబంటు ॥

(చరణము)

ఉంగరమెగరవేశియు దధిలోబడకుండె ।
నింగికిం జేయిచాచె నీ బంటు ।
చంగన జలధిదాటి జంబుమాలి నిలమీద ।
క్రుంగదొక్కి పదములంగుమ్మగా నీ బంటు ॥

వెట్టగా రావణు రొమ్ములిరుగంజేతనేగ్రుద్ది।
నిట్టతాడువంటివాడు నీ బంటు ।
దిట్టయై మందులకొండ తేజమున నడురేయి।
పట్టపగలుగదెచ్చే బాపురేనీబంటు ॥

అలరనన్నియుంజేసి అజునిపట్టానకు।
నిలుచున్నాఁడదిగొని బంటు।
బలువేంకట్రేశ ఈపవసనందనుడు।
కలిగిలోకము వెల్లగాచేఁగానీబంటు ॥ ౭౧

దేవగాంధారి.

పల్లవి

తలంచినవన్నియుం దనకొరకే వెలిం।
దెలియుట దనలోఁ దెలియుటకొరకే ॥

(చరణము)

ఉదయమందుట భవముడుగుటకొరకే।
చదువుట మేలువిచారించుటకొరకే ।
బ్రదుకుట పురుషార్థపరుండౌటకొరకే ।
యెదిరింగనుట తన్నెరుంగుటకొరకే ॥
తగులుట విడివడిఁదలంచుటకొరకే ।
నొగులుట కర్మమనుభవించుటకొరకే ।
చిగురౌట కొమ్మయిచెలంగుటకొరకే ।
బెగడుట దురితంబెడబాయుటకొరకే ॥
యీవలంజేయుట ఆవలికొరకే।
ఆవలినుండుట యీవలికొరకే ।
యీవలనావల నెనయందిరుగుచెల్ల ।
శ్రీవేంకట్రేశ్వరుం జేరుటకొరకే ॥ ౭౮

కన్నడగౌళ.

పల్లవి

యెంతచేసినా నెడయ కేపోయె ।
ముంతలోని నీటమునింగిలేచుట ॥

(చరణము)

ఉట్టిపై చెరలాట మూరంబొత్తులకూడు ।
పట్టుచాలనికొమ్మ బహునాయకము ।
వెట్టిమోపరిలాగు వెట్టివోయినపోక ।
నట్టింటవైరంబు నగుబాటుబ్రదుకు ॥
రాకపోకలచేత రాజిల్లు పెనుబుద్ధి ।
వాకులేనివరము వలవనివలపు ।
యేకాలము వేంకటేశుని కృపలేక ।
ఆకడికడ నడయాడెడి నడపు ॥

బౌళి.

పల్లవి

పరదేశిపట్టణమున పదుగురు నేగురుగూడక ।
పరగంగ వరివేడనూదర బలిసినట్లాయె ॥

(చరణము)

ఊరేలెడియతం డలసతనూరకయుండంగ నడుములు ।
వారలు నిక్కపుంగతలవలె నుండినగతిని ।
ధీరతచెడి తన జీవుండు తెలియంగనేరకయుండిన ।
ధారుణిలోపల దొంగలధర్మాసనమాయె ॥
వొడలంతంతకుంజిక్కంగ నుబ్బినరోగము సుఖమున ।
కెడమియ్యక నానాటికి నేచినచందమున ।
తడంబడు విజ్ఞానము గతిదప్పంగ బలుపగుపట్టము ।
కడుంజెడఁగా మాలవాడ ఘనమైనట్లాయె ॥
పొసగంగ నిదిగని యధికుండు పుక్కటకాండ్లనందరిం ।
బరిమార్చి మొదలికతంబాలించినగతి నీ ।
పసగలతిరువేంకటగిరిపతి నాదేహపుంబురి ని ।
వసమై వెన్నకుంబండ్లువచ్చినయట్లాయె ॥

అధ్యాత్మ సంకీర్తనలు

బౌళి.

పల్లవి

పోరాపోరాయమ్మలార బొమ్మలాటవారము ।
యీరసాన మమ్ముసిట్లే యేమిచేసేరు ॥

(చరణము)

ఊరులేనిపొలమేల వొడలుమోచుకొనేము ।
తేరదేహమెక్కుకొని తిరిగేము ।
వారువీరనుచు వట్టివావులుచేసుకొన లేని ।
పేరువెట్టుకొని లోలోంబీరువుకులయ్యేము ॥
బుద్ధిలేనిబుద్ధితోడ పొందుచేసుకొని వట్టి ।
యెద్దుబండికంటిసందినింగేము ।
నిద్దురతో తెలివంట నీడలోనియండంట ।
వుద్దువుద్దులై లేని వొద్దికనున్నారము ॥
మాటులేనిమాటుదెచ్చి మరంగుమెట్టుక వట్టి ।
మేటానమేట్లవలె మెరసేము ।
గాటమైన తిరువేంకటగిరినిలయుని ।
నాటకమే నిజమని నమ్మికనున్నారము ॥

రామక్రియ.

పల్లవి

యెవ్వడో కాని యెఱుంగరాదు కడు ।
దవ్వులనేవుండు తలంపులోనుండు ॥

(చరణము)

ఎడయపు తనరెక్కలెగరిపోలేదు ।
కడుదాగుంగాని దొంగయుంగాడు ।
వెడగుగోళ్లుపెంచు విటుండునుంగాడు ॥

మిగుల బొట్టివాడు మింటికినింబోడపు ।
జగడాలు తపసివేషములును ।
మగువకై పోరాడు మరి విరక్తుండును ।
తగుంగాపుంబనులు నెంతయుఁ దెల్లందనము ॥
తరుణులవలపించు తగిలిపై కొనడు ।
తురగముందోలు రౌతునుంగాడు ।
తిరువేంకటాద్రిపై దిరుగునెప్పుడును ।
పరమమూర్తియై పరగు నీ ఘనుండు ॥

శ్రీరాగం.

పల్లవి

నిత్యాత్ముండై యుండి నిత్యుండై వెలుగొందు ।
సత్యాత్ముండై యుండి సత్యమై తానుండు ।
ప్రత్యక్షమైయుండి బ్రహ్మమైయుండు సం ।
స్తుత్యుండీ తిరువేంకటాద్రివిభుండు ॥

(చరణము)

ఏమూర్తిలోకంబులెల్ల నేలెడు నాతండే మూర్తిబ్రహ్మాదులెల్ల వెదకెడు నాతం ।
డే మూర్తి నిజమోక్షమియ్యంజాలెడు నాతండేమూర్తి లోకైకహితుండు ।
యేమూర్తి నిజమూర్తి యేమూర్తియునుంగాడు యేమూర్తి తైర్థమూర్తు
లేకమైన యాతం ।
డేమూర్తి సర్వాత్ముండేమూర్తి పరమాత్ముండామూర్తి తిరువేంకటాద్రి
విభుండు ॥
యే దేవుదేహమున నిన్నియునుజన్మించె నే దేవుదేహమున నిన్నియును నణంగె మరి ।
యే దేవువిగ్రహం బీసకలమింతయును యే దేవునేత్రంబులినచంద్రులు ।
యే దేవుండీజీవులిన్నింటిలోనుండు నే దేవుచై తన్యమిన్నిటికి నాధార ।
మే దేవుండవ్యక్తుండే దేవుండదైందుండా దేవుండీ వేంకటాద్రివిభుండు ॥

అధ్యాత్మ సంకీర్తనలు

యేవేల్పుపాదయుగ మిలయు నాకాశంబు యేవేల్పుపాద కేశాంతంబనంతంబు ।
యేవేల్పు నిశ్వాసమీ మహామారుతము యేవేల్పునిజదాసులీపుణ్యులు ।
యేవేల్పుసర్వేశుం డేవేల్పుపరమేశుం డేవేల్పుభువనైకహిత మనోభావకుండు ।
యేవేల్పుకడుసూక్ష్మ మేవేల్పుకడుఘనము ఆవేల్పుతిరువేంకటాద్రివిభుండు ॥ 2౬

దేసాక్షి.

పల్లవి

యెంతై నందోలంగవై తేదై ననావంతికి ।
వింతచవిసేతుగా విషయబుద్ధి ॥

(చరణము)

ఎనసిజన్మముల నేనెట్లనుండినంబోక ।
వెనుకందిరుగుదువుగా విషయబుద్ధి ।
అనువైన యనుభవము లనుభవించగజేసి ।
వెనుక మఱిపింతుగా విషయబుద్ధి ॥

కెఱలికాంతలునేను గినిసి ననుంబొలయలుక ।
విఱిచి కలుపుదువుగా విషయబుద్ధి ।
తఱితోడ వావివర్తనదలంచిన నన్ను ।
వెఱపు దెలుపుదువుగా విషయబుద్ధి ॥

యెడలేని యాపదలనెట్లు వొరలినన్ను ।
విడిచిపోవైతిగా విషయబుద్ధి ।
సడిఁ బెట్టివేంకటస్వామి కృపచేసినన్ను ।
విడిపించవలసెగా విషయబుద్ధి ॥

22

గుండక్రియ.

పల్లవి

యేటివిజ్ఞాన మేటిచదువు ।
గుంటబడి వెడలుగతిఁ గురుతుగనలేదు ॥

(చరణము)

ఏడుమడుగులచర్మమింతయునుండుట యీ ।
గాదంబెట్టుచుం జేముగారంగాను ।
పాడై నయిందులో బ్రదుకంగోరి ప్రాణి ।
విడదన్నుక చనెడి వెరవుగనలేదు ॥
కడుపునిండిన మహాకష్టంబు నలుగడల ।
వెడలుచును బెనుమురికివేయగాను ।
యిడుమఁబొందుచు సుఖము యిందుకేవెదకినీ ।
వోడలువోవంగ జీవుండోపననలేదు ॥
వుదకమయమగు కన్నులురికి యేమైనఁగని ।
మదవికారము మతికి మరుపంగాను ।
యిదియెరింగి తిరువేంకటేశుంగని జీవుండా ।
సదమలానందంబు చవిగానలేదు ॥

ఆహిరి.

పల్లవి

అతిదుష్టుండనలసుండను ।
యితరవివేకంబింకనేది ॥

(చరణము)

ఎక్కడనిన్నిట యేమిసేసితినో ।
నిక్కపుందప్పులు నేరములు ।
గ్రక్కున నిన్నిటకలిగిన నీవే ।
దిక్కుగాక మరి దిక్కేది ॥
ఘోరపుంబాపముకోట్లసంఖ్యలు ।
చేరువ నీవేనా సేసినవి ।
నిరసునకు నీటు నీకృపనాకింక ।
కూరిమి నాయెడ గుణమిది ॥

యెఱిఁగిసేసినది యెఱుంగకసేసిన ।
కొఱతలునాయెడఁగోటులివే ।
వెఱపుదీర్చి శ్రీవేంకటేశకావు ।
మఱువక నాగతిమఱియేది ॥ ౭౯

కన్నడగౌళ.

పల్లవి.

దైవకృతంబటచేత తనకర్మాధీనంబట ।
కావలసిన సౌఖ్యంబులు గలుగకమానినా ।

(చరణము)

ఎక్కడిదుఃఖపరంపర లెక్కడిసంసారంబులు ।
యెక్కడిజన్మము ప్రాణుల కేలకలిగినది ।
యెక్కడిమోహావిడంబన మెక్కడియాశాబద్ధము ।
యెక్కడికెక్కడనిజమై యీవిదానుండినా ॥
యీకాంతలు నీద్రవ్యము లీకన్నుల వెడయాసలు ।
యీకోరికేలితలంపులు యిట్టివుండినా ।
యీకాయంబస్థిర మనకీదుర్దశకులోనై ।
యీకల్మషములంబొరలంగ నివి గడతేరినా ॥
దైవశిఖామణి తిరుమలదేవుని కృపగలచిత్తము ।
పావనమైదురితంబులం బాయకమానిన ।
ఆవిభు కరుణారసమున నతండేతనుమన్నించిన ।
ఆవేడుక లీవేడుకలాసలుచేసినా ॥ ౮౦

శంకరాభరణం.

పల్లవి

ఆదిపురుషుండు అచ్యుతుండచలుండనంతుడమలుండు ।
ఆదేవుండితండేపో హరివేంకటవిభుండు ॥

(చరణము)

ఏకార్ణవమై ఉదకములేచిన బ్రహ్మాండములో ।
బైకొనియుండంగ నొకవటపత్రములోపలను ।
చేకొనిపవళింపుచు నొకశిశువై వడిందేలాడిన ।
శ్రీకాంతుండితండేపో శ్రీవేంకటవిభుండు ॥

అరుదుగ బలి మదమడపంగ నాకశమంటినయూపము ।
సరగునభూమంతయు నొకచరణంబునంగొలచి ।
పరగినపాదాంగుటమున బ్రంహ్మాండమువగిలించిన ।
పరమాత్మండితండెపో పతివేంకటవిభుండు ॥
క్షీరపయోనిధిలోపల శేషుండు పర్యంకముగా ।
ధారుణియును శిరియునుంబాదములొత్తంగను ।
చేరువందను బ్రంహ్మాదులు సేవింపంగ జెలువొందెడి ।
నారాయణుండితండే పున్నతవేంకటవిభుండు ॥ ౫౮

దేసాళం.

పల్లవి

అప్పులవారే అందరును ।
కప్పంగందిప్పంగంగ త్తలుపరి ॥

(చరణము)

ఎక్కడచూచిన నీప్రపంచమునఁ ।
జిక్కులు శిలుగులు జింతలునే ।
దిక్కెవ్వరొయీత్రిదిపులలోఁ ।
దిక్కుముక్కు లక్ష్మీదేవుండేకాక ॥
యేదిదలంచిన నేకాలంబును ।
సూదులమూటల సుఖములివి ।
కాదననేనానంగడగనిపించంగ ।
పాదికాఁడుతలంపునంగలండొకండే ॥
యెన్నండువిడి నెప్పుడువాశిం ।
బన్నిన తమతమబంధములు ।
పున్నతిసేయంగ వొప్పులునేరుపంగ ।
వెన్నుండువేంకటవిభుండొకలండు ॥ ౫౯

శంకరాభరణం.

పల్లవి

పాపములే సంబళమెపుడు యీ।
యీపదంబడి నే నలసేనా ॥

(చరణము)

ఎన్ని పురాణము లెటువలెవిన్నా ।
మన్న మనువుదిమ్మరితనమే ।
నన్ను నేనేకానంగలేనటనా ।
విన్న వీనుకులకు వెజిచేనా ।
యెందరు పెద్దలనెట్లంగొలిచినా ।
నిందల నామతినిలిచినా ।
కందువెఱింగి చీకటికిందొలంగనట ।
అద్దపుంబరమింకనదేనా ॥
తిరువేంకటగిరి దేవుండే పరమని ।
దరిగని తేలి యింకదాగినా ।
తిరముగనిను జింతించినచింతే ।
నిరతము ముక్తికినిదిగాదా ॥

ముఖారి.

పల్లవి

యెందుంబుడితిమో యెఱుంగము మా ।
కందువ శ్రీహరికరుణేకాక ॥

(చరణము)

ఏటిజన్మమో యెఱుంగము పర ।
మేటిదొమేమెఱుంగము ।
గాంటపుకమలజుఁగాచినయీ ।
నాటకుండే మా నమ్మినవిభుండు ॥

యెవ్వారువేల్పులో యెఱుంగము సుర ।
లెవ్వరో మే మెఱుంగము ।
రవ్వగు శ్రీసతిరమణుండు మా ।
కవ్వనజోదరుండంతర్యామి ॥

యింకానేటిదో యెఱుంగము యీ ।
యంకెల బాములనలయము ।
జంకెలదనుజులం బిదిపిన తిరు ।
వేంకటేశుండు మా విభుండు ॥

రామక్రీయ.

పల్లవి

వేలయునిన్నియును వృథా వృథా ।
తలంపున శ్రీహరిందలసిననను ॥

(చరణము)

ఎడయనిపుణ్యము లెన్నైనా ।
విడువకసేయుట వృథా వృథా ।
బడిబడి నే శ్రీపతినాత్మలో ।
దడవక యితరముదడవిననను ॥

యెరవులతపముల నెంతైనా ।
విరవిర వీగుట వృథా వృథా ।
హరి నచ్యుతుం బరమాత్మని ।
మరిగితలంచక మఱచిననను ॥

దైవమునెఱుంగక తమకమునా ।
వేవేలైన వృథా వృథా ।
శ్రీవేంకటగిరి చెలువుని ।
సేవించక మతిఁ జెదరిననను ॥

నాట.

పల్లవి

ఇలయును నభమును నేకరూపమై !
జలజలగోళ్లు జళిపించితివి ॥

(చరణము)

ఎడశినలుపక హిరణ్యకశిపునిం ।
దొడికిపట్టి చేతులఁబిగిసి ।
కెడపితొడలపై గిరిగొన నదుముక ।
కడుపుచించి కహకహ నవ్వితివి ॥

రొప్పులనూపుల రొచ్చులకసరులు ।
గుప్పుచులాలలుగురియును ।
కప్పిన బెబ్బులి కసరుహుంకృతుల ।
దెప్పరపసురల ధృతియణంచితివి ॥

వేళవేళనాచుచుం బెడబొబ్బలిడుచు ।
థళథళమెఱువంగ దంతములు ।
ఫళఫళవిరవిభ వరసరుధిరము ।
గుళగుళదిక్కులంగురియించితివి ॥

చాతినక్రేవుల జన్నిదములతో ।
వాతెరసింహపువదనముతో ।
చేతులువేయిటంజెలంగిట సుతుని ।
పోతరమణంచుచు భువిమెరసితివి ॥

అహోబలమున నతి రౌద్రముతో ।
మహామహిమల మలయుచును ।
తహతహమెదుపుచుందగు వేంకటపతి ।
యిహముంబరము మాకిపుడొసగితివి ॥

సామంతం.

పల్లవి

యితరములిన్నియు నేమిటికి ।
మతిచంచలమే మానుటపరము ॥

(చరణము)

ఎక్కడిసురపుర మెక్కడివై భవ ।
మెక్కడివిన్నియు నేమిటికి ।
యిక్కడనే పరహితమును బుణ్యము ।
గ్రక్కునఁజేయంగలదిహపరము ॥

యెవ్వరుచుట్టము లెవ్వరుబంధువు ।
లెవ్వరిందరును నేమిటికి ।
రవ్వగు లక్ష్మీరమణునిఁ దలంచుచు ।
యివ్వలఁదాసుఖియించుటపరము ॥

యెందరుదైవము లెందరువేల్పులు ।
యెందరిందరును నేమిటికి ।
కందువెటిఁంగి వేంకటగిరిరమణుని ।
చిందులేకకొలిచిన దిహపరము ॥

భూపాళ.

పల్లవి

పారితెచ్చియెత్తివేసి పారవెళ్లితిని ।
నీగసపుకొద్దువై ననీకు నేముద్దా ॥

(చరణము)

ఎద్దువై నన్నేలతొక్కి యేమిగట్టుకొంటివి ।
వద్దనై నవచ్చిపూరకుండవై తివి ।
వొద్దికభూమెత్తిన యాయెద్దుకునేముద్దుగాక ।
నిద్దురచిత్తముతోడి నీకునేముద్దా ॥

కాపురపుం బాపపునాకర్మమునుధరించి ।
వీపువగులంగఁదాకి విజ్రువీగితి ।
ఆపగనెద్దేమెఱుంగు నడుగులచవిమూట ।
మోపరివి నీకునాముదము ముద్దా ॥
మచ్చరించి అలనాడు మాలవాఁడుకాలందన్ని ।
తెచ్చినయప్పటి ధర్మదేవతవు ।
యెచ్చరించి తిరువేంకటేశుదాసుండని నన్ను ।
మెచ్చితాకితివి నామేనుసీకుముద్దా ॥ ౮౭

శ్రీరాగం

పల్లవి

యెందాకనేచిత్తమేతలంపో ।
ముందుముందువేసరితి ములిగివేసరితి ॥

(చరణము)

ఏమిసేతునేడజొత్తు నేమని బోధింతును ।
నామాటవిన దిదేనావిహారము ।
యేమరి నందలపించి నేమైనగడించి ।
సామునేసితే సారితిజడిసివేసరితి ॥

యేడచుట్టాలేడ బంధులేడ పొందులెవ్వరు ।
తోడ్తో నవారుంగారు దొంగలుగారు ।
కూడు చీరగాని చోట్ల కొరగానిపాట్ల ।
వాడివాడివేసరితి వదలివేసరితి ॥

యెందునున్నాడెక్కడనేమిసేసినెక్కడభోగించి నీ ।
విందులకువిందయిన వేంకటేశుండు ।
యిందరిహృదయములో నిరవై యున్నాడతండు ।
చెందిననన్నుంగాచుగాక చెనకీవేసరితి ॥ ౮౮

ఆహిరి.

పల్లవి

వూరికింబోయెడి వొకండొకడు ।
చేరువ తెరువేగి చెలంగుమీ ॥

(చరణము)

ఎడమ తెరువువంక కేగిన దొంగలు ।
తోడింబడఁగోకలుదోచేరు ।
కుడి తెరువున కేగి కొట్టువడకమంచి ।
నడిమి తెరువుననే నడవుమీ ॥

అడ్డపుం దెరువుల నటునిటుంజుట్టాలు ।
వెడ్డు వెట్టుచునిన్ను వేచేరు ।
గొడ్డేరే చిన్న దిడ్డి తెరువువొక ।
దొడ్డ తెరువువంక తొలంగుమీ ॥

కొండ తెరువు కేగి కొంచెపుసుఖముల ।
బండ్లై తిరుగుచు బడలేవు ।
అండనుండెడిపరమాత్మని తిరుమల ।
కొండ తెరువు తేకువనేగుమీ ॥

ఆహిరి.

పల్లవి

అక్కడనాపాట్లువడి యిక్కడనీపాటుపడి ।
కుక్కనోరికళాసమై కొల్లఁబోయెబ్రతుకు ॥

(చరణము)

ఎండచేత నీడచేత నెల్లనాఁడునిట్లనే ।
బండుబండై యెందుంగడపలగానక ।
వుండగిలినరకాలనుడుకంబోయెదమింక ।
వండఁదరగినకూనవలెనాయెబ్రతుకు ॥

పంచమహాపాతకాలబారింబడి భవములం ।
దెచ్చి తెచ్చిముడివేయందిదీపుల్లై ।
పొంచినయాసలవెంటం బోరలంబోయెదమింక ।
దంచనున్నరోలిపిండితలంపాయెబ్రతుకు ॥

యీదచేత వానచేత నెల్లనాడుంబాయని ।
బాధచేత మేలెల్లబట్టబయల్లై ।
గాదిలివేంకటపతిం గానంగఁబోయెదమింక ।
బీదగరచినబూరె ప్రియమాయెబ్రదుకు ॥

సామంతం.

పల్లవి

నాటికినాడేనాచదువు ।
మాటలాడుచును మఱచేటిచదువు ॥

(చరణము)

ఎనయనీతనినెఱుంగుటకేపో ।
వెనకవారు చదివినచదువు ।
మనసున నీతనిమఱచుటకేపో ।
పనివడి యిప్పటిప్రొద్దులచదువు ॥

తెలిసియితనినే తెలియుటకేపో ।
తొలుత గృతయుగాదులచదువు
కలిగినయీతనిగాదననేపో ।
కలియుగంబులోఁగలిగినచదువు ।

పరమని వేంకటపతిఁగనుటకేపో ।
దొరలగుబ్రహ్మాదులచదువు ।
సిరులనీతనిమఱచెడికొఱకేపో ।
విరసపుజీవులవిద్యలచదువు ॥

నాట.

పల్లవి

యిటుగరుడుని వీవెక్కి-నను ।
పటపటదిక్కు-లుబగ్గనఁబగిలె ॥

(చరణము)

ఎగసినగరుడుని యేపునధాయని ।
జిగిదొలంగ చబుకుచేసినను ।
నిగమాంతంబులు నిగమసంఘములు ।
గగనముజగములు గడగడవడకె ॥
బిరుసుగగరుడునిపేరెముదోలుచు ।
బెరసి నీవు గోపించినను ।
సరసనఖిలములు జర్జరితములై ।
తిరుపున నల్లుగడదిరందిరందిరిగె ॥
పల్లించిన నీపసిండిగరుడని నీ ।
కెల్లుననీవెక్కి-నయపుడు ।
ఝల్లనేరాక్షససమితిని మహిమ ।
పెల్లిమునుంగుదురు వేంకటరమణా ॥

నాదనామక్రియ.

పల్లవి

యీసుర లీమును లీచరాచరములు ।
యీ సకలమంతయునిదియెవ్వరు ॥

(చరణము)

ఎన్నికనామములిటు నీవై యుండగ ।
యిన్ని నామములవా రిదియెవ్వరు ।
వున్న-చోటనే నీవు వుండుచుండగ మరి ।
యిన్ని టందిరుగువా రిదియెవ్వరు ॥

వొక్కరుపై నీవు వుండుచుండగ మరి ।
తక్కిన యాపాపములు తామెవ్వరు ।
యిక్కడనక్కడ నీవు ఆత్మలలోనుండ ।
మక్కువనుండువారు మరియెవ్వరు ॥

శ్రీవేంకటాద్రిపై చెలంగినీవుండగా ।
పైవంబులనువారు తామెవ్వరు ।
కావలసిన వోట కలిగినీవుండంగ ।
యావిశ్వపరిపూర్ణ లిదియెవ్వరు ।

లలిత.

పల్లవి

తాపలేక మేడలెక్కఁదలంచేము ।
యేపులేనిచిత్తముతో యాహిహినేము ॥

(చరణము)

ఎఱుకమాలినబుద్ధి యెవ్వరై నంబతులంట ।
తెఱుంగెఱుంగక విధిందిరిగేము ।
పఱచై నజవరాలు పరులెల్ల మగలంట ।
వొఱపునిలిపినట్లోహోహోనేము ॥

యిందరును హితులంట యెందైన సుఖమంట ।
పొందలేనిబాధవోర్వలేము ।
మందమతివాఁడు యెండమావులు చెరువులంట ।
అందునిందుదిరిగినట్లూహాహానేము ॥

మేటివేంకటేశుంబాసి మీదమీదంజవులంట ।
నాటకపు తెరువుల నడచేము ।
గూటిలో దవ్వులవాడు కొండలెల్లా నునుపంట ।
యేటవెట్టి యేగినట్లిహిహినేము ॥

శ్రీరాగం.

పల్లవి

యేదిచూచినం దమకు యిన్నియునునిటువలెనే ।
వేడి విడిచినకూడు వెదకీనను లేదు ॥

(చరణము)

ఏకాంతసౌఖ్యంబు లెక్కఁడివిప్రాణులకు ।
పైకొన్నదుఃఖముల పాలుపడెగాక ।
యేకమగుపుణ్యంబులేడం గలవిందరికి ।
కైకొన్నదురితములు కలపాటిగాక ॥
హితవై నమమకార మెందుగలదిందరికి ।
పతిలేని విరహతాపము కొలదిగాక ।
మతిలేనివేడుకలు మరియేవి మనుజులకు ।
చిత్తమైన దైవమిచ్చినపాటిగాక ॥
యిరవై నదైవకృప యేలదొరకును దమకు ।
పరమైనకర్మంబు పరిపాటిగాక ।
యెరవై నపెనుబంధ మేలవిడెడునాత్మం ।
దిరువేంకటేశుకృప తిరమైనగాక ॥

బాళి.

పల్లవి

చూడరెవ్వరుదీని చోద్యంబుపరికించి ।
చూడఁజూడంగ గానిసుఖమెఱుంగరాదు ॥

(చరణము)

ఎడతెగనిమమత వేయంగరాని పెనుమోపు ।
కడలేనియాస చీకటిదవ్వుకొనుట ।
నిడివై న కనుచూపు నీడనిండినయెండ ।
వడిచెడనితమకంబు వట్టితాపంబు ॥
బుద్ధిమానినచింత పోనియూరికిందెరువు ।
పొద్దువోవనివలపు పొట్టపొంకంబు ।
యెద్దుఁబట్టినసివం బెఱుకమాలినప్రియము ।
లొద్దికవిహారంబు లుబ్బగవనంబు ॥
తీపులోపలితీపు తిరువేంకటేశ్వరుని ।
చూపు దనుం బొడగనని చూపులోచూపు ।
ఆపదలువాయు నెయ్యపుదలంపు లీతలంపు ।
రూపైన రుచిలోని రుచివివేకంబు ॥

నాట.

పల్లవి

యెవ్వరెవ్వరివాడో యీజీవుండుచూడ ।
నెవ్వరికినేమానో యీజీవుండు ॥

(చరణము)

ఎందరికిం గొడుకుగాదీజీవుండు వెను ।
కెందరికిం దోబుట్టండీజీవుండు ।
యెందరిని భ్రమయించండీజీవుండు దుఃఖ ।
మెందరికింగావింపం డీజీవుండు ॥
యెక్కడెక్కడ దిరుగండీజీవుండు వెను ।
కెక్కడో తనజన్మమీజీవుండు ।
యెక్కడిచుట్టము దనకు నీజీవుండు యెప్పు ।
డెక్కడికినేగునో యీ జీవుండు ॥
యెన్నడునుం జేటులేనిజీవుండు వెను ।
కెన్ని దనువులు మోవండీజీవుండు ।
యెన్నంగల తిరువేంకటేశు మాయలందగిలి ।
యెన్ని పదవులంబొందండీజీవుండు ॥ ౯ ౭

సామంతం.

పల్లవి

యెంతచేసిన తనకేది తుద
చింత శ్రీహరిపై ం జిక్కచేచాలు ॥

(చరణము)

ఎడపక పుణ్యాలెన్ని చేసినా ।
గడమేకాకింకగడయేది ।
తడంబడహరియే దైవమనుచు మది ।
విడువకవుండిన వెరపేచాలు ॥

యెన్ని తపములివి యెట్లఁజేసినా ।
అన్ను వకధికముకల వేది ।
వన్నెలంగలగక వనజాక్షునిపై ।
వున్న చిత్తమది వొక్కటేచాలు ॥
యిందరివాదములెట్లుగెలిచినా ।
కందే కాకింక గరిమేది ।
యిందరినేలిన యీవేంకటపతి ।
పొందగుమహిమలపొడవేచాలు ॥

నారణి.

పల్లవి

ఏణినయనలచూపు లెంతసొబ్గెయుండు ।
ప్రాణసంకటములగు పనులునట్లుండు ॥

(చరణము)

ఎడలేనిపరితాపమేరీతిదానుండు ।
అడియాసకోరికెలు నటువలెనెయుండు ।
కడలేనిదుఃఖసంగతి యెట్లుదానుండు ।
అడరుసంసారంబు నట్లనేవుండు ॥

చింతాపరంపరల చిత్తమదియెట్లుండు ।
వంతఁదొలగని మోహావశము నట్లుండు ।
మంతనపుఁబనులపై మనసుమరియెట్లుండు ।
కంతుశరమార్గ్గ మార్గ్గముల గతియెట్లుండు ॥

దేవుడొక్కఁడె యనెడి తెలివి దనకెట్లుండు ।
శ్రీవేంకటేశు కృపచేతలట్లుండు ।
భావగోచరమైన పరిణతదియెట్లుండు ।
కైవల్యసంగతులు నట్లుండు ॥

గీతం - నాట:

ఏడై వము శ్రీపాదన్నఖమునం బుట్టినగంగ ।
త్రిలోకపావనముచేయును త్రిపథగామినియాయెను ।
యేడై వము నాభినలినంబున జనియించిన అజుండు అఖిలాండంబులు ।
సృజియింప నధిపతియాయెను ।
యేడై వము పురస్థలంబుదనకును మందిరమైనయిందిరమాతయయ్యె ।
యాజగంబుల కెల్లను ।
యేడై వము అవలోకనమింద్రాది దివిజగణంబుల కెల్లప్పుడును సుఖంబు
లాపాదించును ।
యేడై వము దేహావస్తువని అనిమిషులందరుంగూడి శ్రీనారాయణదేవుం
డనినమ్మియుండెదరు ।
ఆదేవుండే సిరులకనంతవరదుండు తిరువేంకటగిరినాథుండు భయవిభూతినా
థుండే నానాథుండు ॥ ౧౦౦

ఆహిరి:

పల్లవి

యేటికిందలంచెదరిందరును ।
గాటపుసిరులివి కానరో ప్రజలు ॥

(చరణము)

ఎండలంబొరలక యేచినచలిలో ।
నుండకచరిలోనుడుకక ।
అండనున్నహరి నాత్మఁదలంచిన ।
పండినపసిఁడే బ్రతుకరో ప్రజలు ॥

అడవులనలయక ఆకునలముదిని ।
కడుపులుగాలంగ గరగక ।
బడిబడిలక్ష్మీపతికి దాసులై ।
పొడవగుపదవులం బొందరో ప్రజలు ॥
పోక్కేటి రాళ్లపుండ్లు రేగంగ ।
దిక్కులనంతటందిరుగక ।
గ్రక్కున తిరువేంకటపతింగని ।
వొక్కమనసుతో నుండరో ప్రజలు ॥ ౧౦౧

బాళి

పల్లవి

యేదితుద దీనికేది మొదలు ।
పాడుకోనుహరిమాయ బరగుజీవునికి ॥

(చరణము)

ఎన్ని బాధలు దనకు నెన్ని లంపటములు ।
యెన్ని వేదనలు మరియెన్ని దుఃఖములు ।
యెన్ని పరితాపంబు లెన్ని దలపోతలు ।
యెన్ని చూచిన మరియు నెన్నైనఁగలవు ॥
యెన్ని కొలువులు దనకు నెన్ని యనుచరణులు ।
యెన్ని యాసలు మరియు నెన్ని మోహములు ।
యెన్ని గర్వములు దనకెన్ని దైన్యంబులివి ।
యిన్ని యునుఁదలంప మరియెన్నైనఁగలవు ॥
యెన్నిటికి జింతించు నెన్నిటికి హర్షించు ।
నెన్నిటికినాశించు నెన్నిటికిఁదిరుగు ।
యిన్నియును దిరువేంక టేశులీలలుగాఁ ।
నెన్ని చూచిననుదా నెవ్వండుగాడు ॥ ౧౦౨

సామంతరం.

పల్లవి

చక్కదనములవారసతులార ।
యిక్కువతెక్కువల మీరేమిసేసేరింకను ॥

(చరణము)

ఒప్పుగానరకము మాకుంబళిచ్చిమన మెల్ల ।
కప్పుగొంటిరిగా యంగనలార ।
అప్పుడే గోవిందునికి ఆహివెట్టితిఁజిత్తము ।
యిప్పుడు యెమ్మెలను మీరేమిసేసేరింకను ॥
పంచమహాపాతకాలబారిందోసి మాసిగ్గులు ।
లంచముగొంటిరిగా నెలంతలారా ।
వంచనతోడుత హరివార్తైతిమింక మీ ।
యించుకగుట్టుల మీరెందు జొచ్చేరింకను ॥
దొంగిలి మాగుట్టులెల్లదోవవేసి మరుబారి ।
భంగపెట్టితిరిగా వో భామలార ।
చెంగలించివేంకటేశు సేవకుంజొచ్చితిమి ।
యెంగిలిమోవులును మీరేడఁబడేరింకను ॥ ౧౦౩

బాళి.

పల్లవి

యెట్టుచేసినం జేసె నేమి సేయంగవచ్చు ।
చుట్టపువిరోధంబు సూనాస్త్రిచెలిమి ॥

(చరణము)

ఒడలిలోపలిరోగమొసరఁ బరితాపంబు ।
కడుపులోపలిపుండు కడలేనియాస ॥

తడిపాత మెడగోత తలపువిషయాస క్తి।
గుడిమోదితఱువు అల కులముప్రాణులకు ॥
నీడలోపలియెండ నెలకొన్న బంధంబు।
గోడపై సున్నంబు కొదలేనియెఱుక।
పాడూరిలోభ్రదుకు పాపకర్మపుబుద్ధి।
తాడుపై తపసు తమధనముప్రాణులకు ॥
మంటఁజేసినబొమ్మ మనికిసంసారంబు।
రెంటికినిఁగాని విరిడికొలువుభ్రదుకు।
యింటివేలుపు వేంక టేశుఁగొలువక పరుల।
వెంటఁదిరుగుట దొడనిడిచి వదరిడుట ॥

వరాళి.

పల్లవి

తలంపు కామాతురత్వముమోద నలవడిన।
నిల నెట్టివారైన నేలాగుగారు ॥

(చరణము)

ఒలి నిరువురు సతులనాలింగనముసేయ।
లోలుండటుగాన నాలుగుచేతులాయె।
వేలసంఖ్యలు సతులవేడుకలరమియింప।
బాలుపడెంగాన రూపములు పెక్కాయె ॥
పొలయెలుకకూటముల భోగిదానటుగాన।
మలసి యొక్కొకవేళ మారుమొగమాయె।
లలితలావణ్యలీలావిగ్రహముగాన।
కొలదివెట్టఁగరాని గోళ్లునిడుపాయె ॥

చిరభోగసౌఖ్యములఁ జెందననుభవిగాన ।
తిరువేంకటాచలాధీశ్వరుండాయె ।
పరగ సంసారసంపదకు బద్ధుండుగాన ।
అరుదుగా సకలాంతరాత్మకుండాయె । ౧౦౪

లలిత.

పల్లవి

యెక్కడిదురవస్థ లేటిదేహములోన ।
జిక్కి జీవుండు మోక్షశిరిఁజెంద లేడు ॥

(చరణము)

ఒడలుమాంసపూర మొకపూటియినమీదు ।
గడుగకున్నంగొరగాదు ।
కడలేని మలమూత్ర గర్భితమిదిలోను ।
గడుగరాదు యెంతగడిగినంబోదు ॥

అలర చిత్తముచూడ నలిచంచలము దీనం ।
గలసిన పెనుగాలిఘనము ।
మెఱపులేనిచిచ్చుమీద మిక్కిలిగొంత ।
నిలుపులేదు పట్టినిలుపంగరాదు ॥

తిరువేంకటాచలాధిపుండు నిత్యానంద ।
కరుండు జీవునకు రక్షకుండు ।
కరుణించి యొకవేళ గాచినంగాని మేను ।
చొరక మానెడుబుద్ధి చొంకదెవ్వరికి ॥ ౧౦౬

సాళంగం.

పల్లవి

పుట్టుమాలినబధుబొం కేవిననున్ను ।
దిట్టేవదేమోశి దిమ్మరిమాయ ॥

(చరణము)

ఒరపులాడకపోవే వోసిమాయనాతోఁ ।
దొరలేవు నినుముట్ట దోసము ।
వెరపించేవేమోసి విష్ణుభ క్తినంట ।
నెఱంగనటే నియతులిన్నియును ॥

వుదుటుచెల్లదు పోపోవోసిమాయ నా ।
యెదురమాటలు నీకునింకనేల ।
వదలేవు హరిభ క్తివనిత తెలియరు నే ।
నిదురపుచ్చినవారు నీవునాకెదురా ॥

వొల్లవటే జీవమోశి మాయని ।
కల్లలిన్నియును లోకమెఱుంగును ।
నల్లనివిభుని మన్ననభ క్తినంట ।
జెల్లెఁబోపాపపు చెందుమేయకువే ॥

వూరకుండవుగావోసి మాయనిన్నుఁ ।
బేరంబిలువము గుప్పెనలాడేవు ।
నారాయణభ క్తి నాడుననున్ను నిన్నుం ।
గోరి యిందరునెఱుంగుదురేలపోవే ॥

వోవవు ననుంజూచి వోసిమాయ నా ।
త్రోవవచ్చి ననునొత్తువునీవు ।
శ్రీవేంకటగిరిదేవునిభ క్తినా ।
హావళికి నిన్నునలమిరిందరును ॥

గుజ్జరి.

పల్లవి

నాపాలి ఘననిదానమవునీవే నన్ను ।
నీపాలనిడుకొంటి నీవేనీవే ॥

(చరణము)

ఒలసి నన్నే లేదేవుండవునీవె యెందుం ।
దొలంగని నిజబంధుండవునీవే ।
పలుసుఖమిచ్చే సంపదవునీవే యిట్టి ।
వెలయ నిన్నియును నీవేనీవే ॥
పొదిగిపాయని యాప్తుండవు నీవేనాకు ।
నదనందొడగు దేహమవునీవే ।
మదమువాపెడి నామతియు నీవేనాకు ।
వెదకనన్నియును నీవేనీవే ॥
యింకాలోకములకు నెప్పుడు నీవె యీ ।
పంకజభవాదిదేవపతివినీవే ।
అంకిలివాపంగ నంతకునీవే తిరు ।
వేంకటేశ్వరుండవు నీవే ॥ ౧౦౮

వరాళి.

పల్లవి

పుడమినిందరింబట్టె భూతము కడుం ।
బొడవైన నల్లనిభూతము ॥

(చరణము)

కినిసివొడ మింగెడిభూతము ।
పునుకవింపు పెద్దభూతము ।
కనలుకవియు చీకటిభూతము ।
పొనుగుసోమపు మోముభూతము ॥

చేటకాళ్లమించిన భూతము ।
పోటుదారల పెద్దభూతము ।
గాటపుజడల బింకపుభూతము ।
జూటరినల్లముసుంగుభూతము ॥
కెలసిబి త్తలె తిరిగెటి భూతము ।
పొలుపుదాంట్ల పెద్దభూతము ।
బలుపువేంకటగిరిపై భూతము ।
పులుగుమోది మహాభూతము ॥

౧౦౯

సామంతం.

పల్లవి

చాలదా మాజన్మము నీ ।
పాలింటివారమై బ్రదుకంగగలిగె ॥

(చరణము)

కమలాసనాదులుగానని నీపై ।
మమకారముసేయ మార్గముగలిగె ।
అమరేంద్రాదుల కందరాని నీ ।
కొమరై ననామము కొనియాడఁగలిగె ॥
సనకాదులును గానఁజాలని నిన్ను ।
తనివోవ మతిలోన దలపోయగలిగె ।
ఘనమునీంద్రులకు నగమ్యమైవున్న ।
నినుసతతమును వనికింపగలిగె ॥
పరమమై భవ్యమై పరగెనని ।
యిరవిట్టిదనిమాకు నెఱుఁగంగగలిగె ।
తిరువేంకటాచలాధిప నిన్ను యీ ।
ధరమీఁదఁబలుమారు దర్శింపఁగలిగె ॥

౧౧౦

ఆహిరి:

పల్లవి

దిక్కందరిక్కైన దేవుండు కడుం ।
దెక్కలికాడ్రైన దేవుండు ॥

(చరణము)

కొత్తపెండ్లికూతుకోరి చూడఁబోయి ।
యెత్తి తేరుమోదనిడుకొని ।
నెత్తి కన్నుమానిన వాని పెండ్లికి ।
దెచ్చిగొన్నయట్టి దేవుండు ॥
గొప్పయిన పెద్దకొండమోదనుండి ।
దెప్పరమ్ముగా దిగఁబడి ।
కప్పి రెండుదునుకలుగూడినవాని ।
తిప్పుదీరులాడే దేవుండు ॥
బెరసి మేనమామబిడ్డకునై పోయి ।
నిరతంపుబీరాలు నెరపుచు ।
యిరవైన మాయపు పెద్దులంబొరిగొన్న ।
తిరువేంకటగిరిదేవుండు ॥

గగగ

శ్రీరాగం:

పల్లవి

యేమిగలదిందు నెంతగాలంబైన ।
పామరపు భోగమాపదవంటిదరయ ॥

(చరణము)

కొండవంటిదియాస గోడవంటిదితగులు ।
బెండువంటిది లోని పెద్దతనము ।
పుండువంటిదిమేను పోల్చిననను మేడి ।
పండువంటిది సరసభావమింతయును ॥

కంచువంటిదిమనసు కలిమిగలదింతయును ।
మచ్చువంటిది రతి భ్రమతవంటిది ।
మించువంటిదిరూపు మేలింతయునుమట్టు ।
పెంచువంటిది దీనిప్రియమేమిభ్రాంతి ॥
ఆకువంటిదిజన్మ మడవివంటిదిచింత ।
పాకువంటిది కర్మబంధమెల్ల ।
వేంకటనుం దిరువేంకటేశుందలంచినకోర్కె ।
కాక సౌఖ్యములున్న గనివంటిదరయ ॥ ౧౧౭

ఆహిరి.

పల్లవి

యెన్నాళ్లదాకదానిట్టెవుండుటబుద్ధి ।
కన్నపోవుట పూర్వకర్మశేషం ॥

(చరణము)

కలకాలమెల్ల దుఃఖమెకాగ బ్రాణికిని ।
వలదా సుఖము గొంతవడియైనను ।
కలుషబుద్ధులం బ్రజ్ఞగలదింతయును మంట ।
గలసిపోవుటే పూర్వకర్మశేషం ॥
జాలి తొల్లియుంబడ్డ జాలెనేడునుగాక।
మేలువొద్దా యేమిటనై నను ।
తాలిమిలో హరిం దలంచక యెటుకెల్ల ।
గాలింబోవుటపూర్వ కర్మశేషం ॥
తరగని నరకభీధయు నేడునుగాక ।
దరిచేరవలదా యింతటనై నను ।
తిరువేంకటాద్రిపై దేవునిగొలువక ।
గరివడేభవమెల్ల కర్మశేషం ॥ ౧౧౩

గుజ్జరి.

పల్లవి

అప్పులేని సంసారమైన పాటేచాలు ।
తప్పులేని జీతమొక్కటారమైనంజాలు ॥

(చరణము)

కంతలేని గుడిశొక్క గంపంతైనజాలు ।
చింతలేనియంబలొక్క చేరడేచాలు ।
జతగాని తరుణి యేజాత్తైన నదేచాలు ।
వితలేని సంపదొక్క వీసమేచాలు ॥

తిట్టులేని బ్రదుకొక్క దినమైన నదేచాలు ।
ముట్టులేని కూడు వొకముద్దడేచాలు ।
గుట్టుచెడి మనుకంటే కొంచెపుమేలైనజాలు ।
వట్టి జాలింబడుటకంటే వచ్చినంతేచాలు ॥

లంపటపడనిమేలు లవలేశమేచాలు ।
రొంపికంబమాకంటె రోయుటేచాలు ।
రంపపు కోరికకంటే రతివేంకటపతి ।
పంపిన నాతనింజేరే భవమేచాలు ॥

శ్రీరాగం.

పల్లవి

కూడువండుట గంజికొరకా తనకు ।
వేడుకలుగలసుఖము వెదకుటకుంగాక ॥

(చరణము)

కుప్పనురుచుట కసవుకొరకా తనువు ।
గొప్పయవుటిది మదముకొరకా ।
వొప్పైనవేడుకల నొరసి మనసు ।
నెప్పునకురాం దివియ నేరవలెగాక ।

కొలిచు దంచుట పొట్టుకొరకా తాఁ।
గులజుండై మూఢుండో కొరకా।
తలపోసి యిన్నింట దగిలి మీదు।
తెలిసి సుఖదుఃఖములం దెలియవలెగాక।
కొండదవ్వుట మెలుకకొరకా తా।
గొండయెక్కుట దిగుటకొరకా।
కొండలకొనేటిపతిం గొలిచి తనదు।
నిండినాపదలెల్ల నింగవలెగాక ॥

౧౧౪

శుద్ధవసంతం.

పల్లవి

ఘనుండితం డొకండు గలుగంగదా వేదములు।
జననములుం గులములాచారములుగలిగె ॥

(చరణము)

కలుషభంజనుండితండు గలుగంగదా జగతి।
గలిగె నిందరిజన్మగతులనెలవు।
మలసియితండొకడు వోడమంగదా యిందరికి।
నిలువనీడలుగలిగె నిధినిధానములై ॥
కమలాతుఁడితండు గలుగంగదా దేవతలు।
గుమిగూడిరిందరును గండిగడచి।
ప్రమదమున నితండునిలుపంగదా సస్యములు।
అమరంబలియించె లోకానందమగుచు ॥
గరిమ వేంకటవిభుఁ డొకండుగలుగంగదా।
ధరయు నభమును రసాతలముగలిగె।
పరమాత్ముండితండు లోపలగలుగంగదా।
అరిదిచావులును హితవులన్నియునుగలిగె ॥

౧౧౬

భైరవి.

పల్లవి

చూడుడిందరికి సులభుండుహరి ।
తోడునీడయగు దొరమని యితండు ॥

(చరణము)

కైవల్యమునకుం గనకపు తావల ।
త్రోవై శ్రుతులకుం దుదిపదమై ।
పావనమొకరూపమై విరజకు ।
నావై యున్నాడిదె యితండు ॥
కాపాడంగ లోకములకు సుజ్ఞాన ।
దీపమై జగతికిందేజమై ।
పాపాలడంపగ భవప మోహులకు ।
తేపై యున్నాడిదే యితండు ॥
కరుణానిధి రంగపతినిం గాంచి ।
వరునకు వేంకటగిరిపతికి ।
నిరతి నహోబల నృకేసరికిం ద ।
త్పరుండగు శఠకోపముని యితండు ॥

సామంతం.

పల్లవి

కలలోనిసుఖమే కలియుగమా వెన్న ।
కలిలోనెక్కడిదే కలియుగమా ॥

(చరణము)

కడిగడిగండమై కాలముగడపేవు ।
కడుగంగడుగ రొంపికలియుగమా ।
బడలికే వాపసు పరమేదొచూపవు ।
గడిచి దీయును నీవు కలియుగమా ॥

కరవేపు కజతలేమజపేపు మమతలే ।
కరకజవిడువవు కలియుగమా ।
తెరచిరమజగితే తెరువేలమూసేపు ।
గరుసిలదాటేవో కలియుగమా ॥
కానిదేమెచ్చేపు కపటాలెయిచ్చేపు ।
కానిలేకానిలే కలియుగమా ।
పైనిదే వేంకటపతి దాసులుండగ ।
కానవానీవిదేమి కలియుగమా ॥ ౧౧౮

ఆహిరి.

పల్లవి

తోరణములే దోవెల్లా ।
మూరటబారట ముంచిన లతలా ॥

(చరణము)

కూరిమి మటములు గోపురంబులును ।
తేరుపడగలే తెరువెల్లా ।
కోరినపండ్లు గురిసేటితరువులు ।
తోరములైన వెదురుజొంపములు ॥
ఆటలుఁదిరుపులు నందపుటురుపులు ।
పాటలు వనవై భవమెల్లా ।
కూటువ నెమళ్ల కోవిలగుంపుల ।
పేటలం దేటలపెనుగూటములు ॥
వింజామరలును విసనకఱ్ఱలును ।
గొంజెగొడుగులే కొండెల్లా ।
అంజనగిరిరాయుండు వేంకటపతి ।
సంజీవని పరుషలకొదవంగను ॥ ౧౧౯

ఆహిరి.

పల్లవి

బాపుదై వమా మాపాలిభవమా ।
త్రిపురాకాసినెత్తురు దిందొందొందొందొందొందొం ॥

(చరణము)

కాలనేమి పునుకిది కంచువలె లెస్సవాగి ।
తాళమెత్తరే తత్తతతత్తత్త ।
కాలమెల్ల మాభూతగుణమెల్ల వీడెకాచె ।
నేలఁబడి నేడును ధింధింధింధింధింధిం ॥

పగగొని మానక పచ్చినెత్తురెప్పుడును ।
తెగికొనుందానే తిత్తిత్తిత్తిత్తిత్తి ।
తగుమహోదరువీపు ధణధణ మనివాగి ।
బిగియించరేతోలు బింభింబింభింబింభింభిం ॥

మురదనుజుని పెద్దమొదలియెముకదీసి ।
తురులూదరే తుత్తుత్తుత్తుత్తుత్తుత్తు ।
తిరువేంకటగిరిదేవుండు గెలిచిన స ।
మరమునను మమ్మమమ్మమమ్మమ ॥ ౧౩౦

భూపాళం.

పల్లవి

వాడవేంకటేశుండనే వాడవీడు ।
వాడిచుట్టుఁగైదువు వలచేతివాడు ॥

(చరణము)

కారిమారసుతుని చక్కనిమాటలకుం జొక్కి ।
చూరగా వేదాల గుట్టు చూపినవాఁడు ।
తీరని వేడుకతో తిరుమంగయాళ్వార ।
ఆరడిముచ్చి మాకూటికాసపడ్డవాడు ॥

పెరియాళువారి బిడ్డపిసికి పై వేసిన।
విరులదండలు మెడవేసినవాడు।
తరుణిచేయివేసిన దగ్గరిబుజముచాఁచి।
పరవశమైచొక్కి పాయలేనివాడు॥
పామరులం దనమీదిపాటలెల్లా బాడుమంటా।
భూమికెల్లా నోరనూరి పోసినవాడు।
మామకూఁతురలమేలుమంగనాంచారియుందాను।
గీముగానె వేంకటగిరినుండేవాడు॥ ౧౨౧

ఆహిరి.

పల్లవి

అట్లుబారి పట్టుకోరే అమ్మలారయిదె।
వెంటబారనీదు నన్ను వెడమాయెతురుము॥

(చరణము)

కాగెడుపెరుగు చాడెకవ్వముతోబొడిచి।
లేగలందోలుకొని అలిగిపోయిని।
రాగతనమునవాడేరాతిరి నారగించడు।
ఆగి నన్ను గూడడిగెనయ్యో ఇందాకను॥
కొలదిగానిపెరుగు కొసరికొసరిపోరి।
కలవూరుగాయలెల్లఁ గలచిపెట్టె।
పలుకడు చేతిచట్టిపారవేసి పోయినదే।
చెలంగుచు మూటగట్టె జెల్లంబో యిందాకను॥
మట్టుపడకిటు నూరుమారుల్లె నా నారగించు।
ఇట్టే యందరిలోన నిన్నాళ్లును।
వెట్టికి నాకొరకుగా వేంకటేశుండారగించె।
యెట్లునేడాకట ధరియించెనో యిందాకను॥ ౧౨౨

భూపాళం.

పల్లవి

యేమో తెలిసెంగాని యీజీవుండు ।
నేమంపు నెరవిద్య నేరడాయె ॥

(చరణము)

కపటాతే నేరిచెంగాని జీవుండు ।
యెపుడైనా నిజసుఖ మెఱుంగడాయె ।
కబురులే చవిగొనెంగాని జీవుండు ।
అపరిమితామృత మానడాయె ॥
కడలనే తిరిగిగాని జీవుండు ।
నడుము మొదలుంజూచి నడువడాయె ।
కడుపుకూటికెపోయెగాని జీవుండు ।
చెడనిజీతముపొంతఁ జేరఁడాయె ॥
కనియుగానక పోయెగానిజీవుండు ।
దినము వేంకటపతిం దెలియడాయె ।
కనుమాయలనే నొక్కెంగాని జీవుండు ।
తనియ నిట్టే మంచిదరిచేరడాయె ॥ ౧౫౪

సామంతం. [ఆటతాళం]

పల్లవి

తనదిగాక యిందరిదిగాక ।
తనువెల్ల బయలై దరిచేరదు ॥

(చరణము)

కడుపునిండదు కన్నుఁదనియదు ।
కడగిలో నీయాకలియుంబోదు ।
సడింబడి కుడిచిన కుడుపెల్లనినుము ।
గుడిచిన నీరై కొల్లబోయె ॥

చవియుండీరదు చలముబాయడు ।
లవలేశమైన నొల్లకపోడు ।
చివచివ నోటికడవలోని నీరై ।
కవకవనవియుచుంగారిని ॥
అలపుదోపదు అడవినెండడు ।
యెలయించు భంగమయినం బోదు ।
తెలిసి వేంకటగిరి దేవునిందలపించు ।
తలపైన దనకు ముందరనబ్బదు ॥ ౧౨౮

నాట.

పల్లవి

నానామహిమల శ్రీనారసింహము ।
పూని మమ్మురక్షించిపొగడెద నిదిగో ॥

(చరణము)

కొండవంటి వేదాద్రిగుహాలలోసింహము ।
దండిభవనాశియేటి దరిసింహము ।
అండ నారుశాస్త్రముల అడవిలోసింహము ।
నిండి అహోబలముపై నిక్కిచూచెనిదిగో ॥
యోగీంద్రుల మతి తెరమరంగు సింహము ।
జట్టిగొన్న శ్రీసతితో జంటసింహము ।
పట్టిదైత్యుల వేటాడె బలుదీము సింహము ।
మెట్టి అహోబలముపై మెరసెదానిదిగో ॥
పలుదేవతల వెనుబలమైన సింహము ।
కెలసికంబానం బెనంగిన సింహము ।
అలరి శ్రీవేంకటేశుండే నట్టిసింహము ।
కొలుపై అహోబలాన గురుతాయె నిదిగో ॥ ౧౨౯

లలిత.

పల్లవి

శిరసుండ మోకాల సేసవెట్టినయట్లు ।
పరమధర్మముమాని పఱచుగావలసె ॥

(చరణము)

కోరికలునుమాని కొలచేతబట్టుకొని ।
బిరానబోటుకుంబోయి పట్టువడ్డట్టు ।
యీరీతిప్రపత్తిమాని యితర కర్మము ।
సారె పుణ్యపాపముల సందిఁజిక్కవలసె ॥

వైపైనవొడవిడిచి వదరుచేపట్టుకొని ।
వైపుగాక యీదియీదివడ్డిండట్లు ।
యేపున దాస్యముమానితరోపాయము ల ।
పూపస్వర్గభోగములపుడుగాళలసె ॥

ఘనమాణముమాని గాజుబూసగట్టుకొని ।
వెనకజాణలచే నవ్వించుకొన్నట్లు ।
యెనసిన శ్రీవేంకటేశు శరణనలేక ।
మునుజన్మాదులన మునుగంగవలసె ॥ గ॥ఓ

లలిత.

పల్లవి

అనాదిసంసారినటుగాన ।
మనోవికారమిది మానదెంతయిన ॥

(చరణము)

కడుచంచలమేకాని కాయములో నిజబుద్ధి ।
తొడరదు దుర్బుద్ధి తోచెనాకు ।
దిటువై శ్రీహరి నీవు తిద్దితేనేమొకాని ।
వెడగునాగుణమిది విడువదెంతయినా ॥

పలుచింతలేకాని పట్టిన నీపై భక్తి ।
కలుగదజ్ఞానమేక పైనాకు ।
బలిమిబంధాలు నీవలపై తెనేమోకాని ।
తొలగు నామనసిది తొలగదెంతయిన ॥
పట్టినీచలమెకాని పైపై విరక్తినాకు ।
నెట్టదు నీకృపనిలిచినాకు ।
యిట్టె శ్రీవేంకటేశ యేలినవాడవునీవు ।
యెట్టయిన నీకుబోదు యెఱుగనెంతయిన ॥ ౧౭౭

సామంతం.

పల్లవి

కతగాదద్రుష్టమిది కలిగెమాకు ।
సతమంటా నిట్టె పొద్దుజరపంగవలసె ॥

(చరణము)

కాయమనేటి మోహభుజమెక్కినారము ।
ప్రాయపు మోహామదముపట్టెను మమ్మ ।
తీయరాని బంధపు తీగతెంచివేయలేము ।
యేయడవిజ్ఞానమిది యెటోంగిమానేము ॥
నిచ్చల సంసారమనే నిధిదొక్కినారము ।
పచ్చి మదనభూతముపట్టెను మమ్మ ।
గచ్చుల యహంకార గర్వము మానగలేము ।
అచ్చపుమోక్షపు తెరువచ్చినామాకు ॥
రామలరతి కొల్లాపురముల వారము ।
యేమైనా యెగ్గుశిగ్గులెంచముమేము ।
శ్రీమంతుండై నట్టి శ్రీవేంకటేశుండెనన్ను ।
యేలినాడు వీడెపో ॥ ౧౭౮

దేశాక్షి.

పల్లవి

చూడంగజూడంగ సుడిగొనె మాయలు ।
వేడుకతోనిన్ను వెదకేదెపుడో ॥

(చరణము)

కడపంగగడపంగ గాలముగడచెను ।
జడసిన వెనకటి జన్మముల ।
నడవంగ నడవంగ నడచెసంసారము ।
యెడయక హరినిన్ను యెరిగేదెపుడో ॥
కోరంగ గోరంగ గూడెలంపటము ।
గారవమగు నిజకర్మముల ।
మేరలుమీరంగ మించెను మమతలు ।
కూరిమిహరినిన్ను గొలిచే దెపుడో ॥
నిలుపంగ నిలుపంగ నిండెను జ్ఞానము ।
అలరంగ శ్రీహరి అనుజ్ఞను ।
యిలలోశ్రీవేంకటేశ నీమఱుం ।
గలరి చొచ్చికొని యాడితిమిపుడు ॥ ౧౫౯

బౌళి.

పల్లవి

అజ్ఞానజంతువు నే నైతిగాక ।
సుజ్ఞానమూర్తివి నీవుచూచుటతగవా ॥

(చరణము)

కోరితే రావలెగాక కోరనివిరానేల ।
కోరితిమాదుఃఖములు గోవిందనిన్ను ।
అరయ పాపఫలములవి యంటివానీవు ।
మేరితినాత్మవు నీవు యింకదోషమున్నదా ॥

అనాథనాథుండవు ఆతురబంధుండవు ।
సనాథుండనునేను సరినుండగా ।
వినోదమిదినీకు విశ్వప్రపంచము ।
మనోధర్మముల నీ మాయదాటగలనా ॥
సరిగజదంతపరీక్షలు చూడనెంతవాడ ।
ధరశ్రీవేంకటేశుండ దాసుండనీకు ।
గురువు నీకొప్పగించె కోరి నీకుశరణంటి ।
నిరతిం జేకొంటిగాక నేర్పు నేరాలున్నవా ॥ ౧౩౦

— ధన్యాసి.

పల్లవి

బ్రహ్మపూజించె రఘుపతి విభీషణుకిచ్చె ।
బ్రహ్మణ్యుండీ రంగపతిం గొలువరో ॥

(చరణము)

కావేరిమధ్య రంగక్షేత్రమల్లదిగో ।
శ్రీవిమానమదిగో శేషపర్యంకమిదే ।
దేవుండల్లదె వాడే దేవి శ్రీలక్ష్మియదే ।
సేవించరో నాభిం జిగురించెనతండు ॥
యేడుగోటలునవిగో యెసంగుపూఁదోపులవె ।
కూడిదామోదరపుర గోపురమదె ।
తోడవేయిగ బాల దొడ్డమంటపమదిగో ।
చూడరో పసిఁడిమించులకంబమదిగో ॥
ఆళువారలువారె యంగరంగ విభవమదె ।
వాలు శ్రీవైష్ణవపు జాడలవిగో ।
ఆలీల శ్రీవేంకటేశుండై వరమిచ్చి నీ ।
తాలిముల శ్రీరంగధై వముంగొలువరో ॥ ౧౩౧

మలహరి.

పల్లవి

పెట్టినవారలభాగ్యమిది ।
గుట్టుదెలిసితే గురుతులివి ॥

(చరణము)

కామధేనువును కల్పవృక్షమును ।
భూమీశత్వము భువనేశత్వము ।
సామజవరదుని శరణ్యము ॥
పరుసవేదియును పరమైశ్వర్యము ।
హరినిన్నుఁగొలిచె అనుభవము ।
నిరతభోగములు నిధినిధానములు ।
గరిమఁమెరయు మీకైంకర్యములు ॥
నిండుభోగములు నిత్యశోభనము ।
కొండలయ్య నీ గుణకథలు ।
అండనే శ్రీవేంకటాధిప సర్వము ।
మెండుకొన్నదిదె మీకరుణ ॥

భూపాళ.

పల్లవి

కాయ పండుసేయబోతె కడు పులుసేకాక ।
యేమెడ తీపుగాదు యిటువంటిదే ॥

(చరణము)

కోపమెల్ల నొకవంకకూడవేసి మరికదా ।
పైపైహరిందలంప పాత్రుండయ్యేది ।
కైపుగాక రుచులపైకాంక్షమాని మరికదా ।
వోపి లోకములసడ్డి వొల్లకుండేది ॥

పంచేంద్రియములనెల్ల పారదోలి మరికదా ।
కొంచెపు విరక్తికెల్ల వొడిగట్టేది ।
కొంచెపుకోరికెల్ల కోరకుండిమరికదా ।
వచ్చి హరిదాసులలో వహికెక్కేది ॥
వేవేలుపనులెల్ల విడిచిన మరికదా ।
శ్రీవేంకటేశ్వరుని చింతించేది ।
భావించియితని దాసపరికర్మమైకదా ।
త్రోవచూచి మోక్షము తుదకెక్కేది ॥ ౧౩౩

దేశాక్షి.

పల్లవి

కాపులముమేమునీకు కర్తవు నీవు మాకు ।
దాపుదండై బ్రదికించి దయఁజూడవయ్యా ॥

(చరణము)

గుట్టున అయిదుప్రాణాలకు డాగువెట్టేము ।
పట్టిదేహముల విడువఁబట్టులివిగో ।
అట్టెకర్మములనేటి అరిగోరులువెట్టేము ।
నట్టుగొట్టి జీవులకు నరకములేలయ్యా ॥
మించిన పితాళ్లకు మేరలెల్ల బెట్టేము ।
పొంచిసంసారములలో గాపురమున్నాము ।
పంచేంద్రియపుఁబోలాల పైరులెల్ల జేసితిమి ।
అంచెదేహులకెల్ల ఆజ్ఞ లేడవయ్యా ॥
కూరిమివిషయముల కొట్నములుదంచేము ।
చేరి సీచైతన్యమున సేవసేసేము ।
యీరీతిశ్రీవేంకటేశ యిటు నీకె దాసులము ।
అరయఁగాచితివి నీయాధీనులమయ్యా ॥ ౧౩౪

భూపాళ.

పల్లవి

పోయినబంధము లట్టుఁబోవుగాక ।
ఛీ యనిరోసి యెంగిలిచేకోనేదా ॥

(చరణము)

తొల్లిచేసినకర్మాలు తొలగచేసెగురుండు ।
చెల్లెబో యింక నవిసేసేదా ।
వొల్లక విత్తులు తమవుముకంబౌసిన మోద ।
మొల్లమి గ్రమ్మర నవిమొలచెనా ॥
వెడజాతిధర్మముల వెళ్లదీసెటి గురుఁడు ।
ముడింగి అందునే మరి మునిగేదా ।
వొడిసి తొడమేనంది పూడినఫలములు ।
అడరి క్రమ్మర నిందు నంటబోయెనా ॥
శ్రీవేంకటేశ్వరుని జేరంజూపె గురుండు ।
దావతియితరులం దడవేదా ।
భావించిపరుసవేది పసిఁడియైన లోహము ।
వేవేలై న తొల్లిటివిధమయ్యెనా ॥ ౧౩ ॥

మలహరి.

పల్లవి

బళిబళిదేవుండా బాపుబాపుమాయ ।
యెలమి యింతేసేసే యేమిఁజేసికొంటివి ॥

(చరణము)

కలిమియొక్కనికి కడులేమియొక్కనికి ।
యిలనిందరు జీవులేయేలవచ్చెను ।
బలవంతుఁడొకడు బలహీనుఁడొకడు ।
మొలపించి భ్రమనేల ముంచేరు మీరు ॥

వొక-చోట రాజసము వొక-చోట బంటరికము ।
అకటా దేహాలుమోసినంతలోననే ।
పకపకనవ్వులు భయములువేరవేర ।
సకలజీవులమీద చల్లేరుమీరు ॥
శరణునీకంటేనే జారెనాపాపములు ।
నీరవుల రెండు నీజగములోన ।
గరిమె శ్రీవేంకటేశ కరుణించితివిననున్ను ।
దరిచేర్చి నీమాయదాసుండనేగనుక ॥ ౧౩౬

దేశాక్షి.

పల్లవి

వేడములేనినివాసమట విమలనారసింహా ।
నాద ప్రియ సకలలోకపతి నమోనమోనరసింహా ॥

(చరణము)

ఘోరపాతక నిరుహరణా కటిలదైత్యదమనా ।
నారాయణ రమాధినాయక నగధరనరసింహా ।
నీరూపం బింతింతయని నిజము తెలియరాదు ।
యీరీతిఁ ద్రివిక్రమాకృతినేర్చితి నరసింహా ॥
గోవిందా గుణగణరహితా కోటిసూర్యతేజా ।
శ్రీవల్లభా పురాణపురుషా సితనఖనరసింహా ।
దేవా మిము బ్రహ్మాదులకునుఁ దెలియనలవిగాదు ।
భావించంగ ప్రహ్లాదునెదుటంబరగితి నరసింహా ॥
దాసపరికర సులభతపనచంద్రనేత్రా ।
వాసవ సురముఖముని సేవితవందిత నరసింహా ।
భాసురముగ శ్రీవేంకటగిరింబాయని దైవమవటుగాన ।
వోసర కిపుడేలితివిట్ల నహోబలనరసింహా ॥ ౧౩౭

నాట.

పల్లవి

చేరిమ్రొక్కరోనరులు శ్రీమంతుండితండు ।
కోరివరములిచ్చు కొండవంటిసింహాము ॥

(చరణము)

గద్దెమీదగూరుచుండి కనకకసిపుంజెండి ।
గద్దరిప్రహ్లాదునిపై కరుణనిడి ।
వొద్దనేమారుగొండలవి విడియుందానును ।
తిద్దుకొనేమీసాలు దివ్యనారసింహుండు ॥
భవనాసిదరిద్రొక్కి బ్రహ్లాదుల లోననిక్కి ।
తివిరిప్రతాపమున దిక్కులకెక్కి ।
రవళినారదాదుల రంగుపాటులకుం జొక్కి ।
చెవులాలించి నుతులు శ్రీనారసింహుండు ॥
అదేకంభములోబుట్టి ఆయుధాలుచేతఁబట్టి ।
వెదకి అహోబలాన వేడుకంబుట్టి ।
కదిసి శ్రీవేంకటాద్రి కాంతలలో గుంపుగట్టి ।
వెదచల్లుమహిమల వీరనారసింహుండు ॥ ౧౩౮

సామంతం.

పల్లవి

అందులోనే వున్నవాడు ఆదిమూర్తి ।
అందరానిపదవియైన నందిచ్చునతఁడు ॥

(చరణము)

ఘనులిండ్లవాకిళ్ళు కావఁబొయ్యేజీవుడా ।
కని నీయాత్మవాకిలి కావరాదా ।
యెనసి పరులరాజ్య మేలఁబొయ్యేజీవుడా ।
అనిశము నీమనోరాజ్యమునేయరాదా ॥

చెలులరూపములెల్ల చింతించేజీవుడా ।
చెలగి నీరూపమేదో చింతించరాదా ।
కేలన సుఖములు భోగించేటిజీవుడా ।
వోలసి సుజ్ఞానము భోగించరాదా ॥
చేవసంసారాన బలిసినయట్టిజీవుడా ।
భావపుటానందాన బలియరాదా ।
కావరపుసంపదలు కోరేటిజీనుడా ।
శ్రీవేంకటేశునిసేవగోరరాదా ॥

సాళంగనాట.

పల్లవి

శరణంటేజాలు సర్వేశ్వరునికి ।
అరయనిందరిఁగొట్టి అర్జునుంగావడా ॥

(చరణము)

చేతెదుదవ్వేసుడీ చేరిమ్రొక్కేవారికెల్ల ।
రాతిరింబగలు హారిరట్టించేదోటు ।
కాతరాన జీవులార కానలేరు నమ్మలేరు ।
ఘాతతో శిశువున్నకై కంభములోవెల్లడా ॥
కూతవెట్టుదవ్వేసుడీ కోరిపిలువనేచిత్తె ।
భ్రాంతి హరినామముండి పాలించేచోటు ।
లోతుగాదు పాతుగాదు లోలోనెశ్రీపతిపేరు ।
నాతిమొరాలించి యీతడు నాడుగావడా ॥
కనుచూపు దవ్వేసుడీ కప్పిశ్రీవేంకటపతి ।
మనసులో అందరినిమన్నించేచోటు ।
ననుచు యేడనుండి ధ్యానముసేసికొనినను ।
వనజాక్షుండీతడెపో వరములు ॥

శంకరాభరణం.

పల్లవి

కోరిధర్మముచాలు కుక్కఁబట్టువున్నరీతి ।
యీరీతి నింతనేసితి వింతచాలదా ॥

(చరణము)

చక్కగాననొక్కిక హీనజంతువుగాబుట్టించక ।
యెక్కువ నరునింజేసితి వింతచాలదా ।
దిక్కులనిదిచాలక దివ్యభోగముగోర ।
అక్కరనాకింక ఆసోద్యమా ॥
పాతకాలుసేసేటి పరులబంటుఁజేయక ।
యీతల నీబంటుఁజేసితిదిచాలదా ।
ఆతల నీవద్ద సనకాదులపదవిగోర ।
ఆతుమలోనాకింక ఆసోద్యమా ॥
నరకమనుభవించ ననున్ను నందునిలుపక ।
యిరవై యిహమిచ్చితిదిచాలదా ।
ధరశ్రీవేంకటపతి తగ నీకుశరణంటి ।
పరముగోరనుయింక నప్పటినాసోద్యమా ॥ ౧౪౧

సామంతం.

పల్లవి

తాముండెలియరు తగంజెప్పినవినరు ।
పామరప్రం దమకమఫలమో హరిమాయదో ॥

(చరణము)

చీకటినెడబాపేటి చేరున సూర్యోదయము ।
చీకటికూతలకై తే చిమ్మిరెంచును ।
యీకటితో విజ్ఞానమునందిచ్చె శ్రీహరిభక్తి ।
కాక దుర్మార్గులకుఁ గాననీదు ॥

అందరు రుచిగొనేటి అన్నము బహురోగికి ।
కందువనజీర్ణమై కారించును ।
యెందును శ్రీహరిదైవ మెక్కుడన్న చదువులు ।
మందమైనజడునికి మరగుల్లై తోచును ॥
ధరంగొందరు మూర్ఖులు తగనొక్క రాజుంగొల్చి ।
పరిచారకునిదిట్ట భంగపడ్డట్లు ।
యిరవుగ శ్రీవేంకటేశుంగొల్చి వారివారి ।
విరసాలాడుచుం దామే నిఫలులై పోదురు ॥ ౧౪౨

సామంతం.

పల్లవి

భోగమునాయందునీకు భోగివినీవు ।
శ్రీగురుండ విన్నిటను చిత్తగించుననున్ను ॥

(చరణము)

చక్కనిజన్మపు సంసారవృక్షమునకు ।
పక్కనఫలమునీవు భావించగా ।
మక్కువకర్మమనేటి మత్తగజమునకును ।
యెక్కువమావటివాడవు యెంచంగనీవు ॥
నెట్టన దేహమనేటి నిర్మలరాజ్యమునకు ।
పట్టమేలుచుండిన భూపతివి నీవే ।
దిట్టయిన మనసనేటి తేజిగుఱ్ఱమునకు ।
వొట్టినకౌతువు వుపమింపనీవు ॥
సంతసమైనభక్తి చంద్రోదయమునకు ।
రతులంజెలంగు సముద్రమవునీవు ।
చేతల శ్రీవేంకటేశ జీవుండనేమెడలోన ।
అంతర్యామివినీవు అంకెలజూడంగను ॥ ౧౪౩

శ్రీరాగం.

పల్లవి

శ్రీపతియేరక్షించుగాక మరి ।
యేపున జంతువులమేమెఱుంగుదుము ॥

(చరణము)

జలధులలోతును సంభవివేడెము ।
అలరించిన శ్రీహరియెఱుంగు ।
పొలసినజ్ఞానము పుణ్యపాపములు ।
యిలపై జీవుల మేమెఱుంగుదుము ॥
అనలము తేజము నాకసము విరివి ।
అనిశము నారాయణుండెఱుంగు ।
మునుకొన్న కాలము మొదలిజన్మములు ।
యెనయంగ్రబ్రాణుల మేమెఱుంగుదుము ॥
విసరేగాలియు విశ్వములోపలి ।
పస శ్రీవేంకటపతియెఱుంగు ।
సూసరివై శరణముజొచ్చుట యతనికి ।
యెసంగిన దేహులమేమెఱుంగుదుము ॥

పాడి.

పల్లవి

యెవ్వరేమిసోదించే డెవ్వరేమెరింగేరు ।
అవ్వలనివ్వల శ్రీహరియే దైవము ॥

(చరణము)

జగములోపలహరి సాత్వికదైవమని ।
భృగువేసోదించినాడు పృథివిందొల్లి ।
ముగ్గురువేలుపుల మోమొరవెట్టిరితనికే ।
జిగిమించ దేవతలు క్షీరాబ్ధికాడనే ॥

ధరంగాసి లోన హరి తారకబ్రహ్మమని ।
హరుఁడే బోధించఁజొచ్చెనందరికిని ।
అరుదుగా రామనామమతని పట్టపురాణి ।
గిరిసుతపార్వతి కీర్తింపదొడగె ॥

అదిగో శ్రీవేంకటాద్రి హరిపరతత్వమని ।
యెదుటనేబ్రహ్మపుట్టె యితనినాభిని ।
యిదిగో మనమందరమితనినేకొల్చి ।
బ్రదుకుదమిటురారో ప్రాణులారమీరు ॥ ౧౪౫

గాళ.

పల్లవి

వోవోరాకాసులార వొద్దుసుడివై రము ।
దేవుని శరణనరో తెలుసుకోరో ॥

(చరణము)

జగములోరాముండై జనియించెవిష్ణుండిదె ।
అగపడి లక్ష్మీసీతయయిపుట్టెను ।
తగు శేష శంఖచక్రదై వసాధనములెల్ల ।
తగిలి లక్ష్మణ భరతశత్రుఘ్నులై రి ॥

సురులు వానరులై రి సూర్యుండు సుగ్రీవుండు ।
మరిగి రుద్రుండు హనుమంతుడాయెను ।
సరస బ్రహ్మదేవుండు జాంబవంతుడై నాడు ।
వెరవరీనలుండే విశ్వకర్మసుడీ ॥

కట్టిరిసేతువప్పుడె ఘనులెల్లాదాటిరి ।
ముట్టిరి లంకానగరమును దళము ।
అట్టె శ్రీవేంకటేశుండాతండే యీతండై ।
వొట్టుచువరములిచ్చె పో నరదాసులకు ॥ ౧౪౬

లలిత.

పల్లవి

కానని యజ్ఞానులారా కర్మజాతులారమీరు ।
మానక కర్మముసేసి మాయంజిక్కవలెనా ॥

(చరణము)

తపముసేసితిమంట డాటరానిగర్వమేల ।
తపమురావణాదులు తగఁజేయరా ।
అపురూపమైన నారాయణ నామముచ్చరించే ।
ప్రసన్నులతోడి సరియా బ్రహ్మాదులు ॥
మహిలోబుణ్యములంట మదియించమీకేల ।
మహిలోపుణ్యులుగారా నహుషాదులు ।
సహజపుద్వ్యయాను సంధానపరులైన ।
వహికెక్కవైష్ణవులవంటివారసురలు ॥
అందేము స్వర్గలోకమట రాజసమేల ।
అందడా స్వర్గము నరకాసురుండు ।
చందపుశ్రీవేంకటేశు చక్రలాంచనులతో ।
పొందిజీవన్ముక్తులకు పురుండాసోమపులు ॥ ౧౪౭

పాడి.

పల్లవి

వేరొక్కరులేరు విశ్వమంతా నీమహిమే ।
యేరీతినివేకలవు యితరములేదు ॥

(చరణము)

తల్లివై రక్షింతువు తండ్రివై పోషింతువు ।
యిల్లాలవై మోహమిత్తువు నాకు ।
వొళ్లయి పెరుగుదువు వొగింబురాకృతమౌదు ।
యిల్లుముంగిలై వుండుదువింతానీమహిమే ॥

గురుండవై బోధింతువు కొడుకువై యాడేతువు ।
అర్థదై నిధానవమాదు నీవే ।
దొరవై నన్నేలుదువు దూతవై పనిసేతువు ।
యిరవై నసిరులిత్తువింతానీమహిమే ॥
దేవుండవై పూజగొందు దిక్కుప్రాణమాదువు ।
కావలసినట్టాదు కామించినట్లు ।
శ్రీవేంకటేశ నీవెచిత్తములోపలనుండి ।
యీవలవై కుంతమిత్తువింతానీమహిమే ॥ ౧౪౮

ముఖారి.

పల్లవి

యెక్కువతక్కువలేవి యిందరిలోపలనేను ।
చిక్కి హరినీవు పెద్దసేసితివిగాక ॥

(చరణము)

తెలియనిందరివంటి దేహమేయిదిగదా ।
పొలసి దొరతనముపొదిగెంగాక ।
మలమూత్రములు రక్తమాంసమునొక్కటేకాక ।
కలిమిలేములు ముందుకాననియ్యవుగాక ॥
చేపట్టి యిందరివంటి జీవుండనేగానా ।
పాపపుణ్యములు నన్ను బరచెగాక ।
యేప్రొద్దులోకములోని యింద్రియములివెకావా ।
తీపులుమరపి నన్ను దిమురంచెగాక ॥
కైకొని యిందరివంటికర్మమే సేయంగగదా ।
మీకడసంపదలు నన్నేపించెగాక ।
పైకొనిశ్రీవేంకటేశ భక్తియొక్కటెకదా ।
యెక్కడనైనా నన్ను యీడేర్చుగాక ॥ ౧౪౯

అధ్యాత్మ సంకీర్తనలు

భూపాళం.

పల్లవి

సర్వశక్తివి నీవె సకలలోకేశ్వరా ।
నిర్వహించి నన్ను రక్షించనీవె ॥

(చరణము)

తండ్రిపై జేసినభక్తి దైవమా నీకేశలవు ।
తండ్రికితండ్రివి నీవంతర్యామివి ।
మండ్రాడితల్లిపై జేసె మచ్చికెల్లానిది ।
నిండుదల్లిలోవాడవు నీవేకనక ॥

పెండ్లామునపై జేసినప్రేమలెల్లా నీసొమ్మే ।
పెండ్లాములోభావన నీపెంపేకనక ।
ఎడ్లకె బంగారులకై వెలసే తపసునీదే ।
యిండ్లిండ్లసంపదలు నీవింతగనక ॥

ఇమ్మిలదేహానకు భోగించిన భోగమునీదే ।
నెమ్మదినంతర్యామివి నీవు గనక ।
యిమ్మిలశ్రీవేంకటేశ యిన్నియువిన్నవించితే ।
కమ్మినాకన్నిటికి కర్తవునీవేకాన ॥

మలహరి.

పల్లవి

హరిదాసుండగుటేయదితపము ।
పరమార్థములనుఫలమేలేదు ॥

(చరణము)

తిట్టినయప్పుడు దీవించినప్పుడు ।
అట్టెసమమగునది తపము ।
వట్టినేమములు వేవేలుసేసిన ।
బట్టబయలేకాని ఫలమేలేదు ॥

157087
TL
034,12
3RN36

యిచ్చినయప్పుడు యియ్యనియప్పుడు ।
అచ్చుగనవ్వినదదితపము ।
యిచ్చలబుణ్యములెన్ని సేసినా ।
బచ్చనలింతే ఫలమేలేదు ॥

కూడినయప్పుడు గొణగినయప్పుడు ।
ఆడికవిడిచిన యాదితపము ।
యీడనే శ్రీవేంకటేశుండే శరణము ।
పాడిపంతముల ఫలమేలేదు ॥ ౧౫౧

దేశాక్షి.

పల్లవి

సులభముయిదియె చూచినదుల్లభమిది ।
అలరుసుజ్ఞానులకు అజ్ఞానులకు ॥

(చరణము)

తీఱుగొన్నాళ్ళకు తెగినదానఫలము ।
తీఱవు హరిదాసులదివ్యభోగాలు ।
జాఱుగొన్నాళ్ళకు సకలదేవత్వములు ।
జాఱదు వైకుంఠుని సాలోక్యమోక్షము ॥

యింతింతనంగవచ్చు నింద్రాదులసంపదలు ।
యింతనరాదునీదాసుల యీమహామహిమ ।
పంతానసాధించవచ్చు బహుకర్మతపములు ।
యెంతయినసాధించరాదు యీహరిభక్తి ॥

వుండుతామసగుణములొక్కొక్కసమయముల ।
వుండవు శ్రీవైష్ణవులపద్ధనెన్నండు ।
అండనె శ్రీవేంకటేశుండన్నీమాయలునుజూపు ।
నిండుతనదాసులకు నిజమాయెమాకు ॥ ౧౫౨.

శ్రీరాగం.

పల్లవి

అదియెపో హరినామము ।
తుదిపదమిదియె ధృవమైకలిగె ॥

(చరణము)

తొడరి చిత్రకేతుండేనామము ।
తడవిలోకమంతయుగెలిచె ।
విడువకబ్రహ్మయు వెసనేనామము ।
బడిబడినడుగుచు ప్రభుడై నిలిచె ॥
హరుడేనామము అదితారకముగ ।
నిరతిందడవియెన్నికమీరె ।
ధరనేనామముదలచి నారదుండు ।
సురమునియై సంస్తుతులకునెక్కె ॥
ధృవుండేనామముదోరకొని నుతియించి ।
ధృవపట్టంబునతుదబ్రదికె ।
జీవళిశ్రీవేంకటేశ్వరుదాసులెల్లను ।
భువినేనామము భోగించమనిరి ॥

దేశాక్షి.

పల్లవి

యిద్దరుదేహసంబంధ మిదిగో మాయ ।
గద్దించియేడనుండునో కడసారితాను ॥

(చరణము)

తోడబుట్టినమమత తొడగికొన్నాళ్ళకు ।
వాడికపుత్రులమీదవలెనుండదు ।
వేడుకవారెవ్వరో వీరెవ్వరోకాని ।
కూడువెట్టి వీరికికొట్లాడేవాడికే ॥

తల్లిమీదంగలభక్తి తనకే కొన్నాళ్లకు ।
యిల్లాలిమీదవలె యింతవుండదు ।
వెల్లివిరి నిదిగొంత విచారించనిదిగొంత ।
యిల్లుముంగిలొక్కరిది యెరవువొక్కరిది ॥
నీతితో శ్రీవేంకటేశు నిత్యసేవకొన్నాళ్లకు ।
యీతలసంసారమెంతయితవుగాదు ।
ఆతండెట్టు యిదియెట్టు అందరునెరింగినదే ।
చేతులొక్కరియందు చిత్తమొక్కరియందు ॥ ౧౫౪

సామంతం.

పల్లవి

కాదని వేరే చేయగలవాడా తాను ।
సాదువలెనుండుగాక స్వతంత్రుడుతాను ॥

(చరణము)

దైవముపై భారము తనపై బెట్టుకోనేల ।
మోయలేక సంసారాన మూలుగనేల ।
జీవుండై పుట్టితేనేమి శ్రీపతి నీవాడనని ।
సేవసేయుచుండగానే చేరికాచెనతండే ॥

యేలికగూర్చుండె గద్దెయొక్కందనకదియేల ।
వీధిఅపరాధానకు వెరవనేల ।
ఆలుబిడ్డలకు గురియవుటకు హరింజేరి ।
కాలముగోరకుండంగ కరుణించెనతండె ॥

శ్రీవేంకటేశుమాయకు చేరి యడ్డాలు రానేల।
త్రోవగానక యాతని దూరగనేల ।
శ్రీవైష్ణవుండవుటకు చిత్తములో విష్ణునమ్మి ।
భావించుకొనగా దయపాలించునతండె ॥ ౧౫౫

పాడి.

పల్లవి

యెంతలేదు లోకము హెచ్చేది క్రుంగేది ।
పంతపు శ్రీహరిభక్తిపట్టవలెగాక ॥

(చరణము)

తనువులుమోచేది ధనములుదాచేది ।
ఘనజీవులకునెల్ల గలిగినదే ।
మనసులురోసేది మమతలంబాసేది ।
వనజాక్షుగొలిచేది వలెనింతేకాక ॥

కాపురాలుసేసేది కపటాలుబాసేది ।
తాపపుజీవులకెల్ల దగిలినదే ।
కోపములఁద్రుంచేది కోరికలఁడెంచేది ।
శ్రీపతికరుణలోనం జిక్కవలెగాక ॥

ఆకలికిబడలేది అన్నములుగొనియేది ।
తేకువజీవులకెల్ల దృష్టమైనదే ।
యెంకటతో శ్రీవేంకటేశ్వరు శరణని ।
కాకదేర సుఖియించగావలెఁగాక ॥ ౧౪౬

పాడి.

పల్లవి

వేగిరమేటికిని వెసటలేటికిని విష్ణుని సాలయంగనేల ।
సాగిల్రమొక్క నతండు మన్ననలు జరపినపాటి జరపెంగాక ॥

(చరణము)

తనవ్రేలే తనకన్నుదాకినను తానెవ్వనింకోపించినీ ।
తనకర్మమేతన్ను జేయంగ దైవము దూరగనేల ।
అనుభవింపుచును హరినేకొలిచిన అలమటలన్నియు హరిచూచి ।
పొనుంగక తమలో దుర్దోషంబులు పొమ్మనప్పుడే పోయెగాక ॥

కడుపులోపలికిక్రమింగినరత్నము కడచోట్ల వెదకంగనేల ।
బడిదనయంతర్యామి దా మరచి పలువేల్పులఁ గొలువంగనేల ।
విడువక శ్రీపతినామమంత్రమే వేడుకఁదలంచంగ దలంచంగను ।
చెడకుండా నతండు పావనముసేసినప్పుడే సేసెగాక ॥

కర్మము నతండే కార్యము నతండే కడంగిన శ్రీవేంకటవిభుండు ।
నిర్మించినట్లానిన్నియు మరినెండను మానములేల ।
ధర్మంబితనికి యేకాలంబును దాసులరక్షించేబిరుదు ।
అర్మిలి యితనింగొలిచినజాలును అందనిపదవులు నందెగాక ॥ ౧౫౭

గుజ్జరి.

పల్లవి

యేమిసేయుదును నేనేమిసేయుదును ।
స్వామిద్రోహమేజరగిని ॥

(చరణము)

నీయాధీనమై నెగడినయాత్మకు ।
నీయందె బుద్ధినిలువదు ।
కాయపుటింద్రియ కల్పితదేహము ।
కాయపువిషయాలే కడుఁగోరిని ॥

నీసంకల్పముస నెగడినజగమిది ।
నీసేవారతి నేరదు ।
ఆసల నీమాయ నంటిన మనసిది ।
ఆసలాసలనే అలసిని ॥

హరినీవె నాలోన నణచినజ్ఞానము ।
హరినీవెచూపక అందదు ।
సిరుల నాపాలిటి శ్రీవేంకటేశ్వర ।
కరుణానిధి నన్నుఁగావవే ॥ ౧౫౮

శంకరాభరణం.

పల్లవి

యిందునందు నెంచభేదమెంతై నగలదు ।
చిందరవందరగాక చేత్రికిలోనయ్యెనా ॥

(చరణము)

దేవునింగొలుచువాడు దేవునికికొరగాక ।
యీవలసంసారుల కేమిభ్రాంతి ।
కావరపు మనుజులుకని కొలిచేవారికి ।
దైవికము విచారించ తలంపున్నదా ॥
పరముగోరెడివాడు పరమునకే కొరగా ।
కెరవై యింద్రియముల కేమిభ్రాంతి ।
వొరసి భోగములలో నోలలాడేవానికి ।
అరిది మోక్షసుఖము లాసపడనున్నదా ॥
పనిగొన్నభక్తి వాడు భక్తికికొరగాక ।
యెనసి కర్మవిధుల కేమిభ్రాంతి ।
మనిశ్రీవేంకటేశు మాయంజిక్కినవానికి ।
తనిసి భవబంధములదాటంగ జోటున్నదా ॥

శంకరాభరణం.

పల్లవి

యెఱుగుకోలేనిజీవి యెడ్డగాక ।
గుఱినెంతయినా గొంతికొమ్మదప్పంబారునా ॥

(చరణము)

దగ్గరనుండినమాయఁ దలపించుగాని మది ।
తగ్గి దవ్వులజ్ఞానము తడవనీదు ।
కగ్గులేక గుల్లగుల్లేకాక మరిరాయవునా ।
అగ్గమై తవుడుదిండి కడబాలలేల ॥

మక్కువభోగములనే మరిగించుగాని మేను ।
అక్కజపు వైరాగ్యమందనియ్యదు ।
చిక్కి విత్తొకటివెట్ట చెట్టొకటిమొలచునా ।
అక్కరచానిపిలవిఅడుగనేమున్నది ॥

శ్రీవేంకటేశుపంపున చిక్కించుగాని కర్మము ।
దావతి ఆతనియాజ్ఞ దాటనియ్యదు ।
బాధింప కాయపండేతాపందు కాయమోనాను ।
వావిరిముట్టికి మరివాడిపెట్టవలెనా ॥ ౧౬౦

భూపాళం.

పల్లవి

వట్టిలంపటము వదలనేరడుగాన ।
పుట్టించిన హరి బుద్ధిలోనేకాడా ॥

(చరణము)

దేహాభిమానము తెగవిడిచినంగాని ।
యీ హలదేవుండు తన్నేలమెచ్చును ।
సాహసించి కోరికలసంగము మానకుండె ।
వోహో పరమపద మూరకేలకలుగు ॥

నిచ్చలును వైరాగ్యనిష్ఠుండుగాకుండితేను ।
యెచ్చినజన్మాదులెల్ల యేలగడచు ।
కొచ్చికొచ్చి తనలోనికోపముడుగకుండితే ।
అచ్చపుబ్రహ్మనందు మదియేలకలుగు ॥

శ్రీవేంకటాద్రివీడి శ్రీపతింగొల్వకుండితే ।
నావల నాదేవుండిట్టి సులభుండవునా ।
భావించితనలోని భక్తినిలుపకుండితే ।
తావులన్నిటను సంతతపుణ్యుండవునా ॥ ౧౬౧

సాళంగనాట.

పల్లవి

యీతనికెదురులేరు యెక్కడచూచిననిదె ।
చేతనె ప్రతాపముతో చెలరేగెనితండు ॥

(చరణము)

దిక్కులుసాధించుటకు దేవదేవోత్తముండదె ।
యెక్కెనుతేరుమీద హెచ్చరికతో ।
చక్కడిదనుజులను సమరములుగెలిచి ।
యిక్కువతో వీధివీధినేగి నీవిదిగో ॥
సకలాయుధములును జక్రము చేతులంబట్టి ।
వెకలియై శంఖము వెరగిసాదించె ।
వికలులై రాక్షసులు లింగిలొంగి హతులైరి ।
అకలంకుడీహరి అన్నిటను మించెను ॥
విజయధ్వజమున దేవుండే శ్రీవేంకటేశుండు ।
భజన నలమేలుమంగ పలుమారుమెచ్చెనదే ।
త్రిజగములు నితండె దిక్కేకాచినది ।
గజబిజలింక నుడుగరో రాక్షసులు ॥

మలహరి.

పల్లవి

వాదములేటికి వలసినవారికి ।
వేదములుగంగ లెల్లవిరాయ ॥

(చరణము)

దైవంబొక్కడే తత్వజ్ఞానికి ।
భావింప బలువురు భ్రాంతునికి ।
వేవేలకుమరివిత్తువొక్కటే అవి ।
కావంగ బూవంగ ఘనమైనట్లు ॥

భువిసాకారము పూర్ణజ్ఞానికి ।
అవలనిరవయవ మధమునికి ।
అవళిగలిగిక అష్టపుత్రులును ।
భవములు శ్రీహరిపాలనేకలిగె ॥
శరణాగతియే శాస్త్రజ్ఞానికి ।
సర్వాంగవ్రమే జడునికిని ।
నిరతిశ్రీవేంకటనిలయు మాయలివి ।
యిరవెరుంగువారి కిహమేపరము ॥ ౧౬౩

బాళి.

పల్లవి

అనుచు రావణుసేనలటు భ్రమయుచువీగె ।
యినకులచంద్ర నేడిదిగో నీమహిమ ॥

(చరణము)

దదదద దదదద దశరథతనయా ।
కదిశితింగకకకకావలె ।
అదేవచ్చెబాణాలు హానాథహానాథ ।
పదపద పదపద పాపరోపవుంజులు ॥

మమమమ్మ మమమమ్మ మన్నించుడు కపులార ।
సమరాన చచచచ్చ చావకుండా ।
మెమెమెమ్మె మెమెమెమ్మె మేమునీవారమే ।
మొమొమొమొమ్మె మొమొమొమొమ్మె మ్రొక్కేముమీకు ॥
తెతెతత్తె తెతెతత్తె తెరువేది లంకకు ।
తతత త్త తలమనిదాగుదురు ।
గతియైనశ్రీవేంకటగిరి రఘునాథ ।
సతమై మమ్మింకనేలు జయజయనీకు ॥ ౧౬౪

బౌళి

పల్లవి

విదురునివిందా విజయీభవ ।
హృదయేశ్వర విజయీభవ ॥

(చరణము)

దె వశిఖామణి దానవమర్దన ।
వేవేలకునీకు విజయీభవ ।
శ్రీవల్లభ గుణ చింతసాగర ।
యీవలనిదే విజయీభవ ॥
జగదేకవిభుండ శతముఖవందిత ।
వెగటువిజయముల విజయీభవ ।
నిగమవినుత సర్వనిలయ నారాయణ ।
యిగిరించె గృప విజయీభవ ॥
జలధిమథన సర్వజంతువిహారక ।
వెలసె నీమహిమలు విజయీభవ ।
కలితశ్రీవేంకట కామితవరదనిత్య ।
యిలధరనీకు విజయీభవ ॥

సాళంగనాట.

పల్లవి

నమామ్యహం మానవసింహం ।
ప్రమదాంకమహోబల నరసింహం ॥

(చరణము)

దానవదైత్య విదారణసింహం ।
నానాయుధకర నరసింహం ।
భూనభోంతరాపూరితసింహం ।
ఆననవహ్నిలయాంతకసింహం ॥

ప్రళయనృసింహం బహుముఖసింహం ।
సలలితగరుడాచలసింహం ।
కులికనఖరముఖ ఘోషితసింహం ।
తిలకితబహురవి దీపితసింహం ॥

శాంతనృసింహం శౌర్యనృసింహం ।
సంతతకరుణాజయసింహం ।
కాంతశ్రీవేంకటగిరిసింహం ।
చింతితఘనసంసిద్ధి నృసింహం ॥ ౧౬౬

భూపాళం.

పల్లవి

హరివిశ్వాత్మకుండు అందరిలో నున్నవాడు ।
దర్శించి బ్రదుకరో తప్పులేదు యింకను ॥

(చరణము)

దారుపాషాణములందు దైవముగాభావించి ।
కూరిమితోమీకు మీకెకోలిచేవారా ।
చేరిప్రాణప్రతిష్టలుసేసేనాడుదేవుండే ।
కోరికవైష్ణవులందు కొలువరోమీరు ॥

వేదపురాణార్థమందు విశ్వాసము వెట్టుకొని ।
సోదించి తెలుసుకొనే సుగుణులార ।
వేదమే మాటలుగాను వివరించె వైష్ణవులు ।
ఆదిగురువులు వీరినడుగరో మీరు ॥

దేవుండే పెక్కురూపులై తేరి యెదుటనుండగా ।
ఆవల వెదకబోయ్యే ఆసక్తులార ।
శ్రీవేంకటేశుండే మతింజిక్కినాడు దాసులకు ।
తావుకొని హరినాత్మం దలంచరో మీరు ॥ ౧౬౭

శంకరాభరణం.

పల్లవి

తమవుద్యోగములేల తమకములేల ।
సముడై పుణ్యపాపాలు సాధించనేరడా ॥

(చరణము)

పుట్టించనేర్చినహరి పూచిరక్షింపనేరడా ।
వట్టిచింతతోజీవులు వగవనేల ।
జట్టిగొని పదునాల్గు జగములేలెడివాడు ।
గట్టిగానందరిఁ దానెకావనేరడా ॥
అంతరాత్మైనవాడు అన్నియుదానేరడా ।
వింతలుగావేరె విన్నవించనేల ।
సతతమ్మై గుణములు జవకట్టినట్టివాడు ।
కొండనేస్వానేరాలుకోరి దిద్దనేరడా ॥
యేలికై దాసులనెల్ల యేలనేర్చినవాడు ।
యీలీలసంపదలెల్ల యియ్యనేరడా ।
పాలించి శ్రీవేంకటాద్రి ప్రత్యక్షమయినవాడు ।
సోలిం దన మహిమలు చూపనేరడా ॥

రామక్రియ.

పల్లవి

చేతులెత్తిమ్రొక్కరో జీవకోట్లారయిదె ।
యీ తలాతల నిండిరిదే నారదాదులు ॥

(చరణము)

దిక్కులు సాధించ హరి తిరుతేరెక్కగాను ।
యిక్కడ రతికెక్కరి యింద్రాదులు ।
వెక్కసపుశౌర్యము వెసచేతం బట్టగాను ।
పక్కన గుండెవట్టిరి బ్రహ్మాదులు ॥

ఎడమచేత శంఖమెత్తినప్పుడువేదము ।
కడంగి మొదలెత్తిరి గౌతమాదులు ।
కుడిచేతి చక్రము గ్రక్కున మెఱపించగాను ।
సుడిశియు మెరసేరు సూర్యచంద్రాదులు ॥
లలి శ్రీవేంకటేశుం డలమేలుమంగయు బెండ్లి ।
నలరంగ నమరిరి అమరాదులు ।
వెలయ నితడింతట విశ్వరూపము చూపంగ ।
సలిగెం బొడసూపిరి సనకాదులు ॥ ౧౯౮

భూపాళం.

పల్లవి

నీదాకవలెనా నిఖిలమువారికెల్ల ।
ఆదిఁ నీదాసుండే చాలు నందరిరక్షించ ॥

(చరణము)

నీపాదమూలముల నిలిచినజలములు ।
మోపుగామోచే రుద్రుండు ముందుముందె ।
కాపాడ నీనామమునం గలిగిన మహిమచే ।
పైపైమునులు యిహపరములు గనిరి ॥

పండేటి పాలవెల్లిని ప్రసాదమున గాదె ।
దండిగా దేవతలెల్ల ధన్యులైరి ।
అండనే నీ సాకార మాత్మనందలంచికాదె ।
నిండిన యోగీంద్రులు నిత్యముక్తులైరి ॥

చేరి నీవిహారమైన శ్రీవేంకటాద్రిగాదె ।
కోరివరము లందరు కొల్లగొనిరి ।
ఆరీతి దాళ్ళపాక అన్నమయ్య ఘనుండాయె ।
వారివారమైనమేము వహికినెక్కితిమి ॥ ౧౮౦

గుజ్జరి.

పల్లవి

కరుణానిధివిగాగ కాచేవుగాక ।
యిరవై నావంటివానికిది యసంగతము ॥

(చరణము)

నేరనేపుణ్యమునేయ నిత్యానిత్యమెరింగి ।
నేరుతు రిత్తచేతుల నీకుమ్రొక్కేది ।
యేరీతి బరమిచ్చేవో యేమిగల్గదు నాయందు ।
కారణములేనియీవి కడునసంగతము ॥

లేదు విజ్ఞానము గొంతలేశమైన నాయందు ।
సాదించఁగద్దో గట్టు మీశరణనేది ।
అదిగొని నన్ను బాయరంతరాత్మవై నీవు ।
విదరవెల్లిపొందులు విన నసంగతము ॥

కాను నే నర్హుండను కదిశి పనులకు ।
నేనవుదునో గటికినిన్ను బొడను ।
యీనెపాన శ్రీవేంకటేశ నన్ను నేలితివి ।
దానిక్రింద కంతేకాక దాటనసంగతము ॥ ౧౭౧

శంకరాభరణం.

పల్లవి

యిదియె నాకుమత మిదివ్రతము ।
నుదుట కర్మము నొల్లనింకను ॥

(చరణము)

నిపుణత హరినే నినుశరణనుటే ।
తపములు జపములు ధర్మములు ।
నెపమున సకలము నీవె చేకొనుము ।
వుపమల పుణ్యములొల్లనే యింకను ॥

హరి నీదాసుండ ననుకొనుటేనా ।
పరమును ఇహమును భాగ్యమును ।
ధర నీమాయల తప్పు దెరువులను ।
వొరగిన సుకృతము మెల్లనే యింకను ॥

నారాయణుని నామముదలచుటే ।
సారపు జదువులు శాస్త్రములు ।
యీరీతి శ్రీవేంకటేశ నినుగొలిచితి ।
పూరక యితరములొల్లనేయింకను ॥ ౧౨౨

సామంతం.

పల్లవి

అచ్చముగా శ్రీహరికింక అడ్డమాడ వెరతు ।
తెచ్చిననన్ను దిద్దుకొమ్మ దేవుండవునీవు ॥

(చరణము)

నెరుసులెంచె నంటే నేనా నీకెదురు ।
కరుణించి నొకరీతి గాతువుగాక ।
వొరగంట బంగారు వొరతురుగాని మరి ।
సరిగాఁ బెంకొరసితే సాటివచ్చునా ॥

మనసు సోదించెనంటె మంచివాడనానేను ।
ఘనుండవు నీవు నన్నుఁగాతువుగాక ।
పనికి వజ్రము సానబట్టితే మించెగాక ।
పెనుబిడుకరాచితే పిప్పిగట్టదా ॥

మ్రొక్కగా రక్షించనంటే మొదల సుజ్ఞానినా ।
గ్రక్కున శ్రీవేంకటేశ కాతువుగాక ।
నిక్కి అద్దము దోమితె నీడగానవచ్చుగాక ।
ముక్కమూకుడు దోమితె మోముగానవచ్చునా ॥ ౧౨౩

బాళి.

పల్లవి

మత్స్య కూర్మ వరాహ మనుష్యసింహ వామనా।
యిచ్చ రామ రామ రామ హితబుద్ధికలికి ॥

(చరణము)

నన్నుగావు కేశవా నారాయణ మాధవ।
మన్నించు గోవింద విష్ణు మధుసూదన।
వన్నెల త్రివిక్రమా వామనా శ్రీధరా।
సన్నుతించె హృషికేశ సారెకు పద్మనాభ ॥
కంటిమి దామోదర సంకర్షణ వాసుదేవ।
అంకెజాలు ప్రద్యుమ్నుండా అనిరుద్ధుండా।
తోటి పురుషోత్తమ అధోక్షజ నారసింహమా।
జంటవాయకు మచ్యుత జనార్ధన॥
మ్రొక్కేము పుపేంద్ర హరిమోహన శ్రీకృష్ణరాయ।
యెక్కితి శ్రీవేంకట మిందిరానాథ।
యిక్కువ నీ నామములు యివియే నాజపములు।
చక్కగా నీ దాసులము సర్వేశ అనంత ॥ ౧౭౮

బాళి.

పల్లవి

శంఖము నీవుసాక్షి చక్రము నీవుసాక్షి।
వంకలాడభుజముల వ్రాసుకొంటిమిమ్మును ॥

(చరణము)

నారాయణాయని యంటే నరకములు త్తరించితి।
శ్రీరామా అని పొందితి జీవన్ముక్తి।
దూరించి గోవిందాయని తోలితి పాపములెల్ల।
ధీరుండన్నై వళకెల్ల దిద్దుకొంటినిదిగో ॥

దామోదరా అని తొల్లిదాటితి దుఃఖములెల్ల ।
వామనా అని కర్మములు వంగద్రొక్కితి ।
భూమిరమణాయని పుట్టుగులు గెలిచితి ।
వేమరు నితరులకు వెరవనేనింకను ॥

హరియచ్యుతాయని ఆపదల నణంచితి ।
పురుషోత్తమాయని పుణ్యములెల్ల మీరితి ।
అరుదైన శ్రీవేంకటేశయని లోకముల మించితి ।
తొరలి సంసారపుదూరు చక్కబెట్టితి ॥ ౧౭౫

దేశాక్షి.

పల్లవి

శరణాగతుండను విచారమినవలెనా నన్ను ।
నిర్హేతుకాన గావ నేరవా యేమి ॥

(చరణము)

నన్ను నొక జంతువు నున్నతింగాచుటకుగా ।
పన్ని నట్టు కర్మముల బారిం దోయవలెనా ।
మన్నన లక్ష్మీపతివి మహియెల్ల నేలేవు ।
వెన్నుండ నన్నుఁ గావంగాయేమి ॥

పుట్టించినయట్టి నీవు పూరిమేపవెప్పుడును ।
కట్టడి పరులంజూపి కాకునేయవలెనా ।
అట్టి బ్రహ్మం గన్నతండ్రివదె లోకములు కుక్షిం ।
బెట్టుకున్నాడవు నన్ను బెనుపవానీవు ॥

అపరాధినై తింబో నీవన్నిట నన్నేలితివి ।
చపలపుటాసలలో సరిబెట్టవలెనా ।
యిప్పుడు శ్రీవేంకటేశ యిన్నిటా నన్నేలితివి ।
కపురై నమా నుతులు ఘనముగాదయ్యా ॥ ౧౭౬

ఆహిరి.

పల్లవి

పారకుమీ వోమనసా పంతమువిడువకుమీ మనసా।
పారిన నీవెబడగయ్యెదవు చేరువనాడెచెప్పనే మనసా ॥

(చరణము)

చింతించకుమీ శివునివై రిచే చిక్కువడకుమి వోమనసా।
కంతువారకము వయసుబాయములు కావటికుండలు వోమనసా।
యెంతే మేలుగీడె కాలము యెప్పుడు నుండదు వోమనసా।
నంతరించుకోవాని నీమనసున సంతోషముగా వోమనసా ॥
యెన్నికలే తలపోయకుమీ యేమరకుండుమి వోమనసా।
కన్నవిన్నవారిలో నెపుడు కాకుపడకుమీ వోమనసా।
పున్నమమాసలు పుడమిలో బ్రదుకులు పోయివచ్చేవి వోమనసా।
మిన్నోనేలని మన్నదినములో మీదుచూడకుమి వోమనసా ॥
కన్నులసంగాతము సేయకుమీ కళవళించకుమి వోమనసా।
వన్నెలమాటలు చెవులబెట్టక వాశివిడువకుమి వోమనసా।
మున్నిటసురలు బ్రహ్మాదులకై నను ముక్తిసాధనము వోమనసా।
వెన్నుని వేంకటపతిదలంచుము వేసారకుమీ వోమనసా ॥ ౧౨౨

ముఖారి.

పల్లవి

యేల పొరలేవు లేవే యింతలోని పనికి।
మూలయింటి తోలుకప్పు మాయలిటువంటివి ॥

(చరణము)

చిక్కులతమకముల చీకటిగప్పిననాడు।
యెక్కువవాసనలా హేయపుమేను।
వెక్కసపు ప్రియమది విరిగితే రోతలా।
లక్కపూత కపురులీలాగు లిటువంటివి ॥

మించిన చిత్తములో మేలుగలిగిననాడు ।
యెంచరానిచవులా నెంగిలిమోవి ।
పెంచుకంటె కష్టమా ప్రియముదీరిననాడు ।
చంచలపు చిత్తముల చందమిట్టువంటిది ॥
వెల్లిగొను సురతపువేళ మరపులయింపు ।
కొల్లలాడుటా కొనగోరితాకులు ।
నలితండిమరివీడ నలగితే కోతలా ।
వుల్లమిచ్చే వేంకటేశు వొద్దికిట్టువంటిది ॥

ముఖారి.

పల్లవి

యెట్టుదరించెనిది యీజీవుండు ।
బట్టబయలుగా బరచె నొకటి ॥

(చరణము)

చెడనిమట్టిలో జేసినముద్ద ।
నడుమముంచుకొన్నది వొకటి ।
తడియని నీరై తడివొడమింపుచు ।
వడిసిని వేవుర వడితోనొకటి ॥

వాయనితనువీపనములుగానట్టు ।
చేయుచు మదివేచెనొకటి ।
కాయపు చుట్టరికమ్ములు చేయుచు ।
రేయుంబగలు విహరించె నొకటి ॥

యిన్నియుదానే యేచి కపటములు।
పన్నినిదె లోపలినొకటి ।
వెన్నెల చూపుల వేంకటేశనిన్ను ।
యెన్నికతోగడు నెదిరె నొకటి ॥

అధ్యాత్మ సంకీర్తనలు

ముఖారి.

పల్లవి

బ్రహ్మగడిగిన పాదము ।
బ్రహ్మముదానె నీపాదము ॥

(చరణము)

చెలంగి వసుధ గొలిచినదీపాదము ।
బలితల మోపిన పాదము ।
తలంకక గగనము దన్నినపాదము ।
బలరిపు గాచినపాదము ॥
కామిని పాపము గడిగినపాదము ।
పాముతల నిడినపాదము ।
ప్రేమపు శ్రీసతి పిసికేటిపాదము ।
పామిడి తురగపుబాదము ॥
పరమ యోగులకు బరిపరివిధములు ।
పరమెసంగెడి నీపాదము ।
తిరువేంకటగిరి తిరమునిచూపిన ।
పరమపదము నీపాదము ॥

అవతారాలు.

సామంతం.

పల్లవి

తానెకాకెవ్వరు మాకు దాతయు దైవము తన ।
లోనబెట్టుకొని మాకులోనై నవాడు ॥

(చరణము)

చదివించి కూడవెట్టి జారకుండ నిల్లుగట్టి ।
బెదరులేని బుద్ధి పిన్ననాడేచెప్పి ।
యెదిరినడిగి ద్రవ్యమిదిగొమ్మనుచునిచ్చి ।
పదిలమై తమ్ముం బాలించువాడు ॥

మోహ వియోగము మోహానురాగము ।
దేహ విభాగంబు దెలిపిన కలికి ।
ఐహికము వేంకటాధీశుండై సర్వ ।
దేహరక్షకుండై తిరుగుచున్నాడు ॥

బాళి

పల్లవి

చెదఱక వెలుగే చేను మేయంగ జొచ్చె ।
అదలించి తగదునికను వారు వెట్టి ॥

(చరణము)

చిత్త మింద్రియములచే జిక్కి కడు ।
మదమెత్తిన వద్దన నింక వెట్టి ।
హత్తినమనసు మోహాదులతో గూడి ।
తత్తరించిన మాన్పందగు వారు వెట్టి ॥
జీవుండిన్నిటికిం దాఁజిక్కి పోయినత్రోవం ।
బోవంజొచ్చినబుద్ధి పొలమేటి ।
శ్రీవేంకటేశుని చింతాపరతంగాని ।
కావంగ నాత్మకు గతిదానేది ॥

కన్నడగౌళ.

పల్లవి

పోయే గాలం బడవికింగాయువెన్నెలల కరణి ।
శ్రీయుతుఁ దలంచుడి నరులు మాయంబడి చెడక ॥

(చరణము)

చిత్తము చేకూర్చుకొని చిత్తైకాగ్రతను ।
చిత్తజ గురునిఁ దలంచుడి చిత్తజుంజూరనీక ॥

బూరుగుబ్రహ్మకునం జెందిన కీరము చందమున ।
అరయ నిష్ఫలమగు మరియన్యులంజేరిననను ॥
క్రూరిమి మా తిరువేంకటగిరి గురు శ్రీపాదములు ।
చేరినవారికి భవములు చెందవెపుడు నటుగాన ॥ గొ॥

పాడి.

పల్లవి

యేటికి నెవ్వరిపొందు యిచ్చిరో చీ చీ ।
నాటకములారా చీ చీ నమ్మితిగా మిమ్మును ॥

(చరణము)

జవ్వనమదము చీ చీ చక్కందనమురో చీ చీ ।
రవ్వైన రాజస గర్వమురో చీ చీ ।
క్రొవ్వినమదము చీ చీ కూరిమి యాసరో చీ చీ ।
నవ్వులదేహము చీ చీ నమ్మితిగా మిమ్మును ॥
ముచ్చట మమత చీ చీ ముచ్చు మురిపెము చీ చీ ।
బచ్చుపణములని బచ్చన చీ చీ ।
తెచ్చుకోలు తాలిముల దిట్టతనమురో చీ చీ ।
పుచ్చిన పోకరో చీ చీ పోయెగా మీకాలము ॥
సిరుల చీకటి చీ చీ సిలుగు సంపద చీ చీ ।
వరవిభవమ చీ చీ వాసిరో చీ చీ ।
కరుణించె తిరువేంకటగిరిపతి నన్ను ।
విరసవర్తన చీ చీ వీడెగా మీభారము ॥ గొ॥

సామంతం.

పల్లవి

మనుజుండైపుట్టి మనుజునిశపించి ।
అనుదినమును దుఃఖమందనేల ॥

(చరణము)

పట్టెడు గడుపుకై చోరని-చోట్లుచూచ్చి
పట్టెడుగూటికై బ్రతిమాలి ।
పుట్టిన-చోటికే పొరలి మనసు బెట్టి ।
వట్టి లంపటము వదలనేరడుగాన ॥

అందరిలోబుట్టి అందరిలోజేరి ।
గద్దరి రూపములటుదాన్నై ।
అందమైన వేంకటాద్రీశు జపించి ।
అందరాని పదమందె నటుగాన ॥ ౧౮౫

నాట.

పల్లవి

లంకెలూడుతే లాభము యీ ।
కింకరులను నలంగెడికంటెను ॥

(చరణము)

జంపులంజంపక సరగునంబాసేటి ।
లంపటమేపో లాభము ।
కంపమోపుతో గనలి శరీరపు ।
కొంపలోన వేగుటకంటెను ॥

యీవల నావల నెంచేటి యాసల ।
లావుదిగుటెపో లాభము ।
యేవగింతలకు నిరవగు నరకపు ।
కొలువులంబడి మునుంగుట కంటెను ॥

తివిరి వేంకటాధిపు దాసులకృప ।
లవలేశమేపో లాభము ।
చవులని నోరికి సకలముందినితిని ।
భవకూపంబులం బడుటకంటెను ॥ ౧౮౬

నాట.

తనకేడ చదువులు తనకేడ శాస్త్రులు ।
మనసు చంచలబుద్ధి మానెనా ॥

(చరణము)

జడ్డు మానవుండు చదువం జదువనాస ।
వడ్డివారుగాక వదలెనా ।
గుడ్డికుక్క సంతకుబోయి తిరిగిన ।
దుడ్డుపిట్టకాక దొరకెనా ॥

పైదవదూషకుండై తిరిగేటివానికి ।
పైదవతంత్రము తెలిసెనా ।
శ్రీవేంకటేశ్వరు సేవాపరుండుగాక ।
పావనమతియై పరగెనా ॥ ౧౮౭

భైరవి.

పల్లవి

సడింబెట్ట కటకటాసంసారము ।
చూడ జలధిలోపలియాత సంసారము ॥

(చరణము)

జెమునోరిలోభ్రదుకు సంసారము చూడ ।
చమురు దీసిన దివ్వె సంసారము ।
సమయించు బెనుదేవులు సంసారముచూడ ।
సమరంబులో నునికిసంసారము ॥

సంటిగట్టినత్రాడు సంసారముచూడ ।
సంటికంతలత్రోవ సంసారము ।
చంద్రుని జీవనము సంసారము చూడ ।
చందమేవలెనుండు సంసారము ॥

చలువలోపలివెండి సంసారముచూడ ।
జలపూత బంగారు సంసారము ।
యిలలోనఁ దిరువేంకటేశ నీదాసులకు ।
చలువలకుంగడుఁ జలువ సంసారము ॥

ధన్యాసి.

పల్లవి

సామాన్యమా పూర్వసంగ్రహంబగుఫలము ।
నేమమునం బెనగొనియె నేడు నీవనక ॥

(చరణము)

జగతింబ్రాణులకెల్ల సంసార బంధంబు ।
తగులఁబంధించు దురితంపు గర్వమున ।
మగుడ మారుకు మారు మగువ నీవురముపై ।
తెగికట్టరెవ్వరో దేవుండవనక ॥

పనిలేక జీవులను భవసాగరంబులో ।
మునుంగ లేవంగ జేయు మోహదోషమున ।
పనివూని జలధిలో బండబెట్టిరినిన్ను ।
వెనకెవ్వరో వెదలి వెలుపలనక ॥

వుండనియ్యక జీవనోపాయమున మమ్ము ।
గొండలను గొబలతిఁగొని త్రిప్పుఫలము ।
కొండలను నెలకొన్న కోనేటిపతివనంగ ।
నుండవలసెను నీకు నోపలేననక ॥

దేవగాంధారి.

పల్లవి

యెందరివెంట నెట్లదిరుగవచ్చు ।
కందువెతిగి చీకటిదవ్వుకొనుగాక ॥

(చరణము)

తలరాయిగాగ నెందరికిక్రమొక్కిడిని ।
తెలివిమాలినయట్టి దేహి ।
కొలదిమీరిన దేవకోట్లు దనలోన ।
కలవాని నొక్కనినే కొలుచుగాక ॥
కాలిచపడంగ నెక్కడికినేగెడిని ।
పాలుమారినయట్టి ప్రాణి ।
మేలిమిజగములు మేనిలో గలవాడు ।
పాలిటివాడై ప్రణుతికెక్కుగాక ॥
నూరేండ్ల నెందరిని నుతియింపగలవాడు ।
చేర దావులేనిజీవి ।
శ్రీరమణేశుండు శ్రీవేంకటేశుని ।
కోరికెందలంచి నుతి కొల్లగొనుటగాక ॥ ౧౯౦

శ్రీరాగం.

పల్లవి

వెన్నవట్టుక నేయి వెదుకనేలా మరియు ।
నెన్ని వలసినను దమయేలిటివేకావా ॥

(చరణము)

తలంపునకు విష్ణుచింతన నిమిషమాత్రంబు ।
కలుగుటే కలుగువలెగాక ।
వలనైన భోగములు వైభవంబులు మరియు ।
కలవెల్ల తమయెదుట గలిగినవె కావా ॥

పదిలముగ హరినామ పఠనమంత్రమునోరు ।
కదియుటే కలుగవలెగాకా ।
తుదలేని సంపదలు తొలగని మదంబులును ।
కదలకెప్పుడు దమకు గలిగినవెకాక ॥

యించుకై నను వేంకటేశుగిరి శిఖరంబు ।
కాచుటే కలుగవలెగాకా ।
అంచితంబైన నిత్యానంద పదవులును ।
మించి తమయెదుట బ్రభవించినవెకావా ॥ ౧౯౧

ముఖారి.

పల్లవి

పసలేని యీ బ్రదుకు ।
అసలు చొచ్చిచొచ్చి అలసినట్టాయె ॥

(చరణము)

తొల్లిటి జన్మాదులగాని నీరూపు ।
పల్లించుకొన్న యీ బ్రదుకు ।
కల్లసుఖములచే కనలి కమ్మర ।
ముల్లుదీసి కొట్టుమొత్తినట్టాయె ॥

బూటకములనెల్ల బొరలిసంసారంబు ।
పాటుదెచ్చిన యీబ్రదుకు ।
నీటుగ నెద్దుదన్నిన నీగుజ్జము ।
చాటుకేగినయట్టి చందమాయె ॥

పగగొన్న పొగరోపక మంటఁ బడిపడి ।
పగలు రేలైన యీ బ్రదుకు ।
తగువేంకటేశ్వరు దలంచి నేలనుండి ।
యెగసి మేడమీది కేగినట్టాయె ॥ ౧౯౨

అధ్యాత్మ సంకీర్తనలు

ముఖారి.

పల్లవి

ఎంత మానుమన్నఁ జింతలేల మానునే ।
పంతపు మనసు హరిపై నుంటేగాక ॥

(చరణము)

తీరని బంధాలు నెడతెగమంటే నేలతెగుఁ ।
భారపు మమతం బెడబాసినగాక ।
వూరటగా మమత నే నొల్లనంటే నేలమాను ।
ఓరుపుతో లంపటము లొల్లకుంటేగాక ॥

వెంకపుంగోపము నేడెవిడుమంటే నేలవిడు ।
తోకచిచ్చైన యేసందుంచినంగాక ।
ఆకట నాశేలమాను అన్నిటను యిందరికి ।
మాకుపడి తత్తరము మఱచుటేగాక ॥

పెట్టనిది దైవమిటే పెట్టమంటే నేలపెట్టు ।
యిట్టే వేంకటపతి యిచ్చినంగాక ।
యిట్టునట్టు నితండు దానిందరికి నేలయిచ్చు ।
వొట్టిన విరక్తినేమినొల్లకుంటేగాక ॥ ౧౯3

సామంతం.

పల్లవి

చాలదా హరిసంకీర్తనంగల ।
మేలిది దీననే మెఱసిరి ఘనులు ।

(చరణము)

తలంప వేదశాస్త్రములుగానక ।
అలయుచు వాల్మీకాదులు ।
తలకొని హరిమంత్ర మెతగ బేరొక్కని ।
అలవిమీర గడు నధికములైరి ॥

యితర దైవముల నెఱుంగనేరక ।
ప్రతిలేని మహిమం బార్వతి ।
మతిందలంపుచు హరిమంత్రమే వేరొక్కని ।
సతతము హరులొసగమైనిలిచె ॥

చదువులు బలుమరు జదువనోపక ।
అదిగో నారదాదులు ।
పదిలపు వేంకటపతి హరి నామమే ।
వదలకిదియ జీవనమైమనిరి ॥ ౧౯౪

సామంతం.

పల్లవి

పోయెంబోయెంగాలమెల్ల పూటపూటకు ।
చేయినోరునోడాయె చెల్లంబోయీరోతలు ॥

(చరణము)

తిప్పన తొప్పనకేతు దేవన బావన గన్న ।
పప్పన బొప్పన గారి బాడిపాడి ।
కుప్పలు దెప్పలు నైన కోరికెలు మతిలోన ।
యెప్పుడు బాయకపోయె నెన్నిలేవు రోతలు ॥

కాచనపోచన మాచు కల్లపబొల్లపమల్లు ।
బాచనదేచనగారి బాడిపాడి ।
యేచిన పరసుఖము నిహామును లేకపోయె ।
చీ చీ విరిగితిమి చెప్పనేలరోతలు ॥

బుక్కనతిక్కనచెల్లు బూమనకామనవేరి ।
బక్కల నిందరినోర బాడిపాడి ।
యెక్కువైన తిరువేంకటేశుని దలంచలేక ।
కుక్కకాటుఁ జెప్పుటొల్లై కూడె నిన్నిరోతలు ॥ ౧౯౫

సాళంగనాట.

పల్లవి

పటుసిష్ట ప్రతిపాలకుండవనగ ।
ఘటన నఖిలమును గాతువుగా ॥

(చరణము)

తుత్తుమురుగ దైత్యులదనుజులనని ।
మొత్తిమోది చలమునం చెలంగి ।
జొత్తు పాపలుగ సొరిది విరోధుల ।
నెత్తురు వడుతువు నీవేకా ॥

తళతళ మెఱచు సుదర్శనాయుధం ।
బలరుచు నొకచే నమరంగను ।
బలుదైత్యులదొబ్బలుఁ బేగులునని ।
నిలువునఁ జెండుదు నీవేకా ॥

దిట్టవు సూత్రవతీపతి వసురలం ।
జట్టలు చీరంగఁ జతురుండవు ।
రట్టడి వేంకటరమణుని వాకిటి ।
పట్టపు సేనాపతి వటకా ॥

దేశాక్షి.

పల్లవి

ప్రాయంబోయెఁ గాలమెల్ల పూటపూటకు ।
రోయని రోతలుచూచి రుచిచూరంబోయె ॥

(చరణము)

తాటిమానెక్కేటివాని తడయకపట్టిపట్టి ।
తోడందోడ నెందాకఁ దోయవచ్చును ।
కాడువడ్డ చిత్తమిది కలకాలమునిట్టి ।
ఆడికకులోనై తనియకపోయె ॥

మన్ను దినియేటి దూడ మానుమంటామెత్తిమెత్తి ।
కన్నుగట్టి యెందాకఁ గాయవచ్చును ।
సన్నపుటాసలమీది చరింబడ్డ దేహమిది ।
కన్నపు గత్తులచూపు కట్టరాకపోయె ॥
హేమము దొక్కకుమన్న యేచితి నేననేవాడు ।
చాయకురాకున్న నేమిచేయవచ్చును ।
మాయల వేంకటపతి మచ్చచల్ల నాయాత్మ ।
పాయక యాతనిఁజేరి భయమెల్లఁ బోయె ॥ ౧౯౭

మాళవిగౌళ.

పల్లవి

పాపమెఱుంగని బ్రాహ్మండు ।
యెందుం జూపరానిచోటు చూపెనయ్యా ॥

(చరణము)

తనివోక జీవము తలకాయ నజుఁడు ।
పనివడితినితిన్న బ్రాహ్మండు ।
యెనసి యెదిరిం దన్ను నేనెఱుంగక విభుండై ।
ఘనవంశము మంటఁగలపెనయ్యా ॥

యెవ్వారు నెఱుంగని యెముకలయింటిలో ।
పవ్వళింపుచునున్న బ్రాహ్మండు ।
జవ్వన మదమున జడినేటి కోమలి
బువ్వులతోటలో బొదిగొనయ్యా ॥

చెలగి కన్నెరికము చెడనిపదుచుండెచ్చి ।
పలువేదనలుబెట్టి బ్రాహ్మండు ।
తెలిసి వేంకటాధిపుని దాసుండై ।
పులుగు పంజరానం బొదిగొనయ్యా ॥ ౧౯౮

శంకరాభరణం.

పల్లవి

యిన్ని చేతలును దేవుండిచ్చినవే ।
వున్నవారియీవులెల్ల నొద్దికయ్యెనా ॥

(చరణము)

తెగని యాపదలకు దేవుండేకలడుగాక ।
వగలుడుపం బరులవశమయ్యెనా ।
నొగిలి యితరులకు నోళ్లుదెరచిన ।
నగుబాటేకాక మానంగబోయెనా ॥
అగ్గలపుదురితాలు హరియే మానుపుగాక ।
బగ్గున నొక్కరువచ్చి పాపబొయ్యేరా ।
తిక్కముక్కలై నవేళ తలంచినవారెల్ల ।
సిగ్గుబాటేకాక తమ్ముంజేరవచ్చేరా ॥
యెట్టుసేసినను వేంకటేశుండే నేరుచుంగాక ।
కట్టం గడవారెల్లఁ గరుణించేరా ।
యిట్టే యేమడిగిన నితండే యొసంగుగాక ।
వుట్టిపడి యెవ్వరైన నూరడించేరా ॥ ౧౯౯

ఆహిరి.

పల్లవి

యెటువంటి రౌద్రమో యెటువంటి కోపమో ।
తటతట నిరువంకదాటి వీడే ॥

(చరణము)

తోరంపు బెనుచేతుల మల్లచఱచి ।
దారుణలీలం బెదవులవుడుకఱచి ।
కారించి చాణూరుగదుభంగపరచి ।
వీరుండై యెముకలువిఱిచి వీడే ॥

పిడుగడచినయట్లు పెడచేతనడిచి ।
బడనీక పురములోపలఁ జొరబొడిచి ।
తొడికి చాణూరు నెత్తుక దయవిడిచి ।
వడివెట్టి నెత్తురువడిచి వీడే ॥

బుసగొట్టుచును పూరుపులంజెమరించి ।
మసిగాగం బెదమల్లులదంచి ।
నెసంగి శ్రీతిరువేంకటేశుండై మించి ।
ముసిముసినవ్వులముంచి వీడే ॥ ౨౦౦

ఆహిరి.

పల్లవి

ఆసమోద విసుగౌదాక ।
యీగాసిబఱచు తనకపటమే సుఖము ॥

(చరణము)

తిరమగు కర్మము దెగుదాక ।
తన గరిమసుఖము పొగడునందాక ।
పరమాగ్రంబగపడుదాక తన ।
పరితాపపులంపటమే సుఖము ॥

కాయముగడపల గనుదాక ।
యీమాయ దన్ను వెడమారుదాక ।
రాయడిమదముగరంగుదాక ।
యీ రోయదగిన తనదూపుమే సుఖము ॥

లంకెలంబొరలి సలంగుదాక ।
యీయంకెభవము వెరవౌదాక ।
వేంకటపతిదడవిన దాక యీ ।
కింకరువాణపుగెలుపే సుఖము ॥ ౨౦౧

సాళంగం.

పల్లవి

తనకర్మమెంతచేతయునంతే ।
గొనకొన్నపనియెంత కూలినంతే ॥

(చరణము)

తలపులోహరినెంత దలంచె నేడే వాని ।
కలిమియు సుఖమునుం గలదంతే ।
తులదూచఁ బై డెంతతూకము నంతే ।
నెలకొన్నపిండెంత నిప్పటినంతే ॥
సిరివరుపూజెంతసేసె నేడేవాని ।
దరియునుదాపునెంతయునంతే ।
పురిగొన్నయీవెంతపొగడునంతే ।
నరపతిచనువెంత నగవునంతే ॥
శ్రీవేంకటపతి చింతయంతే నేడే ।
భావపరవశము పలుకునంతే ।
దైవముకృపయెంత తాను నంతే ।
యేవంకజయమెంత యిరవునంతే ॥ ౨౦౨

బాళి.

పల్లవి

యెండగాని నీడగాని యేమైనగాని ।
కొండలరాయుడే మాకులదైవము ॥

(చరణము)

తేలుగాని పాముగాని దేవపట్టయినగాని ।
గాలిగాని ధూళిగాని కానియేమైనా ।
కాలకూటవిషమైన గ్రక్కునమింగిన నాటి ।
నీలవర్ణుండే మానిజదైవము ॥

చీమగాని దోమగాని చెలంగియేమైనగాని ।
గాముగాని నాముగాని కానియేమైనా ।
పాములనన్నిటిక్రిమింగే బలుతేజిపైనున్న ।
ధూమకేతువే మాకుదొర ధైవము ॥

పిల్లిగాని నల్లిగాని పిన్నయెలుకైనగాని ।
కల్లగాని పొల్లగాని కానియేమైనా ।
బల్లిదుండై వేంకటాద్రిపైనున్న యాతండే మ ।
మ్మెల్ల కాలమునునేలె యింటిదైవము ॥ ౨౦౩

ఆహిరి.

పల్లవి

యిందునందుదిరుగుచు నెవ్వరివాడవుగాక ।
బందెపసురమవైతి బాపుజీవుండా ॥

(చరణము)

తోలుబొక్కలోనజొచ్చి తూలేటియాకలిచేత ।
పాలుమాలి యిందరికి బంటుబంటవై ।
యేలినవానింగానక యేచినయాసలవెంట ।
కూలికింబోదొరకొంటి కూళజీవుండా ॥

తీటమేనిలోనజొచ్చి దిమ్మరిదొంగలచేత ।
మూటగట్టించుక నీవు మూలదొరవై ।
గాటపువిభునిచేతి ఘనతకోరికలకు ।
వేటకుక్కవై తివి వెట్టిజీవుండా ॥

చీమలింటిలోనజొచ్చి చిక్కువడి అందరిలో ।
దోమకరకుట్లకు తోడిదొంగవై ।
యేమరి వేంకటవిభు నెఱుంగక జాడుజొప్ప ।
నాముమేయ దొరకొంటి నాలిజీవుండా ॥ ౨౦౪

శ్రీరాగం.

పల్లవి

వేదనంబొరలే వెరవేలా ।
యీదయ విధి దనకీయ్యదా ॥

(చరణము)

తత్తరపాట్లు తనువికారములఁ ।
జిత్తమువేచే చెలువేలా ।
భక్తితోదాచిన పరధనంబుగని ।
సత్తయివుండుట చాలదా ॥

యెక్కువ తమకపుటింతులంబొందక ।
వక్కుచు వాడే వయసేలా ।
మ్రొక్కుచు దాచిన మూలధనముగన ।
నెక్కువ ద్రైవంబియ్యదా ॥

చింతలంబొరలెడి చిక్కులం గెరలెడి ।
రోతల యీనేరుపులేలా ।
భ్రాంతిగ వేంకటపతి రతిం జిత్తపు ।
టూఁతలం గోరికలూనదా ॥ ౨౦

ముఖారి.

పల్లవి

వెరపులు నొరపులు వృథా వృథా ।
ధరపై మరియంతయునువృథా ॥

(చరణము)

తడయకసేసినదానంబులువృథా ।
యెడనెడ నెఱిఁగిన యెఱుక వృథా ।
వొడలిలోని హరి నొనరంగ మతిలోఁ ।
దలచని జీవమే తనకు వృథా ॥

జగమునం బడసిన సంతానము వృథా।
తగిలిగడించిన ధనమువృథా ।
జగదేకవిభుని సకలాత్మని హరిం।
దెగికొలువని బుద్ధియును వృథా ।
పనివడికూడిన పరినామమువృథా ।
వొనరంగ నుండిన వునికివృథా ।
ఘనుండగు తిరువేంకటగిరి హరింగని।
మననేరని జన్మములు వృథా ॥ ౨౯౬

ఆహిరి.

పల్లవి

యేమిగలిగెను మాకిందువలన ।
వేమారు బొరలితిమి వెట్టిగొన్నట్లు ॥

(చరణము)

తటతట నన్నిటిమీదట నాలజాలంబు ।
లిటునటు జరించవా యీదియీది ।
అటువలెనేపో తమకమందిసంసారపు ।
ఘటనకై తిరిగితిమి కడగానలేక ॥

దట్టముగ బొరావతములు మిన్నులమ్రోవ ।
కొట్టం గొనకెక్కవా కూడికూడి ।
వట్టియాసలనే యిటువలెనేపో యిన్నాళ్లు ।
బట్టబయలీదితిమి పనిలేనిపాట ॥

వెఱచి కుమ్మరపురువు పేడలోపలనెల్ల ।
పొరలదా పలుమారు బోయిపోయి ।
వరుసజన్మముల నటువలెనె పొరలితిమి ।
తిరువేంకటాచలాధిపుఁ దలంచలేక ॥ ౨౦౨

ఆహిరి.

పల్లవి

హరి నెఱుంగని పుణ్యమంటేరుగాన ।
దురితాలె దురితాలె దురితాలెసుడీ ॥

(చరణము)

దొడ్డపుణ్యములుఁజేసి తుదలేని సంపదలు ।
అడ్డగించుకొని రాసులగు గురుతు ।
జడ్డులేని హరికథ చవిలేకుండిన నిట్టే ।
గొడ్డారె గొడ్డారె గొడ్డారె సుడీ ॥

వలెనని మేలెల్ల వడింజేసి కైవల్య ।
మలమి చేతికిలోననగుగురుతు ।
తలంపు వైష్ణవభక్తిం దగులకుండిననంతా !
అలయికె అలయికె అలయికె సుడీ ॥

తిరమైనతీర్థాలు దిరిగియందరిలోన ।
థరబుణ్యండవుట యెంతకు గురుతు ।
తిరువేంకటపతిం దెలియకుండిననంత ।
విరసాలె విరసాలె విరసాలె సుడీ ॥ ౩౦౪

నాట.

పల్లవి

యేడ వలపేడ మచ్చికేడ సుద్దులు ।
ఆడుకొన్నమాటలెల్ల నవనీజాలా ॥

(చరణము)

తొలుకారుమెఱుపులు తోచిపోవుంగాక ।
నెలకొని మింటనవి నిలిచెనా ।
పొలతులవలపులు పొలసిపోవుంగాక ।
కలకాలంబవి కడతేరెనా ॥

యెండమావులుచూడ నేరుల్లె పారుగాక ।
అండకుంభోవ దాహమణంగెనా ।
నిండినట్టిమోహాము నెలంతలమదిఁజూడ ।
వుండినట్టివుండుగాక వ్రూతమెయ్యినా ॥
కలలోని సిరులెల్ల కనుమార్కొలేగాక ।
మెలకువంజూడనవి మెరసెనా ।
అలివేణులమేలు ఆసపాటేకాక ।
తలపువేంకటపతిం దగిలెనా ॥ ౨౦౯

ఆహిరి.

పల్లవి

యేమిసేయంగవచ్చు నీశ్వరాధీనంబు ।
తామసపుబుద్ధి కంతలు దూరవలసె ॥

(చరణము)

తెగి దురాపేక్షంబడితివి యేగతిలేదుగన ।
పగగొన్న వగల కూపములఁబడవలసె ।
తగుమోహాసలీలంబుదాటి మతిలేదుగన ।
మగుడంబడి భవముతో మల్లాడవలసె ॥
పాపకర్మములఁ జంపంగ శక్తిలేదు గన ।
కోపబుద్ధులచేత కొరమాలవలసె ।
రూపములఁ బొడగాంచి రోయదరిలేదుగన ।
తాపములచేబొరల తగులుగావలసె ॥
తిరువేంకటాచలాధిపు గొలువలేదుగన ।
గరిమెచెడి విషయకింకరుడుగావలసె ।
పరతత్వమూర్తిందలంపగ బ్రొద్దులేదుగన ।
దొరతనంబుడిగి యాత్రుండుగావలసె ॥ ౨౧౦

వరాళి.

పల్లవి

తనవారని యూసందగిలి భ్రమయనేల ।
తనువుం బ్రాణునికంటె తగులేది ॥

(చరణము)

తనువుం బ్రాణుండు తగిలి గర్భమునందు ।
వొనరనేకమై యుదయించి ।
దినములుచెల్లిన తివిరి యూప్రాణుండు ।
తనువు విడిచిపోయె దయలేక ।
ప్రాణికై దేహము పాపపుణ్యమునేయు ।
ప్రాణివెంటనే బొందిపాశుండదు ।
ప్రాణియెచ్చటనైన బాధలంబడకుండ ।
ప్రాణిరక్షించు బొందిబడిదాబోయైనా ॥
యెరవులదేహాలివి నిజమని నమ్మి ।
యెరింగినెఱుంగవేరిదియేలా ।
అరయం బరమునకు నాదిపురుషుండె ।
పఱగు శ్రీవేంకటపతి గలిగుండఁగా ॥ తగ

సామంతం.

పల్లవి

సకలభూతదయ చాలంగగలుగుట ।
ప్రకటించి దేహసంభవమైనఫలము ॥

(చరణము)

తలకొన్న ఫలవాంచ దగులకుండగ జిత్త ।
మలవరించుట కీర్మమైనఫలము ।
పలుకర్మములలోన బ్రహ్మార్పణపుబుద్ధి ।
గలుగుట హరికృప గలిగిన ఫలము ॥

యెప్పుడుదిరువేంకటేశు సేవకుండౌట ।
తప్పకజీవుండు దానై నఫలము ।
కప్పినసౌఖ్య దుఃఖమ్ములు సమముగా ।
నొప్పుట విజ్ఞానమొదవినఫలము ॥ ౨౧౭

వరాళి.

పల్లవి

అన్నలంటా దమ్ములంటా అండ్లంటా బిడ్డలంటా ।
వన్నెలనప్పులుగొన్నవారువో వీరు ॥

(చరణము)

తెగనీక అప్పులెల్లఁదీసితీసివారు ।
తగిలినం బెట్టలేక దాగిదాగి ।
వెగటునంబారిపోగా వెంటవెంట ।
పెక్కు వగల నప్పులుగొన్నవారువో వీరు ॥

సేయరానిపనులెల్లంజేసిచేసి తమ ।
రాయడికి లోలోనె రాసిరాసి ।
కాయములోచొచ్చి చొచ్చి కాచికాచి ।
మున్ను వ్రాయని పత్రాలకాగేవారువో వీరు ॥

దొరయై యప్పులవారిందోసితోసి యీ ।
పరిభవములనెల్ల బాసిబాసి ।
సిరులవేంకటపతి చేరిచేరి ।
యిట్టి వరుసనే గెలిచినవారువో వీరు ॥ ౨౧౩

కన్నడగౌళ.

పల్లవి

యేదికడ దీనికేదిమొదలు వట్టి ।
వేదనలు తన్ను విడుచుచెన్నుండు ॥

(చరణము)

తొడరినహృదయమే తోడిదొంగయై ।
వడిగొని తన్నువలబెట్టగాను ।
కడంగి కర్మముల గడచుకొన్నండు ।
నిడివిబంధముల నింగుకొన్నండు ॥
తతిగొన్నతలంపులే దైవయోగమై ।
మతినుండి తన్ను మరిగించగాను ।
ప్రతిలేనియాపదబాయుకొన్నండు ।
ధృతిమాలినయాస తీరుకొన్నండు ॥
పొదలినమమతయే భూతమై తన్నుం ।
బొదిగొని బుద్ధి బోధించగాను ।
కదిసివేంకటపతిం గనుటయొన్నండు ।
తుదలేనిభవములం దొలగుకొన్నండు ॥ ౨౧౨

శుద్ధవసంతం.

పల్లవి

కడలుడిపి నీరాడగా దలంచువారలకు ।
కడలేనిమనసునకుం గడమయొక్కడిది ॥

(చరణము)

దాహమణగినవెనక తత్వమెరిగెదనన్న ।
దాహమేలణంగు తాతత్వమేమేలుంగు ।
దేహంబుగలయన్ని దినములకుంబదార్థ ।
మోహమేలుడుగు దాముదమేలకలుగు ॥
ముందరెరిగినవెనుక మొదలుమరచెదనన్న ।
ముందరేమెరుంగు దామొదలేలమఱచు ।
అందముగ దిరువేంకటాద్రీశు మన్ననల ।
కందువెరిగినమేలు కలనై నలేదు ॥ ౨౧౩

దేవగాంధారి.

పల్లవి

యిందులోనె నెవ్వండును యెంచినిన్ను బొగడంగ ।
కందువ యింతింతని కానరాదుమహిమ ॥

(చరణము)

యేచి నీరోమరంధ్రాల నిటువంటి బ్రహ్మాండకోట్లు ।
కాచినట్లున్నవి నీకాయములందు ।
పూచిన నీబొడ్డుఁదమ్మిఁబుట్టిన బ్రహ్మలెందరో ।
చేచేతరుద్రు లెందరో చెప్పరాదుమహిమ ॥
నారువోసినట్లు నానాదేవకోట్లు ।
కారుకమ్మనిదె నీసంకల్పమునందు ।
యీరీతి మునులెందరో యింకవేదరాసులెన్నో ।
చేరినజీవులెందరో చెప్పరాదుమహిమ ॥
అనలులుంజంద్రులు నాదిత్యకోట్లు ।
జనియింపుచున్నవి నీజలజాక్షుల ।
యెనయ శ్రీవేంకటేశ యిన్నిట నీదాసుండను ।
చెనక నలవిగాదు చెప్పరాదుమహిమ ॥

సాళంగనాట.

పల్లవి.

మిన్ను నేలమోచెనడె మేటిదైవము ।
కన్ను లెదుటనే శ్రీవేంకటరాయుండు ॥

(చరణము)

యెత్తినాడు గోవర్ధనమింద్రాదిసురలెదుట ।
వొత్తినాడు శంఖము దైత్యులగెలిచి ।
మెత్తినాడు హిరణ్యునిమెదడు చందనముగా ।
మెత్తినాడు మల్లులను మోగతిరుగగను ॥

పట్టినాడు చక్రము వుబ్బరి కాలనేమిమీద ।
మెట్టినాడు కాళింగుని మెడలమీద ।
పెట్టినాడు యేకదాడి పెనుసముద్రముదాటి ।
కొట్టినాడు పౌండ్రకుని కోలాహలముగా ॥

తుంచినాడు సోముకుని తోయధులు చొచ్చిచొచ్చి ।
దంచినాడు జరాసంధుదండిపౌండ్రుల ।
మెంచగ శ్రీవేంకటాద్రి నిందిరయుదానుంగూడి ।
మించినాడు దాసులను మెచ్చివరములను॥ ౩౧౭

పాడి.

పల్లవి

ధనమెంతగలిగినా తగుసంరక్షణలేక ।
కనుంగొని తనకంటె కై వశముగాదు ॥

(చరణము)

యేరీతిభయభక్తి యెంతగలిగినను ।
చేరిముద్రాధారిగాక సిద్ధింపదు ।
తేరిపారి తానెంత పతివ్రతయైనను ।
కోరిపుస్తెగట్టకున్న గురుతుగాదు ॥

యిరవై దేవుండు తనయెదుట నెంతయుండిన ।
గురువను మతిలేక కొనసాగదు ।
ధరలోఁ బుట్టినప్పుడు తానెంతబ్రాహ్మణుండైన ।
పరగజంధ్యములేక పాత్రుండుగాడు ॥

వావిరిందాఁ గురువైష్ణవుండననుకొన్న ।
దేవతాంతరముడుగక తిరముగాదు ॥
శ్రీవేంకటేశ్వర నీసేవకులై నవారికి ।
వేవేలువిధులై న వెలితిలేదు ॥ ౩౧౮

గౌళ.

పల్లవి

ఘనసంసారులకెల్ల కర్మమైపొడచూపు ।
ననుచు యింతకుగురి నరహరియొక్కడు ॥

(చరణము)

యెలమిఁబుణ్యములెల్ల యింద్రలోకమైతోచు ।
నలుగడపాపములే నరకలోకమైతోచు ।
పొలసిరెండుసరియైతె భూలోకమైతోచు ।
కలవాడొక్కండె గురి కమలవిభుండు ॥

పరగరాజసులకు బ్రహ్మమైపొడచూపు ।
గరిమెతామసులకు కఱకంఠుడై యుండు ।
శిరులసాత్వికులకు శ్రీకాంతుడై మించు ।
నిరవై నవాడు శ్రీహరియొక్కండె ॥

ఆయమెటిగినవారి కంతరాత్మయైయుండు ।
చాయగన్నవారికి జగమెల్లనై తోచు ।
చెయిగన్నవారికి శ్రీవేంకటేశుండై తోచు ।
యేయెడవారికి గురి యీదేవుడొక్కండె ॥ ౨౧౯

సాళంగనాట.

పల్లవి

యేలచెప్పినసుద్ది లేదాకానితోను ।
పాలుమాలక యింతలో బ్రహ్మచారివై తివి ॥

(చరణము)

యెలమిగొల్లెతలను యిన్నాళ్ళుపొందిపొంది ।
తొలగి మధురలోన దొరవై తివి ।
కొలదిమావులగాచి గొల్లవాడై యుండి ।
వలవంతనేడు రాచవాడవై తివి ॥

వేడుకలకు నింటింట వెన్నలుదొంగిలి ।
ఆడదాఁవారకలో సోమయాజివై తివి ।
వోడక రుక్మిణీదేవి నూరకె యెత్తుకవచ్చి ।
పాడితో నగ్రపూజకుఁ బాత్రుండవై తివి ॥

రక్కసులకాపురాలు రచ్చలకెక్కజేర్చి ।
పెక్కుధర్మములునిల్పి పెద్దవై తివి ।
చిక్కువాసిననున్నంగూడి శ్రీవేంకటాద్రివిూద ।
దిక్కులనిందరిపాలి దేవరవై తివి ॥ ౨౦

గుజ్జరి.

పల్లవి

అట యెవ్వరికిం గొర నేను అంతర్యామికేకాక ।
తటుక్కున నితండె గతియనియున్నాడ తప్పక ననుమన్నించిగాక॥

(చరణము)

హరిదాసానుదాసుండనట నాకాచార్యత్వము సంగతులా ।
అరుదుగ విష్ణునియచ్చుమోచుకొని యన్యులంగొలిచిన నమ్ముదురా ।
విరతింబొంది యిక విషయముగోరిన వెనకటిపగలివి సాధించవా ।
యిరవుగ నే మొరవెట్టంగ నిటు నాయేలిక దానెకాచుగాక ॥

సకలపుణ్యముల ఫలములొల్లనని స్వర్గముచొరనీకం బాడియూనా ।
అకటా తిరుమంత్రమునుడుగునో రధములంబొగడంగ జీవియూనా ।
వికటపుమోహము నరకెదనని భావించిపారితేవెనుకొనదా ।
మొగమెదుటనె వేలుచునుండగ మురహరుఁడే దయజూచెగాక ॥

శ్రీవైష్ణవధర్మము చేపట్ట జిగిఁ బిరికితనమిదియేల ।
దేవతాతరమువూని కమ్మటితెరువుదప్ప హీనముగాదా ।
వేవేలుచదువులుచదివి ప్రాకృతుల వేడుచుఁదిరిగినను నవ్వరా ।
శ్రీవేంకటేశుండేగతియని యుండంగ చేరితండే రక్షించెగాక ॥ ౨౧

సాళంగనాట.

పల్లవి

యెదురా రఘుపతికి నీవిటు రావణా నే ।
డిదేమి బుద్ధిదలంచితిట్లాయెబ్రదుకు ॥

(చరణము)

హరునిపూజలునమ్మి హరితో మారుకొనంగ ।
విరసమైకూలితివి వెట్టిరావణా ।
వరుసతోడ బ్రహ్మవరమునమ్మి రాము ।
శరణనకుండగానె సమసెగాకులము ॥
జపతపములునమ్మి సర్వేశువిడువంగ ।
విపరీతమాయెగా వెట్టిరావణా ।
ప్రపమలనగడుతానున్నఖిలనిధినమ్మి ।
కపులపాలైతివిగా కదనరంగమున ॥
బంటుతనమునమ్మి పైకొన్నరాఘవు ।
వింటంబొలిసితివిగా వెట్టిరావణా ।
యింటనే శ్రీవేంకటేశ్వరునింగొలిచి ।
వెంటనే సుఖియాయె విభీషణుండు ।

గౌళ.

పల్లవి

నీకు సరియేరి నిఖిలలోకములలో ।
కాకాసురుని నట్లగాచితివి నీవు ।

(చరణము)

హరిపరమపురుషా యచ్యుతానంతా ।
కరివరద మురహరా కరుణానిధి ।
ధరయాకసము బలితలయు మూడడుగులను ।
పరగంగైకొన్నయట్టి బలుండవునీవు ॥

మాధవా భూధరా మధుసూదనా కృష్ణ ।
శ్రీధరా శ్రీపతి శ్రీనివాస ।
సోధించి జలధులుచొచ్చి చదువులుదెచ్చి ।
ఆధాతకిచ్చితివి అధికుండవునీవు ॥

వామన కేశవ వాసుదేవ ముకుంద ।
రామగోవింద చక్ర కరాంబుజా ।
ఆమహిమ శ్రీవేంకటాద్రిమీాదటనెక్కి ।
కామితఫలములిచ్చు ఘనుండవునీవు ॥ ౨౩

భూపాళం.

పల్లవి

మేలుకోశృంగారరాయ మేటిమదనగోపాల ।
మేలుకోవె నాపాలముంచిన నిధానమా ॥

(చరణము)

సందడిచే గోపికల జవ్వనవనములోన ।
కందువం దిరిగే మదగజమవు ।
యిందుముఖి సత్యభామ హృదయపద్మములోని ।
గంధము మరిగినట్టి గండుతుమ్మెదా ॥

గతిగూడి రుక్మిణి కౌగిటి పంజరములో ।
రతిముద్దుగురిసేటి రాచిలుకా ।
సతులు పదారువేల జంటకన్నుంగలువల ।
కితవై పొడమిన నాయిందుబింబమా ॥

వరుసం గొలనిలోని వారిచన్నుంగొండలపై ।
నిరతివాలిన నానీలమేఘుమా ।
శిరినురమునమోచి శ్రీవేంకటాద్రిమీాద ।
గరిమ వరములిచ్చె కల్పతరువా ॥ ౨౪

భూపాళం.

పల్లవి

యేమిచిత్రంబేమిమహిమలు యేమినీమాయావినోదము ।
వామనాచ్యుత నిన్ను దెలియంగవసుధలో మా తరములా ॥

(చరణము)

సకలలోకనివాస నాయకశౌరి మురహరి నరహరి ।
ప్రకటమాయెను నీగుణంబులు పాలముచ్చవటంచును ।
వికటముగ నినుగన్నతల్లి ప్రేల నీవదనంబుమోటిన ।
అకట హా యని నోరుదెరచిన యందులోకములుండెను ॥
శ్రీసతిపతి దైత్యదానవ శిక్ష కామరక్షక ।
రాసికెక్కను బండిరొప్పినరవ్వలా నీచేతలు ।
మోసమున నజ్ఞానుండు నీలో ముందుగానక మాటలాడిన ।
వామనాచ్యుత విశ్వరూపము వసుధంజూపితివాదువు ॥
నమోనమో శ్రీవేంకటేశ్వర నారదప్రియ భక్తవత్సల ।
విమలమగు నీదాసులిదే నీవిద్యలెల్లజూచిరి ।
సుముఖులై కరి శబరి బలియును శుక ధ్రువాదులునిన్ను గొలువంగ।
సమతవున్నతపదములో సంగీతసర్వమిందును గంటిమి ॥ ౩౫౫

ముఖారి.

పల్లవి

నడచిలోకముబ్రహ్మనాటనుండి సహజము ।
యెడయక శరణని యియ్యకొంటిసుఖము ॥

(చరణము)

ఉదయాస్తమయములు వొకరన్నట్టయ్యెనా ।
బెదరి మేలునుం గీడు చెప్పినట్టునేసినా ।
యిదిదై వకల్పితము యెవ్వరినేమనవచ్చు ।
కదిసియైలదియయ్యె కానిదెన్నడునుగాదు ॥

జననములు మరణములు జంతువులయిచ్చలా ।
వొనర కలిమిలేము లోకులన్నట్టానా ।
ఘనమైన హరిమాయ కల్పితములివి తొల్లె ।
పో నింగిపొయ్యేరింబోవుపో నీవెన్నండుబోవు ॥

శ్రీవేంకటేశ నీవుసేసినసేతలోన ।
భావించి తెలియలేక భ్రమసితివిన్నాళ్లు ।
సావధానమున నేడు శరణంటిమి నీకు ।
యీవేళ మమ్ముగాచితి విన్నిటిఁగెలిచితివి ॥ ౨౬

నాట.

పల్లవి

సురులకు నరులకు శుభమాయె ।
హరినీచేతలు ఆనందమాయె ॥

(చరణము)

కినిశిరావణుని గెలిచిన గెలుపులు ।
చెనకి బాణుని గెలిచిన గెలుపు ।
పోరాడి హేమకసిపు గెలిచిన గెలుపు ।
వెనకముందరికి వేదములాయె ॥

కేలన కంసునటు గెలిచిన గెలుపులు ।
చెలగిబలిని గెలిచిన గెలుపు ।
అలశిశుపాలుని గెలిచిన గెలుపులు ।
బలుపుణ్యకథా భారతమాయె ॥

కెరలి యసురులను గెలిచిన గెలుపులు ।
శిరునందరి గెలిచిన గెలుపు ।
యిరవగు శ్రీవేంకటేశ నీమహిమలు ।
సరవితో బురాణ జాలములాయె ॥ ౨౭

రామక్రియ.

పల్లవి

శరణు శరణునీకు సర్వేశ్వరా ।
నీశరణాగతెదిక్కు సామజవరదా ॥

(చరణము)

వేయిశిరసులతోడి విశ్వరూపమా ।
బయటనే పరంజ్యోతిపరబ్రహ్మమా ।
మ్రోయుచున్న వేదముల మోహనాంగమా ।
చేయిచేత అనంతపు శ్రీమూర్తి ॥
ముగ్గురువేలుపులకు మూలకందమా ।
యోగిమునుల ఋషుల ఓంకారమా ।
పగటుదేవతలకు ప్రాణబంధుఁడా ।
జగమెల్లగన్నులై న సాకారమా ॥
వెలయుసచ్చిదానంద వినోదమా ।
అలరుపంచవింశతి త్మాత్మతత్వమా ।
కలిగిన దాసులకు కరుణానిధి ।
చెలగివరములిచ్చే శ్రీవేంకటేశుండా ॥

సామంతం.

పల్లవి

వున్నతోన్నతుండు వుడయవరు ।
యెన్ననంతుండె యాయుడయవరు ॥

(చరణము)

సర్వలోకముల శాస్త్రరహస్యము ।
లుర్వింబొడమె నీయుడయవరు ।
పూర్వపువేదాంత పుణ్యశాస్త్రములు ।
నిర్వహించెనన్నిట నుడయవరు ॥

వెక్కసపు శ్రీవిష్ణు భక్తియే ।
వొక్కరూపమే వుడయవరు ।
చక్కనై న సుజ్ఞానమున కిరవై ।
వుక్కుమీరె నిదె వుడయవరు ॥

కదిసి మోక్షసాకారము దానై ।
వుదుటున నిలిచె నీయుడయవరు ।
యిదిగో శ్రీవేంకటేశ్వరుయీడై ।
పొదలుచునున్నాడు భువినుడయవరు ॥ ౨౯

బాళి.

పల్లవి

మ్రొక్కేటి గోపాంగనల మోహనాకారము ।
చిక్కని నవ్వులునవ్వి శ్రీవేంకటేశ్వరుండు ॥

(చరణము)

సత్యభామవురము పై చల్లనికస్తూరిపూత ।
తత్తరించె రుక్మిణిచే తామరపూవు ।
హత్తిన భూకాంతకు యంగపుపయ్యదకొంగు ।
చిత్తగించరమ్మ వీడె శ్రీవేంకటేశుండు ॥

పంతపు పదారువేల బంగారు వుంగరము ।
బంతినే కుబ్జగట్టినపశిండితాళి ।
వింతగా రాధాదేవి వేసిన కలువదండ ।
చెంతలను వీడెయమ్మ శ్రీవేంకటేశుండు ॥

ఆసల తులశిదేవి యజుచేతిలో యద్దము !
భాసురపు యీళాదేవి పట్టుంగొమ్మ ।
శ్రీసతియెక్కినయట్టి సింహాసనపుగద్దె ।
సేసవెట్టించుకున్నాడు శ్రీవేంకటేశుండు ॥ ౩౦

రామక్రియ.

పల్లవి

యెట్టురక్షించేవొకాని యిందిరారమణ నన్ను ।
దట్టపు నీదాసానుదాసుండ నేను ॥

(చరణము)

గాటపు వైరాగ్యము కందువ సుజ్ఞానము ।
మాటలలోననెకాని మతినుండదు ।
నీటున నహంకారపు నీరసగుణములు ।
మాటునందిరుగు దుర్మార్గుండనేను ॥
నవనవవిధముల నానాపుణ్యములు ।
చెవులవినుటేకాక చేయుటలేదు ।
భవజలధులలోన పడిపొరలిమునింగి ।
చవిమరిగిన నిత్యచపలుండనేను ॥
శ్రీవేంకటేశ్వర నీసేవకుండననేటి ।
భావమొక్కటొకాని భక్తియొకటుగ ।
యేవిధులఁబడలేక యిటునీకెశరణని ।
దేవులతో విజ్ఞవీగెడి గర్వుడను ॥

వరాళి.

పల్లవి.

వైకుంఠపతి నిన్ను వడిగానవలెగాక ।
పైకొని తద్విష్ణోః పరమైయుండగను ॥

(చరణము)

కాయమేల బడలె నీకడుపునించుకొరకు ।
ఆయురన్నం ప్రాయశ్చితి యనంగాను ।
ప్రాయమేల తమకించి పడతులకొరకుగా ।
చేయుట ఋణానుబంధ పశుపత్ని యనగా ॥

దేవనీదాస్యములేని దేవసంభాషణయెల్ల ।
భావించి నీకుమ్రొక్కనిఫలమునొల్ల ।
ఆవల నీవారగించని యమృతపానమునొల్ల ।
శ్రీవిభుండ నీవులేనిచింత నేనొల్ల ॥

అంది నీసేవసేయని యగ్రజన్మమైననొల్ల ।
పొంది నీకొప్పనగాని భోగమునొల్ల ।
యిందునె శ్రీవేంకటేశ యేలితివిమమ్మునిట్టె ।
అందితి జీవన్ముక్తియీవలేమినొల్ల ॥ ౩౩౮

మలహరి.

పల్లవి

మునుకొనిపయిండికి ముద్ర వాశిగతి ।
పనివడి యివి యేర్పరచంగవలెను ॥

(చరణము)

నానాత్మ్మలతో నారాయణుండె ।
హీనాధికములు యిందేవి ।
జ్ఞానాధికులెంచగ నిందధికము ।
యీనిజమొకటి యెఱుగంగవలెను ॥

అన్నిచోటులును యచ్యుతపదమె ।
యెన్నగ విశేషమిందేది ।
సన్నిధిగలయ పర్వతారమిది ।
వున్నతిఘనమని వుండంగవలెను ॥

పలుకులెల్ల శ్రీపతినామములే ।
యిలంగారనియెడి దిందేది ।
యెలమితో శ్రీవేంకటేశ్వరునుతియె ।
తలంపున ఘనమని తడవంగవలెను ॥ ౩౩౯

మాళవిగౌళ.

పల్లవి

యిదియొక్కటి వివేకులకు యెంచిచూచిన తెలియగలదు।
అదన నిన్నంటిన వారల నీయతలంజేతువుగాన ॥

(చరణము)

బ్రహ్మాది దివిజులకంటె నీభక్తుండధికుండని జాటునగాదా ।
బ్రహ్మలోకమునకంటె పొడవున పట్టముగట్టితి ధృవునకు ।
బ్రాహ్మనికంటెను నీదాసపరికరమే ఘనమనుటిదిగాదా ।
బ్రాహ్మణుండగు దుర్వాసుండంబరీషుపాదములకు బ్రొక్కంగజేసితివి ॥
కర్మమార్గములనుండె ఋషులకు కడుయోగ్యుండు నీదాసుండనుచు ।
నమ్మలి ముందరిబ్రహ్మపట్టమిడి హనుమంతునికికట్టితివి ।
ధర్మములోపల నెక్కుడు వైష్ణవధర్మమధికమని తెలుపుటగాదా ।
మర్మపురాక్షసుండగు నా బలికిని మహింజడని భోగములిచ్చితివి ॥
నఖిలవేదములకంటె నెక్కుడు నీదాసునిమాటే యనుచు ।
శిఖరప్రతిష్ఠగా ప్రహ్లాదునిచేచేతనేపొడచూపితివి ।
సుఖులలో నీదాసుండేసుఖియనుచు శుకునకు మోక్షంబొసగితివి ।
మఖమూర్తి శ్రీవేంకటేశ్వరుండ మాపాలిటనే దక్కితివి ॥ ౭౪౦

కన్నడగౌళ.

పల్లవి

అప్పటప్పటివేళల నన్నియువివేకించి ।
తప్పకుండాదైవమునే తలంచవోయిజీవుండా ॥

(చరణము)

తక్కినయూహారము తరువాతనేనిద్ర ।
వచ్చుసురతాంతమున వైరాగ్యము ।
గచ్చుల కర్మాంతమునఁ గానవచ్చు నలుపెల్ల ।
మెచ్చులసత్యము కొనమించి వుండుధర్మము ॥

పసిడివెచ్చించునాడే పట్టునులోభములెల్ల ।
ముసలితనాన వచ్చువిసుగెల్లను ।
వెససంసారపువేళనె యాసలుపుట్టు ।
పొసంగి యిట్టె జ్ఞానముపొంతనుండు సుఖము ॥
కోపముదీరినమీదకూడ వచ్చుశాంతము ।
చేపట్టి భక్తిగలిగిజేరుమోక్షము ।
యేప్రొద్దు శ్రీవేంకటేశు నెడయకశరణంటె ।
కాపాడి యతండె యిచ్చుఘనబ్రహ్మానందము ॥ ౨౪౧

బాళి.

పల్లవి

కిందుపడి క్రొక్కకుమీ కేశవా ।
కెందమ్మిరేకుంగన్నుల కేశవా ॥

(చరణము)

కీలుబొమ్మవింతలోనే కేశవా రతి ।
కేళికెమాయాడకేకా కేశవా ।
గేలిసేసేవేలమమ్మి కేశవా నీ ।
కీలు నాచేతనున్నది కేశవా ॥
గెరనుదాటవోయి కేశవా మాకుం ।
గెరలించేపు వలపు కేశవా ।
గిరికుచములివిగో కేశవా నీకు ।
గిరవుపెట్టుకుందాన, కేశవా ॥
కిలకిలనవ్వనేల కేశవా నీకు ।
కేల నీవారమామేము కేశవా ।
గిలిగించికూడితివి కేశవా నాతో ।
గెలిసేను శ్రీవేంకట కేశవా ॥ ౨౪౨

శంకరాభరణం.

పల్లవి

తలంచిచూడ పరతత్వంబితండు ।
వలసినవారికి వరదుండితండు ॥

(చరణము)

సిరికిమగం డమృతసింధువునకు నల్లుండు ।
సరుసపార్వతికి సయిదోడు ।
గరిమెలబ్రహ్మకుఁ గన్నతండ్రియితండు ।
పరగి శివునకు బావయితండు ॥

అల దేవేంద్రుని యనుజుండితండు ।
మలసిచంద్రుని మరందితండు ।
కులమున నడితికి కొడుకునితండు ।
తలంప సురాసురల తాతయునితండు ॥

ప్రాణులకెల్ల బంధుండితండు ।
వాణికి మామగు వావియితడు ।
జాణ శ్రీవేంకటాచల రమణుండితండు ।
మాణిక్యపుమన్నశమన్నశుండితండు ॥

బౌళి.

పల్లవి

నందేహం జగద్వల్లభందుర్లభం ।
మందరధరం గురుం మాధవం భూదవం ॥

(చరణము)

నరహరిం మురహరం నారాయణం పరం ।
హరి మచ్యుతం ఘనవిహంగవాహం ।

తలపేల చిక్కువడి ధనముకొరకుగాను ।
అలమిప్రాప్తవ్యమర్థమనంగాను ।
వెలసియాతుమ్మ యేల వెఱచె దోషములకై ।
మలసి నిదోషము సమంబ్రహ్మమనగా ॥
ధరనిన్ని సుద్దులేల దరిచేర్చుఁ గూడువెట్ట ।
నిరతి శ్రీవేంకటేశ నీవుండగా ।
శరణంటినే నిట్టిజన్మములెల్ల జింతించ ।
హరినీనామము భవహరమైయుండగను ॥ ౩౨

గుండక్రియ.

పల్లవి

నన్ను నిన్ను నెంచుకో వోనారాయణా ।
అన్నియు నీచేతివే అదిగోనారాయణా ॥

(చరణము)

నామన సెఱుంగవా నారాయణానేడు ।
నాములాయె వయసులు నారాయణా ।
నామధారికపుత్రమొక్కఁ నారాయణా ।
ఆముకొనె నీప్రియములందునే నారాయణా ॥

నగుతా నేనంటి నింతె నారాయణాయిదే ।
నగరెఱుంగినపని నారాయణా ।
నగపులు మాకుజాలు నారాయణా ।
అగడుసేయకుమింక నెప్పుడు నారాయణా ॥

ననలు నీవినయాలు నారాయణా మంచి ।
ననుపంటిమిదిగో నారాయణా ।
ఘనుండ శ్రీవేంకటాద్రిం గలసితివిట్టినన్ను ।
అనుమానమెల్ల బాసెనందునే నారాయణ ॥ ౩౩

బౌళి ॥

పల్లవి

వుండెలోకికము వుండెవైదికము ।
రెండొడలం కాంచ నుండు నాపాదములు ॥

(చరణము)

తెగిమోక్షమార్గము తెరువై నదేహిక ।
మగిడిలోకము చింతమరియేల ।
సగమువిత్తులకును సగముపాకమునకు ।
తగునావొక్కటె కాయతరిగిపెట్టినను ॥
నలువంక దైవము నమ్మినయట్టివారికి ।
మలయ మనుష్య బుద్ధిమరియేల ।
తులదూగ నొసలు బత్తుండు నోరు దొండెలు ।
మెలంగిన యట్లైతె మెచ్చునాదేవుండు ॥
తక్కక శ్రీవేంకటేశు దాసానుదాసుండైతె ।
మక్కువ నవుం గాములు మటియేల ।
దిక్కుల యేనుగునెక్కి దిడ్డిదూరంబోతేను ।
వెక్కసమాంగాక యిదివిన సంగతియూనా ॥ ౨౩౮

గుజ్జరి.

పల్లవి

నాకొరకే గ్రీడించెనో నగి యీలోకము హరి ।
లాకలై మెటుచూచినా లంషటాలిట్లున్నవి ॥

(చరణము)

తీరనిమాయ నావొకదేహసంబంధానకేకా ।
ఘోరంగూటపు సంసారమొగింజేసేను ।
ధారుణిలో నాయొక్కతగు బ్రదుకునకేకా ।
యీరీతి సీమలో యింద్లయొక్కడ చూచినను ॥

బంతినె నాకు నానాటి పట్టెడు గూటికే కా ।
వంతగృషి గోరకు వాణిజ్యాదులు ।
వంతులునూ రేండ్లుండే వట్టియాసలకునేకా ।
పంతపుబ్రంహాండము బరంగుకొనేది ॥

కొంచెపు దేవరకును కొండంతప త్తిరివలె ।
ముంచుకొనివున్నదిదేమో ఛీ గర్వము ।
అంచల శ్రీవేంకటేశుండన్నిటి కొక్కటేకీలు ।
యెంచి నీశరణనంగా నీతఁడే మన్నించెను ॥ 3౫౫

శ్రీరాగం.

పల్లవి

చిత్తగించుమామాటలు శ్రీనరసింహా ।
చిత్తజ జనకవో శ్రీనరసింహా ॥

(చరణము)

చెలరేగియున్నాడవు శ్రీనరసింహా నీకు ।
చెలులెల్లా బ్రమొక్కేరు శ్రీనరసింహా ।
శెలవులనవ్వోరిక్టె శ్రీనరసింహానీకె ।
శెలవుమావలపు శ్రీనారసింహా ॥

చిందిన చెమటలు శ్రీనరసింహా సిన్నుం ।
జెందినది కడుజాణ శ్రీనరసింహా ।
చెందమ్మిరేకుగోళ్లు శ్రీనరసింహా నీపై ।
చిందులెల్లబాడేము శ్రీనారసింహా ॥

సిరినేరగొంగిట శ్రీనరసింహా మంచి ।
సిరుల యహోబల శ్రీనరసింహా ।
శిరసెత్తు శ్రీవేంకట శ్రీనారసింహా నీ ।
చెరబడినవారము శ్రీనారసింహా ॥ 3౫౬

సామంతం.

పల్లవి

యిందెకలిగెనీకు నిన్ని భోగాలు ।
అందముగా జిత్తగించుమా భళేశ్వరా ॥

(చరణము)

భవనాశియేర నేటిపడతి యూలునీకు ।
యీవల నెదురుగొండలివె చన్నులు ।
జవళినీవెకొంగిలి సరినుండెపెద్దగుహా ।
యవధరించ గదయ్య అవుభళేశ్వరా ॥
నీడదిరుగనిమేరువు నెలంతకంబుకంఠము ।
ఆడనె నిచ్చవానలు ఆపె చమట ।
వాడనియట్టిశృంగారవనము యీజవ్వనము ।
ఆడుకో నీకుంజెల్లె అవుభళేశ్వరా ॥
పున్నతియిందిరపొందు మోగానందమునీకు ।
కన్నులకాపేచిత్తము గద్దెరాయి ।
తిన్ననిమోవినీకు తేనెలయూరగింపు ।
అన్నిట శ్రీవేంకటాద్రియవుభళేశ్వరా ॥ 312

గౌళ.

పల్లవి

నీదాసులపంచ నీడనుండి తేజాలు ।
ఆదినారాయణ నాకునదియెపో వ్రతము ॥

(చరణము)

హరినిన్ను బొసినట్టి యమరేంద్రలోకమెల్ల ।
గరిమ నీవుగూడ నీకర్మమునొల్ల ।
పరగ నీనుతిలేని పలుచదువులునొల్ల ।
సరి నీకథవినని సభచొరనొల్ల ॥

పురుషో త్తమం పరం పుండరీ కేక్షణం ।
కరుణాభరణం కలయామిశరణం ॥

నంద నిజనందనం నందక గదాధరం ।
యిందిరానాథ మరవిందనాభం ।
యిందురవిలోచనం హితదాసవదం ము ।
కుందం యదుకులం గోపగోవిందం ॥

రామనామం యజ్ఞరక్షణం లక్షణం ।
వామనం కామితం వాసుదేవం ।
శ్రీమదావాసినం శ్రీవేంకటేశ్వరం ।
శ్యామలం కోమలం శాంతమూర్తిం ॥ ౨౨౨

ఆహిరి.

పల్లవి

మాయింటికిరావోయి మాధవా ।
మాయలెల్ల గంటివిదే మాధవా ॥

(చరణము)

మచ్చుచల్లేవు వలపు మాధవా ।
మచ్చికలెల్ల జేసితి మాధవా ।
మచ్చెమునీపై నిదె మాధవాయింక ।
మచ్చరపు చూపులేల మాధవా ॥

మటుగేల యింకనీకు మాధవా ।
మటినాకుదక్కితివి మాధవా ।
మటచేవా నీచేతలు మాధవామాతో ।
మటచువుంటే మనేపు మాధవా ॥

మట్టులేని శ్రీవేంకటమాధవా కట్టు ।
మట్టుతో మమ్మ్మంగూడితి మాధవా ।

మట్టెపు మాకాళ్లుపట్టి మాధవా మా ।
మట్టెలియ్యంగదవోయి మాధవా ॥ ౨౪॥

గౌళ.

పల్లవి

లేరా దేవతలు లేరా లావరులు ।
ఆరీతి నాడెందువోయి రధికులేకలితె ॥

(చరణము)

మొదలసృష్టికినెల్ల మూలమైనబ్రహ్మదేవుని ।
యడె నాభింబొడమించె నచ్యుతుండె ।
తుదంబళయమునందు దొంతులుగా జగములు ।
వుదరమునందు నించె నొక్కండె నిలిచి ॥

మోనలేక దేవతలు మునుగంగ మందరము ।
త్రోవమోచి తెచ్చినట్టి దోరవిష్ణువే ।
వేవేగ జలధిలోన వేశితే క్రుంగినకొండ ।
అవల వీపుననెత్తె నాది కూర్మమితండె ॥

తనబంటు శేషుని తలితాడుగావించి ।
కొన నాధారమైనిలిచె గోవిందుడే ।
దనుజులు దేవతలు తచ్చితచ్చియలశితే ।
వెనకనంతయుఁ దెచ్చె విశ్వరూపుండితండె ॥

కాలకూటమునకీశుం గంధము గాజేశిమింగి ।
చాలి నీలవర్ణుండాయె శశివర్ణుండే ।
కాలకంఠుండాయెను శంకరుండు పాత్రయినవంక ।
పోలింప ఋగ్వేదమిడె పొగడొనీతనిని ।

అమరంగ తనయిచ్చ నమృతముపంచి పెట్టె ।
నమరులకెల్ల నారాయణుండితండె ।

నెమకి తాననువై న నిర్మలకౌస్తుభము ।
కమలముపై లక్ష్మ్యగై కొనె నీసునుండె ॥

మూలమని నుడివితే మోచివచ్చికరింగాచె ।
కోలుముండ్రై యిందరిలో గోవిందుండె ।
తూలినశ్రుతులు దెచ్చి తుంగినభూమియెత్తె ।
అలరి భస్మాసురుని నడంచెనీదేవుండె ॥

యిందుమౌళిపై నేశి యింద్రియములంగట్టిన ।
కందర్పజనకుండై న కమలాక్షుండె ।
కందువ పాదతీర్థపుగంగ హరిశిరమెక్కె ।
యెందును దైవమితండె యిందిరానాథుండు ॥

మాయలెల్ల నితనివే మహిలో సంకల్పనుఁ ।
యేమెడ శ్రీనిష్ణురాజ్ఞ యీతనిదె ।
తోయరానిచక్రముచే దుర్వాసువారంగను ।
దాయిదండ్రై బ్రతికించె తనబంటుచేత ॥

సంది నన్నిమతములు సన్యాసులకు గతియై ।
అందరినోళ్లకు నారాయణనామమె ।
ముందు సంధ్యాజపముల మూలపు టాచమనము ।
లందులకితని కేశవాదినామములె ॥

వాదులన దైవం కేశవాత్పరమని తొల్లి ।
వేదవ్యాసులనిన విభుండీ హరి ।
సోదించి వశిష్ఠుండును శుకనారదాదులు ।
ప్రోడితోడ దాసుల్రై పురుషోత్తమునికె ॥

బాణాసురుని నటకి భంగపడంగా విడిచె ।
వేణునాదప్రియుండై న విఠలుండె ।
బాణమై త్రిపురములు భస్మీకరముచేసె ।
ప్రాణులరక్షించె నీ పరమాత్ముండె ॥

ఆపదలందినవేళ యసురబాధలుమాన్ప ।
చేపట్టి లోకముగాచె శ్రీపతియె ।
పైపై నింద్రాదులకు పారిజాతాది శిరులు ।
పైపుగాగాయించిన వరదుండు నితండె ॥

భూమియాతని సతియ బుధులితనిపరుపు ।
సోమ సూర్యాదులితని చూపుంగన్నులు ।
వేమరునూర్పులేగాలి విష్ణుపదమాకాశము ।
పాములై నహరి నీవాసుదేవుండే ॥

హారునింబూజించవలెనంచె నర్జునునకు ।
సిరులంబొదముగాచె శ్రీకృష్ణుండె ।
అరిది మార్కండేయుండతని మహిమచూచి ।
పరదై వమితండని పాటించికొలిచె ॥

ధృవపట్టమితండిచ్చె దొరకొని శరణంచె ।
వివరింపనిదిగో శ్రీవేంకటేశుండె ।
యీవలనితనింజెప్ప నెవ్వరివశము లింక ।
భువింబొర్వతి హరినిం బొగడేటినాడు ॥ ౨౯౬

లలిత.

పల్లవి

ఆసలు చెఱచకువిూ యచ్యుత ।
ఆసుద్దులె యీసుద్దులు అచ్యుతా ॥

(చరణము)

అలవాటె తొల్లినీకు నచ్యుతా ।
అలుగము ఇంకనీతో నచ్యుతా ।
అలయకుమింకనీవు అచ్యుతా నిన్ను ।
నలమిపట్టెంగాని యచ్యుతా ॥

ఆలసించంబనిలేదు అచ్యుతా ।
ఆలిమగని సంధి నచ్యుతా ।
ఔ లేనివిట్టే యచ్యుతా ।
ఆలించిమిమ్మేలితివి అచ్యుతా ॥

ఆశముగించకుమింక నచ్యుతా ।
అసురుసురై చిక్కితిమచ్యుతా ।
అసలు చెమటంగూడి యచ్యుతారతి ।
యసుదా శ్రీవేంకటాద్రి యచ్యుతా ॥ ౨౮౭

వరాళి.

పల్లవి

చతురుండవన్నిటను జనార్ధనా మమ్ము ।
సతతముగా నేలితివి జనార్ధనా ॥

(చరణము)

సమమోహాలుమనవి జనార్ధనాయిట్టె ।
జమళినున్నారమిడె జనార్ధనా ।
సమకూడెగాలెన్న జనార్ధనా నీ ।
సముఖమెవ్వరికబ్బు జనార్ధనా ॥

చవులాయెసరసాలు జనార్ధనా పెండ్లి ।
చవికెలోమనకు జనార్ధనా ।
సవరనివాడవు జనార్ధనా మరి ।
సవతులేరు నీకు జనార్ధనా ॥

సంకెదీరంగూడితివి జనార్ధనా నీకు ।
చంకలెత్తిమ్రొక్కేను జనార్ధనా ।
జంకించకు శ్రీవేంకట జనార్ధనా ।
శంఖుజక్రములచేతి జనార్ధనా ॥ ౨౮౮

దేసాళం.

పల్లవి

కొల్లవలపులచల్లె గోవిందరాజనిన్ను ।
గొల్లెతలునవ్వేరు గోవిందరాజ ॥

(చరణము)

గొప్పలుమాచన్నులివి గోవిందరాజ నిన్ను ।
కుప్పెలవలె నొత్తిని గోవిందరాజ ।
కుప్పించిబిగించకువో గోవిందరాజ మేనం ।
కుప్పళించిపెంచేమడ గోవిందరాజ ॥

కొనగోరిసతులము గోవిందరాజ నై ।
కొనిపాదాలుచాచేవు గోవిందరాజ ।
కొసరుమాటలేలోయి గోవిందరాజ నీతో ।
గుదిసెమానేమింక గోవిందరాజ ॥

కోడెమనసువారము గోవిందరాజ మాపై ।
గూడలం జల్లేవు సిగ్గు గోవిందరాజ ।
కూడితి శ్రీవేంకటాద్రి గోవిందరాజ యట్టె ।
కోడిగూసె తెల్లవారె గోవిందరాజ ॥ 3రర.

శ్రీరాగం.

పల్లవి

వట్టివలపుచల్లకు విష్ణుమూరితినాతో ।
వెట్టిదిరమాటాడు విష్ణుమూరితి ॥

(చరణము)

వినయమునేనేవు విష్ణుమూరితినీవు ।
వెనకటివాడవేకా విష్ణుమూరితి ।
వినవయ్యమామాట విష్ణుమూరితిమమ్మ ।
వెనుకొనిపట్టకుమా విష్ణుమూరితి ॥

వెరవుగలవాడవు విష్ణుమూరితి నేడు ।
వెర గైతి నిన్నుంజూచి విష్ణుమూరితి ।
విరివాయె నీమాయలు విష్ణుమూరితి నాకు ।
విరులిచ్చెవప్పటికి విష్ణుమూరితి ॥

వెలసెనీచింతలెల్ల విష్ణుమూరితి మా ।
వెలుపలలోన నీవె విష్ణుమూరితి ।
వెలలేని శ్రీవేంకట విష్ణుమూరితి కూడి ।
విలసిల్లితివి నాతో విష్ణుమూరితి ॥ ౩౫౦

రామక్రియ.

పల్లవి

మానరానిచుట్టమవు మధుసూదనా నీ ।
మాననిజుమీ నేను మధుసూదనా ॥

(చరణము)

మజవకుమి మాపొందు మధుసూదనాయిక ।
మజగులేని మనకు మధుసూదనా ।
మతియేమిచెప్పేవు మధుసూదనా యే ।
మజికమమ్మేలుమీ మధుసూదనా ॥

మడిచియాకిచ్చేనింద మధుసూదనా మేన ।
మడుగులాయెచెమట మధుసూదనా ।
మడిదోసకులుగావు మధుసూదనా నాకు ।
మడుకపన్నయమేలు మధుసూదనా ॥

మంచెమేళమాయెరతి మధుసూదనా గొల్ల ।
మందలెల్ల నీసుద్దులే మధుసూదనా ।
మందుచల్లికూడితివి మధుసూదనా మా।
మందిరము శ్రీవేంకట మధుసూదనా ॥ ౩౫౧

ముఖారి.

పల్లవి

వేగిరించగంతేశి త్రివిక్రమ ।
వేగుంజుక్కరాని త్రివిక్రమ ॥

(చరణము)

వేసరించంజుమ్మి త్రివిక్రమ నిన్ను ।
వీసమంతపనికి త్రివిక్రమ ।
వేసెపుపూవులను త్రివిక్రమా మేని ।
వేసురుంజెమటల త్రివిక్రమ ॥

వెన్నెలలోనవ్వకు త్రివిక్రమా కన్న ।
విన్నవారేమందురో త్రివిక్రమా ।
విన్నాణపుచేతల త్రివిక్రమా ।
వెన్నగారెనీమోవి త్రివిక్రమా ॥

వెడజారెం దురుము త్రివిక్రమా ననున్ ।
విడిదిలోగూడితి త్రివిక్రమా ।
విడువశ్రీవేంకట త్రివిక్రమా నీ ।
విడుముడిమెచ్చితి త్రివిక్రమా ॥ ౫౫౭

పాడి.

పల్లవి

వద్దువద్దుసటలింక వామనా నీ ।
వద్దనేవున్నారమిదె వామనా ॥

(చరణము)

వరుసలువెదకేవు వామనా నీవు ।
వరుండవిందరికేని వామనా ।
వరవాతవలపించి వామనా దే ।
వరవలెనున్నాడవు వామనా ।

వనముకోగిలివై తి వామనా నీకు ।
వనితలుభ్రాంతే వామనా ।
వనరెరుగొల్లెతలు వామనా కా ।
వనువేళచూచుకొమ్మా వామనా ॥

వాడవారుమ్రొక్కేరు వామనా నీకు ।
వాడుదేర కెమ్మోవి వామనా ।
వాడికె శ్రీవేంకటాద్రివామనా ।
వాడేచెలమవునీవు వామనా ॥ అగె

శ్రీరాగం.

పల్లవి

చెప్పరానిమహిమలశ్రీధరా నీవు ।
చెప్పినట్టుచేసేము శ్రీధరా ॥

(చరణము)

చేరడేసినకన్నుల శ్రీధరా సి ।
జరలమేనుచూచితి శ్రీధరా ।
చేకువ సంతోషమబ్బె శ్రీధరా ।
చికుమూరాడిందమి శ్రీధరా ॥

చెల్లునన్నియును నీకు శ్రీధరా నీ ।
చిల్లరసతులువారె శ్రీధరా ।
చెల్లెంబో ఆసుద్దివిని శ్రీధరా నాకు ।
చిల్లులాయె వీనులెల్ల శ్రీధరా ॥

సేవలుసేసేమునీకు శ్రీధరా మమ్మం ।
జేరదేరంగూడితివి శ్రీధరా ।
చెవులకురావోయి శ్రీధరా ।
శ్రీవేంకటాద్రిమీది శ్రీధరా ॥ అగె

సామంతం.

పల్లవి.

యుద్ధరమునిద్ధర మె హృషికేశా ।
యిట్టె సనకానవచ్చె హృషికేశా ॥

(చరణము)

యేటికోయిమాతో హృషికేశ ।
యీటువెట్టేవుసతుల హృషికేశ ।
యీటూరదు మాపొందు హృషికేశ నీపై ।
యెంటదియ్యమింకమేము హృషికేశ ॥

ఇచ్చకురాలనునేను హృషికేశ నిన్ను ।
మెచ్చుకుందులాడంబొలహృషికేశ ।
ఇచ్చితివింతచనవు హృషికేశ నీకు ।
నెచ్చరించె మరవకు హృషికేశ ॥

యేలనీకుమరుంగులు హృషికేశ నన్ను ।
నీలాగునఁగూడితివి హృషికేశ ।
యేలితి శ్రీవేంకటాద్రిహృషికేశ ।
యీలీలనేవుండుమీ హృషికేశ ॥ ౩౫౫

శంకరాభరణం,

పల్లవి

బంచుగుండవన్నిటను పద్మనాభ వట్టి ।
బండెలుగట్టకుమమ్మ పద్మనాభ ॥

(చరణము)

పట్టినచలపాదివి పద్మనాభమమ్మ ।
బట్టబయలండించేవు పద్మనాభ ।
పట్టితి బలిమిననున్నం బద్మనాభ ।
యింక బట్టముగట్టుకొనేవు పద్మనాభ ॥

పాటలుపాడేవు యీడ పద్మనాభ ఆ ।
పాటివారమా విన పద్మనాభ ।
పాటిగంపనీళ్లునించేవు పద్మనాభ బండి ।
బాటలాయె నీగుట్టు పద్మనాభ ॥

పలికినట్టయాయె పద్మనాభ ।
బలవంతుండవునీవు పద్మనాభ ।
పలుమారుంగూడితివి పద్మనాభ యిదె ॥
ఫలమా శ్రీవేంకట పద్మనాభ ॥ ౨౫౬

భైరవి.

పల్లవి

తప్పనిబొంకనీయట్టిదామోదర నాకు ।
దప్పిదేర మోవియ్యనో దామోదరా ॥

(చరణము)

తరితీపుమాటలెల్ల దామోదరా నీకు ।
తరుణులునేరిపేరా దామోదరా ।
దరిచేరశంఖునీచే దామోదరా నీవు ।
తరగరివెతగు దామోదరా ॥

తగులు విరిపండెల దామోదరా నీ ।
తగవులేలచెప్పేవు దామోదరా ।
దగదొట్టిపలికేవు దామోదరా వెను ।
తగిలితివిందాక దామోదరా ॥

తలయెత్తుమాముందర దామోదరా నీ ।
తళుకుమోవిచూపె దామోదరా ।
తలకొనికూడితివి దామోదరా యింక ।
తలంగకుశ్రీవేంకట దామోదరా ॥ ౨౫౭

గౌళ.

పల్లవి

వాడికలాయె నీపొందువాసుదేవుండా ।
వాడుదేరెం గెమ్మోవి వాసుదేవుండా ॥

(చరణము)

వాలుచూపులుమావి వాసుదేవుండా మమ్మ్మ ।
వాలాయించితివినీవు వాసుదేవుండా ।
వాలారుగొళనొత్తకు వాసుదేవుండా నీకు ।
వైళమే సవ్వివచ్చును వాసుదేవుండా ॥
వలనెల్లమాసొమ్మ్మ వాసుదేవుండా యింత ।
వలెనా మాతోడిరట్టు వాసుదేవుండా ।
వలుములుచన్నులంట వాసుదేవుండా వట్టి ।
వళుకులంబెట్టకుమి వాసుదేవుండా ॥
వడదీరె శ్రీవేంకటవాసుదేవుండా యేల ।
వడిసేవు తరితీపు వాసుదేవుండా ।
వడిగొనంగూడితివి వాసుదేవుండా మన ।
వడువెవ్వరికి గద్దు వాసుదేవుండా ॥

సాళంగనాట.

పల్లవి

పంతముదప్పదునీకు ప్రద్యుమ్నావొక్క ।
బంతింగూడేవుసతుల ప్రద్యుమ్నా ॥

(చరణము)

బలబలందెల్లవారె ప్రద్యుమ్నా యింక ।
బలిమిసేయవచ్చేవు ప్రద్యుమ్నా ।
పలచనాయెశిగ్గులు ప్రద్యుమ్నా నీ ।
పలుసోకులవలెనె ప్రద్యుమ్నా ॥

పచ్చలాయకట్టెవు ప్రద్యుమ్నా ।
బచ్చెనప్రియాలుచూపి ప్రద్యుమ్నా ।
బచ్చుచేరలసటల ప్రద్యుమ్నా నీ ।
పచ్చడమంటించేవు ప్రద్యుమ్నా ॥

పదరకుమింకనీవు ప్రద్యుమ్నా మా ।
బ్రదుకునీచేతిదే ప్రద్యుమ్నా ।
పదనై శ్రీవేంకటాద్రి పద్యుమ్నా నన్ను ।
బదిమారులుగూడితి ప్రద్యుమ్నా ॥ ౨౫

నాట.

పల్లవి

అంతాసీకులోనె అనిరుద్ధా మన ।
యంతరంగమొక్కటాయె ననిరుద్ధా ॥

(చరణము)

అడ్డమాడబొలముసీకనిరుద్ధా ।
అడ్డేడమీనాడు బోడియనిరుద్ధా ।
అడ్డువెట్టనింకనేల యనిరుద్ధా ।
అడ్డింకలెంచకుమీ యనిరుద్ధా ॥

అప్పటివేడుకొనేవా అనిరుద్ధ నీకు ।
నప్పణనేనిచ్చెనా యనిరుద్ధా ।
అప్పుడేవిన్నవించనా అనిరుద్ధవొద్ద ।
నప్పసమైవున్నదాన ననిరుద్ధా ॥

ఆయమొగుగదువోయి అనిరుద్ధా ।
ఆయెడనుండివచ్చితి వనిరుద్ధా ।
ఆయితమైకూడితివి అనిరుద్ధా ।
ఆయనాయె శ్రీవేంకట యనిరుద్ధా ॥ ౨౬౦

బంగాళం.

పల్లవి

పోకుపోకుమంతనీవు పురుషో త్తమా వట్టి ।
బూకలు మేమెఱుంగమా పురుషో త్తమా ॥

(చరణము)

పొలసులాడకునీవు పురుషో త్తమా నీ ।
పొలజాణతనాలు పురుషో త్తమా ।
పులుసువేశిని చెంతపురుషో త్తమా మేను ।
పులుగరసితిమింత పురుషో త్తమా ॥
పొడవాటిసటకాడ పురుషో త్తమా ।
పొడమె నీమోవినవ్వు పురుషో త్తమా ।
పుడిశెండెనీశిగ్గు పురుషో త్తమా ।
పొడిరాలిరతులలో పురుషో త్తమా ॥

పొద్దుపొద్దుకొ త్తలేల పురుషో త్తమా నీవు ।
బుద్దెఱింగినప్పుడయ్యె పురుషో త్తమా ।
అద్దుకొని శ్రీవేంకటాద్రి పురుషో త్తమా నీ ।
బొద్దువంటియుంగరము పురుషో త్తమా ॥ ౨౬౧

మాళవి.

పల్లవి

అలనాడె కంటివింటినథోక్షజా ।
అల్లుకొంటివి నీచెలులనథోక్షజా ॥

(చరణము)

అందునిందు నీయిరవథోక్షజా ।
అందాలుచెప్పవచ్చేవథోక్షజా ।
అందరునెఱుంగుదురు యథోక్షజా మాకు ।
నందుకొనిబాసిచ్చేవథోక్షజా ॥

అంగడిమ్రొక్కువారమా అధోక్షజా నీకె ।
యంగము యీనడవడి యధోక్షజా ।
అంగజముద్రలునీచే వధోక్షజా నీ ।
యంగనలుగాదనేరా యధోక్షజా ॥

అనరాదుగాక నిన్ను నధోక్షజా కడు ।
నను కాయంబ్రియములు అధోక్షజా ।
అనంగుశ్రీవేంకటాద్రి యధోక్షజా మమ్ము ।
ననిశముంగూడితివి యధోక్షజా ॥ ౩౬౧

భూపాళం.

పల్లవి

సిరసెత్తంగదవయ్య శ్రీనారసింహ నీ ।
సిరులెల్లనేనేకానా శ్రీనారసింహ ॥

(చరణము)

చెలులనంపితివేల శ్రీనారసింహ నాకు ।
చెలువపునవ్వువచ్చె శ్రీనారసింహ ।
చెలువపునిన్నుంజూచి శ్రీనారసింహ నీపై ।
చిలికితిమోహమెల్ల శ్రీనారసింహ ॥

చిత్తాన నిన్నుందలంచి శ్రీనారసింహ నే ।
చిత్తరుప్రతిమనై తి శ్రీనారసింహ ।
చిత్తవానచెమటల శ్రీనారసింహ యేల ।
చిత్తిగుణమునీకు శ్రీనారసింహ ॥

శ్రీసతినీతొడయెక్కె శ్రీనారసింహ నీవు ।
సేసవెట్టితివాపెపై శ్రీనారసింహ ।
చేసన్నశ్రీవేంకటాద్రి శ్రీనారసింహ యింత ।
సేసి నన్నుంగూడితివి శ్రీనారసింహ ॥ ౩౬౨

శంకరాభరణం.

పల్లవి

యేమిటంబోరాదు దేహికిందిరానాథుండే దిక్కు ।
ఆముకొని తన్ను శరణనుటే వుపాయము ॥

(చరణము)

అక్కై కోపగించనంటే నానాజ్ఞనడవదు ।
పట్టిశిక్షించెనంటే పాపముహింస ।
తొట్టియేమినొల్లనంటే తోయదుసంసారము ।
కట్టుకొంటేబంధము మోక్షమునకుదూరము ॥

వొకరిరక్షించఁబోతే నొకరికపకారము ।
సకలమువూనితే జన్మమువృథా ।
అకటదానమునేసేనంటే ధనములేదు ।
సుకరపుధనకాంక్ష సుజ్ఞానరహితము ॥

తనువుపోషించనంటే తగులునింద్రియములు ।
ఘనవిరక్తుండైతే లోకమువెచ్చదు ।
మనసుగెలిచెనంటే మమ్మకము శ్రీవేంకటేశుం ।
డొనర వివేకించక వుడుగదు మదము ॥ ౨౬౩

ఆహిరి.

పల్లవి

యెక్కడిజాలి యేటికి నీకు యెవ్వరివంక నేమింకగలదు ।
తక్కినవెల్ల దడవకమాని ధర్మ్మమెటెంగి బ్రదుకవోమనసా ।

(చరణము)

పుట్టినయపుడే తమకర్మ్మములు పొదుగకపోవు జీవులనెల్ల ।
నెట్టినవిధినిం గడచెనంటే నేపుగనంబడదు బ్రహ్మకునైన ।
అట్టిట్టనక హృదయములోని హరికేశరణుజొచ్చితినంటె ।

గట్టిగ నతండెదిక్కయి నిలిచి కావంగ గలండు వెఱవకుమనసా ।
సొంపున నీసంసారంబునకు జొచ్చినయపుడె తగిలెను తొడుసు ।
దింపంగరానిమోపులు సుమ్మా తీపులుదెచ్చేసంపదలెల్ల ।
రంపపుటాస దీనికిందోడు రాతిరింబగలు పెట్టనితరవు ।
యింపున గోవిందాయని నొదుగు యితఁడే దయ రక్షించును మనసా ।
కావలెనని తాఁగోరినయపుడే కప్పునుమాయ తోయఁగరాదు ।
కేవలమైన వుపమలచేత గెలువంగరాదు తెలియనిచిక్క ।
ఆవల నేమి దడవంగనేల యఖిలంబునకు నేలికైనా ।
శ్రీవేంకటేశుపాదములెపుడు సేవింపుచును చెలంగవో మనసా॥ ౩౬౪

లలిత.

పల్లవి

యేమనిచెప్పుట మాయజ్ఞానము యెటెంగి యెటెంగి తెలియంగలేము ।
శ్రీమాధవనీమఱుంగుజొచ్చితిమి చిత్తగించి దయజూడంగదె ॥

(చరణము)

నీవురక్షకుండవై భువి నుండఁగనె గడియించేదంకనేమి ।
జీవాంతరాత్ముండవై యుండుదువట చేకొనికావక మానేవా ।
వేవేలుగ బుట్టించంగ త్రవట వెలయించంగ నీభారముగదా ।
భావించనేరక వట్టిస్వతంత్రము పయిచేసుకొనుచుఁబరగేము ॥
పలుదెఱంగుల నీనామములుండగ పాపములకు వెఱవగనేల ।
బలిమి నీముద్రలు యింతటం జెల్లంగ పైకొనునాయింక నరకములు ।
తలంకకభయహస్తము నీవెత్తంగ దాసులకింకనెక్కడిభీతి ।
నిలుపంగనేరక మనసుచేబడి నేనిచ్చనిచ్చలునుంబొరలేము ।
అదె నీరూపము తిరువారాధనయైయుండంగ వెదకంగనేల ।
పదిలపుటాచార్యుండు గలుగంగ నిహపరముల త్రోవడుగంగనేల ।
వుదుటున వరములు శ్రీవేంకటేశుం డొసగంగ నే కోరంగనేల ।
తుదమొదలెంచక యిన్నాళ్లునేమటి దొరకొని
యింకనుతియించేము ॥ ౩౬౫

శుద్ధదేశి.

పల్లవి

అటుగాన యేమిసేసినా యధికులఁదూషింపంగజనదు ।
పటుగతివారలమాహాత్మ్యంబులు పరికింపంగ ననంతములు ॥

(చరణము)

ధరలో దువాసుండు గోపియైన తపమునకు భంగమనందగునా ;
పరాశరుండు మత్స్యగంధింగోరిన పాపమంటునాయాతనికి ।
అలవాయుజుఁడు బ్రహ్మపట్టమున కాసగించితే లావఘుమా ।
సరి జనకుండు రాజ్యంబుచేసితె సదతింబొందక తొలంగెనా ॥

అనలుండెప్పుడు సర్వభక్షకుండైతే నశుచిత్వముగలదా ।
దినకరుకిరణము హేయములంటిన దీప్తికినిగడమగునా ।
వొనర చంద్రునకు కళంకుగలిగిన నుడుగక శైత్యమూనెనా ।
ఘనుండగు శేషుండు విషధరుండైతే కడుబాండిత్యముఁదరగెనా ॥

అలప్రహ్లాదుండు రాక్షసేజన్మంబైనంతనె భక్తికింగొదువా ।
కులముగల హరిశ్చంద్రుండంత్యజునింగొలిచిన సత్యముకడమగునా ।
కలహాప్రియుండైన నారదునకుంగలిగిన సాత్వికమునం గొఱతా ।
యెలమిశ్రీవేంకటేశుండు తనదాసులయిండ్లనున్న

నధికుండెకాడా

భాళి.

పల్లవి

యెంతగొలమైన నిట్టె యీజీవులకునెల్ల ।
పొంతనుండి కావవయ్యా పుట్టించినదేవుండా ॥

(చరణము)

పండును సస్యలెల్లపరగ నేటేటను ।
పండదు మనసువొకపరియైనను ।

నిండును తటాకములు నెలకొన్న వానలను ।
నిండ దొకరినడిగే నిరతపునోరు ॥
వికసించువిరులెల్ల వేసవతివచ్చితేను ।
వికసించడెంతైన విజ్ఞానము ।
వొక-చోటనిలుచును వొద్దికతోగొండలెల్ల ।
వొక-చోటనుండవు వొట్టివిశ్వాసములు ॥
వశమౌను మదించిన వనగజమైనను ।
వశముగాదెంతైన వయోమదము ।
యెసగ శ్రీవేంకటేశ యేలికపునీవుమాకు ।
యెసగదు నీకృపచే నింక బూర్వకర్మము ॥ ౨౬౭

లలిత.

పల్లవి

గోవిందాశ్రిత గోకులబృందా ।
పావనజయజయ పరమానందా ॥

(చరణము)

జగదభిరామా సహస్రనామా ।
సుగుణాధామ సంస్తుతనామా ।
గగనశ్యామా ఘనరిపుభీమా ।
అగణిత రఘువంశాంబుధిసోమా ।
జననుతచరణా శరణ్యశరణా ।
దనుజహరణ లలితస్వరణా ।
అనఘాచరణా యతభూభరణా ।
దినకరసన్నిభ దివ్యాభరణా ॥
గరుడతురంగా కారోత్తుంగా ।
శరధిభంగాపణిశయనాంగా ।
కరుణాపాంగా కమలాసంగా ।
వరశ్రీవేంకటగిరిపతిరంగా ॥ ౨౬౮

గౌళ.

పల్లవి

తరితీపులంబెట్టిని తనముందరనిప్పుడు ।
హరిమాయ యింకనెంత ఆశలముంచునో ॥

(చరణము)

అన్ని వేడుకలుగల యఖిలప్రపంచము ।
కన్నులుమూసితే నెక్కడనుండునో ।
చెన్నుమీర గృహారామక్షేత్రాదు లవియెల్ల ।
యెన్నగా నిద్రించువేళ యేడనుండునో ॥

పొసంగ తాభోగించిన భోగోపకరణములు ।
యెసగం గొనకెక్కితే నేమిసేసునో ।
వశమైన పుత్రమిత్రవర్గంబులెల్లను ।
వేసవెకొక్కజన్మపువేళ నెట్టులుందునో ॥

పరగం తాఁజేసినపాపము శ్రీవేంకటేశు ।
శరణాగతుండైతే నేచందమగునో ।
అరుదైన తనతొట్టి యజ్ఞానములన్నియును ।
గురుకృపగలవేళ కొంచియెందుదాగునో ॥ ౨౬౯

భైరవి.

పల్లవి

అక్కటాప్రాణికిని అహంబ్రహ్మత్వమేకాని ।
దిక్కుదెసయైనవానిం దెలుసుకొనేపండు ॥

(చరణము)

కలలోన సృజియించుగర్తయై యంతర్యామి ।
లలిం బ్రపంచ మింద్రజాలములవలె ।

తలపోయుజీవుండు తనకృత్యములుగావు ।
వెలినెందుబుట్టెనని విచారించుకొండు ॥
యెదుటనే పొడమించుయీమూపు లాత్మేశుండు ।
కదిసిపురాణముల కథలవలె ।
వదలక జీవుండెవ్వరిని నియమించలేడు ।
పదరక మూలమట్టుభావించుకొండు ॥
కనిపించుమోక్షమిక్కడ శ్రీవేంకటేశుండు ।
పనివడి తన తపఃఫలమువలె ।
ఘనతం బోదుజీవుండె కర్మము వాడుగాడు ।
గొనకొన్న మహిమల గుఱుతెంచుకొనుడు ॥ ౨౭౦

సాళంగనాట.

పల్లవి

తమసత్వమెఱింగియు దాచిరిగాక ।
తమునేలె రాము స్వతంత్రముచూపవలసి ॥

(చరణము)

హనుమంతుని తోక నసురలందరుఁగూడి ।
మును లంకలో నగ్ని ముట్టించెవేళను ।
అనలము శీతోభవయననేర్చిన సీత ।
పని విరావణహతోభవయన నేరదా ॥
అంకెలజలధిదాటి యటరాముని ముద్రిక ।
సంకెలేక చేతంబట్టిసాహసమున ।
లంకాధిదేవతయైన లంకిణింగొట్టినవాడు ।
వుంకించి రావణుంజంపనోపండా వాయుజుండు ॥
శ్రీవేంకటేశుండైన శ్రీరాఘవునిపంపున ।
వావిరి నంగద ముఖ్యవానరులెల్ల ।
ఆవేళహోమపాత్ర లగ్నిలోవేశినవారు ।
రావణునందులోవేశిరానోపరా ॥ ౨౭౧

కాంభోధి.

పల్లవి.

కాదు వివేకము యిదికాదు యవివేకము ।
సోదించి నీకె శరణు జొరవలెగాని ॥

(చరణము)

కందువ దొల్లిటిజన్మకథ యేమినెఱుంగడు ।
ముందరిజన్మమునకు మంచిపుణ్యమునేసెను ।
యిందేమిగనెనో దేహియెవ్వరినమ్మినో తాను ।
సందడిభోగములలో సాములుసేసెను ।
గరిమ భూమండలము కడపలగానందు ।
పరముగావలెననీపాట్లంబడి దేహి ।
యిరవు దనకు నేదోయెఱింగినయెఱుగదో ।
పరగినయాసలకే పట్టిపెనంగిని ॥

తగ నిదురించువేళ తనస్వతంత్రములేదు ।
మిగుల నుద్యోగించు మేలుకొనవేళ ।
నిగిడి శ్రీవేంకటేశ నీవంతరాత్మవనక ।
వెగటుజదువులలో వెదకజూచితివి ॥ ౨౭౨

మధ్యమావతి.

పల్లవి

యిప్పుడు నమ్మినవారి కింతకంటె సులభుండు ।
తప్పకతలంచుకోరో దైవజ్ఞులారా ॥

(చరణము)

సీతావిరహమోర్చి శ్రీరామచంద్రుండు ।
భ్రాతయైనలక్ష్మణుని బాయలేదాయె ।
ఆతుమబంధువులకంటె నెడబాయక కొలిచె ।
నీతికైంకర్యపరుండే నిజబంధుఁడాయెను ॥

వడి దశరథుం బాసివచ్చిన రాఘవునికి ।
కడుసుగ్రీవు చుట్టరికముగలిగె ।
తడయక కనిపించె తలిదండ్రులకంటె ।
నడరిన సేవకుండె యంతరంగుండాయెను ॥

మచ్చికతో భరతునిమాటమీరిన రాముండు ।
మెచ్చి విభీషణుభక్తి మీరలేడాయ ।
అచ్చపుశ్రీవేంకటేశా అన్నదమ్ములకంటెను ।
తచ్చి శరణాగతుండె తగనిష్టుడాయెను । ౨౭౩

భైరవి.

పల్లవి

వానివాని స్వభావము వద్దనరాదు ।
తానందుఁ దొరలనంటె తప్పులులేవు ॥

(చరణము)

సొరిది చింతపులుసు చూచితే నోరూరును ।
వరుసలం జవిగొన్నవాడుగాడు ।
పరగ దేహ ప్రకృతిపదార్థగుణములవి ।
తొరలకెఱుంగు కొంటే దోషములేదు ॥

నెలకొన్నయింతుల వర్ణించితే బుద్ధిచలించు ।
వలసి యంటిముట్టినవాడుగాడు ।
తలంపు లక్ష్యము గురి దాకిన భావములవి ।
తలంకక తెలిసితే తగులేమిలేదు ॥

రీతితో సర్వమును మంత్రించితే కరవదు ।
వాతసూత్రము గట్టినవాడుగాడు ।
యీతల శ్రీవేంకటాద్రి యీశ్వరుమహిమలివి ।
యతులంగొలిచితే యేకర్మములేదు ॥ ౨౮౦

భాళి.

పల్లవి

యేమరం జనదు బ్రదికేటికాలము యెటేంగినమహాత్ములకును ।
శ్రీమంతుండగు హరినే తలంచిన చీకటులన్నియుఁ బెడబాయు ॥

(చరణము)

చేరెనుండెడిది బ్రహ్మలోకమట శ్వేతుండనురాజిట భువిమీదికి ।
కారణమున నేతెంచి నిత్యమును కళేబరంబట తనకాహారము ।
అరయ సంపదలే పనికీవచ్చునట లోకాంతరగతినేమున్నది ।
శ్రీరమణునికే శరణుచొచ్చినను చెడనిభోగములు చేచేతం గలుగు ॥

చేసినక్రతువులునూఱట నహుషుండుచెలంగుచు దేవేంద్రపట్టమేలెనట ।
దోసమించుకంతకుంగా భువిపైందూలుచు బామైపడియెనట ।
ఆసలం గర్మ్మమునెట్టునమ్మెడిది అమరత్వము ఫలమదియెట్లెంచుట ।
వాసుదేవునింగొలిచి తానతనివాడై యుండిన నెలకొనుశుభము ॥

వెలయంగ త్రిశంకుండనియెటిరాజట విశ్వామిత్రుని పరిగ్రహంబట ।
అలరినచండాలత్వమొందెనట యంతరిక్షమున నుండెనట ।
బలుములు యెండాక వెంటవచ్చునుపాయంబులు మఱిచెప్పంగనేల ।
యలఘరుండగు శ్రీవేంకటేశ్వరుని నెటేంగి దాసుండగుటేసత్ఫలము ॥౭॥

బాళి.

పల్లవి

కాదనితోయంగ నెంతటివారలు ఘనసంసారులు నరులను సురలును ।
సీదాసులతో సంగతి సేయంగ నిమ్మల చిత్తంబయ్యెగాక ।

(చరణము)

హరీ నీమాయే విజృంభించునట నడంచుటెవ్వరితరము ।
దరిగొని నీకె మ్రొక్కంగ తానెమన్నించుగాక ।

నిరతి నీయాజ్ఞ జగతిం జెల్లునట నెట్టనవి దెగడువా రెవ్వారు ।
ధరణిలోనీవారమా యాడుకొనంగ తప్పులువట్టక కాచెంగాక ॥
ఘాత నీసుతుండు పుట్టించువాడట తగదనితో యంగ నెవ్వండోపు నిక ।
ఆతుమలోని నుద్యానమునేయంగ నతండె మొగమోడెగాక ।
ఘాతల మదనుండు మదము రేచునట కాదనిగెలువంగగలరా యెవ్వారు ।
రాతిరింబగలును నిన్నేజపించంగ రతింగై వశమయ్యెగాక ॥
నీకల్పితమగు కర్మ మంటునట నెటివిడిపించంగ సమర్థు లెవ్వారు ।
చేకొని నీవెగతియనియుండగ చిక్కు లంబెట్టక చనుంగాక ।
యీకడశ్రీవేంకటేశ్వర నీవెయెందుంజూచిన నంతరాత్మవట ।
పైకొని నిన్నెనమ్మివుండగా బ్రసన్నుండవు నీవయ్యెవుగాక ॥ ౨౭౬

గుండక్రియ.

పల్లవి

శ్రీసతికరుణేదిక్కు జీవుల కెల్ల ।
వాసుదేవుండా రమణివశమై యుండంగను ॥

(చరణము)

సీతవద్దనుండ రాముచేఁ గాకాసురునకు ।
నాతలంబ్రౌణమునిచ్చె నపరాధియైనను ।
యతుల రావణాసురుం డిటువంటివాడెకాడా ।
కాతరాననింటిం జిక్కి ఖండతుండాలాయెను ॥
కదిసి రుక్మిణియుండంగ గృష్ణునిచేరుక్మికి ।
అదనబ్రదుకుగల్గె నతిద్రోహియైనను ।
యెదుటనే శిశుపాలుం డీరీతివాడెకాడా ।
తుద సభలో వదరి తునుకలై పడెను ॥
సిరితొడపై నుండంగ శ్రీనరసింహ్వాచే దైత్య ।
గురుపుత్రులునిలిచిరి క్రూరకర్మములై నను ।
పరగశ్రీవేంకటేశు పగగాడా హిరణ్యుండు
గరిమ నదరిపాటుగాగాబోలిసెను ॥ ౨౭౭

శుద్ధవసంతం.

పల్లవి

యేమటకు జీవుండా యేకాలము ।
నేమముతోనుండితేనె నిలుచునుకాలము ॥

(చరణము)

కడంగిజూదమూడితే గడచెనీకాలము ।
నడుమవెంటలాడితె నడచెనీకాలము ।
జడియుచు నిద్రించితే జరగునీకాలము ।
నిడివి హరింగొల్చితే నింపుకుండుగాలము
సతులసంగడినున్న సమసెనీకాలము ।
వెతలంబొరలినను వెళ్లునీకాలము ।
సతతముదొంగిలిన చనిపోయెగాలము ।
ప్రతియైయుండితే వశమానుకాలము ॥
పాలుమాలివుండినను పరివోవుగాలము ।
కూళగోష్టినుండినను కొంచపడుంగాలము ।
మేలుతోశ్రీవేంకటేశు మేటికథలువినుచు ।
తాలిమితోనుండినను దక్కియుండుగాలము ॥ ౬౭౮

రామక్రియ.

పల్లవి

కోరి నీయీవికేదొడ్డుగొంచెములేదు ।
ధారుణిలోని సరిదాతలువెరి ॥

(చరణము)

వుత్తానపాదునికొడు కోగి నుతియించుటెంత ।
భక్తితో నీవిచ్చు ధ్రువపట్టమెంత ।
హత్తిపిలువవచ్చిన యక్రూరుపనియెంత ।
సత్తుగానీరూపుచూపి చనవిచ్చుటెంత ॥

వొట్టి యంబరీషుండున్న పుపవాసమదియెంత ।
అట్టిచక్రము రక్షగానంపుటెంత ।
గుట్టునం గాముకులైన గోపికలుగూడుటెంత ।
నెట్టన నిహపరాలునీవిచ్చుటెంత ॥
తలంచి గుహుండు వోడదాటించిన మాత్రమెంత ।
సులభాన నిందు గృపంజూచుటెంత ।
బలిమిశ్రీవేంకటేశ పరుషలకానికెంత ।
వలసినట్టు నీవిచ్చువరములివియెంత ॥ ౨౭౯

గుజ్జరి.

పల్లవి

వొకటికొకటి లంకెయివుండు సర్థములకెల్ల ।
సకలమునకితరసంగమేకారణము ॥

(చరణము)

కోరునేదైనా తనకుకొసరుచు నీమనసు ।
కోరినది రాకుండితె కోపముపుట్టు ।
అరయగోపమువల్ల నజ్ఞానముముంచుకొను ।
పోకనజ్ఞానమునం భూర్వమెల్లమఱచు ॥
చూచునేదియైనను సొరిదింగన్నులెదుట ।
చూచినంతటిలోనె నుడిబెట్టునాసలు ।
యేచినయాసలవల్ల యేమియైనవేడంజూచు ।
యాచకముకడుదైన్యమందజేయునపుడు ॥
చేసునూరకేమియైన జెలరేగికర్మములు ।
నేసినయాకర్మములుచేరి జన్మమునెత్తించు ।
వేసరకజన్మముశ్రీవేంకటేశుంగొలిపించు ।
రాసికెక్కనితండె రక్షించుజీవుని ॥ ౨౮౦

పాడి.

పల్లవి

యిందుసాధించనియర్థమెందును సాధింపరాదు ।
పొందుగాపంచాశ కోటిభూమండలమున ॥

(చరణము)

యెక్కుడుపాపమైతేను హీనజంతువై పొడము ।
మిక్కిలిపుణ్యమైతేను మించిదేవుండై జనించు ।
దిక్కులరెండుసరియైతే మనుష్యజన్మమాను ।
చక్కగానిందునే ముక్తిసాధించవలయు ।
మెఱసిబాల్యమునందు మిక్కిలిబుద్ధిపుట్టదు ।
మఱివార్ధకమైతేను మందబుద్ధితోనుండు ।
తఱిం బ్రౌఢవయసున తగువివేకముపుట్టు ।
నెఱినిండె సుజ్ఞానము నిశ్చయింపవలయు ॥

కన్నడగౌళ.

పల్లవి

నేనెంతనీచుండనై నా నీకుంబోవునా ।
తానకమై నాలోనుండి తప్పించుకోవచ్చునా ॥

(చరణము)

సేసవెట్టిపెండ్లాడినచెలి యేయూపుదియైనా
వాసితోబతికివిడువంగవచ్చునా ।
కానుకంగొల్చినయట్టి కడుబేదబంటునై నా ।
వోసరించివొకరికి వొప్పగించవచ్చునా ॥

చేరి తనవాకిలిగాచె శునకమునకైనా ।
పూరకాహారమువెట్టకుండవచ్చునా ।
అరయఁదాగన్నబిడ్డ అంకెకెంతరాకుండినా ।
కూరిమించేకొనక తాగోపగించవచ్చునా ॥

పెంచినచిలుక యెంతపేరుకుచ్చి తిట్టినను ।
ముంచిముద్దాడుటగాక మొత్తవచ్చునా ।
నించిశ్రీవేంకటేశుండ నీదాసులందు నేరమి ।
యించుకగలిగెనా మన్నించకుండవచ్చునా ॥ ౮౭

దేవగాంధారి.

పల్లవి

యెంతగాలంబైనదప్పదు యెవ్వరికి నేమనంగవచ్చును ।
దొంతికడవలలోని కొలుచులు తొలుతపుణ్యములు ॥

(చరణము)

కలిమిగలదని పుబ్బవలవదు కడంగిలేదని సగ్గవలవదు ।
విలసి కలలోగన్న సుఖదుఃఖములచందములు ।
వలనుగా రాట్నంపుగుండ్రల వరుసలీజన్మంబులెల్లను ।
చెలగిదై వముమున్నె సృష్టించినది యీవిధము ॥

నేరనని దైన్యంబదేటికి నేర్తునని గర్వంబదేటికి ।
నారుకొనువడగండ్లగుళ్లవి నమ్మనేరాదు ।
కోరిమనసునం బాలుద్రాగిన గుఱుతులీభోగంబులెల్లను ।
వారివారికి నాత్మగుణములు వసుధనిలిచినవి ॥

పెద్దదొరనని మీరందగదు పేదనని తాదాగందగదు ।
ప్రొద్దుప్రొద్దును చంద్రబింబముపోల్కి వెలసినది ।
అద్దుకొనిశ్రీవేంకటేశ్వరుండన్నిటికిం దను నేలికావంగ ।
బుద్ధియెఱుంగుచు లోకపూజ్యతం బొసంగుటే శుభము ॥ ౮౮

శుద్ధవసంత.

పల్లవి

పనికొననేచ్చ్ వారిభాగ్యము కొలందియిది ।
తనకునెదిరికిని దైవమేగురి ॥

(చరణము)

తిట్టుదిట్టేడెందులకు దీవించేడెందులకు ।
సట్టనడుమను వొక్క-నాలికేగుటి ।
అట్టెసంతోషమునకు నలిగివున్నందులకు ।
మట్టుమీరియున్న తన మనసేగుటి ॥
పాపకర్మ్మమునకు బలుపుణ్యమునకును ।
దీపించరెంటికి నొక్క-దేహమేగుటి ।
వోపి కొండెమువినంగ నొగిధర్మ్మమువినంగ ।
యేపునం దమవీనులు యివియేగుటి ॥

పూవులవాసనలకు పొంచిదుర్గంధములకు ।
చేవమీరనొక్కట నాసికమేగుటి ।
శ్రీవేంకటేశునేవించ జీవులనుదర్శించ ।
కైవశమైయున్న తమకన్నులేగుటి ॥ ౮౮

పాడి.

పల్లవి

యేమనితలంచవచ్చు నెవ్వరింగాదనవచ్చు ।
కామించె వారివారి కర్మ్మఫలమహిమ ॥

(చరణము)

చల్లనిచందురుండు సర్వ్వమైనవారికి ।
వెల్లివిరివి రహికివెట్టయైతోచు ।
యెల్లవారికి నన్న మిలంబ్రాణమైవుండు ।
నల్లనరోగికిదానె యరుచియైతోచును ॥

పమ్మినసంపంగిపూవు పరిమళమందరికి ।
తుమ్మిదకె విరసమైతోచుగాని ।
వుమ్మడిసూర్యుండెప్పుడు నొగి లోకబాంధవుండు ।
కమ్మి కలువలకె కడుబగయితోచును ॥

శ్రీవేంకటేశుండు శిష్టులకెల్లప్రియుండు ।
భావింపంగ దుష్టకేభయంకరుండు ।
పావనపుహరినామ పఠన పుణ్యులమెచ్చు ।
యీవలావలి మూఖ్యుల కెరవయితోచును ॥ ౩౪

గుండక్రియ.

పల్లవి

తెలిసిచూచినవేళ దేవుండొక్కడెనిలిచి ।
నలువంకరక్షించంగ నవ్వెనీజీవుండు ॥

(చరణము)

నెలవై తండ్రి తొడపై నిద్రబోయెటిబాలుండు ।
కలలోనంబులింగని కడుమొఱవెట్టినట్లు ।
అలరి హరి యాధారమైయుండంగ మాయంజిక్కి ।
బలుసంసారబాధను భ్రమసె నీజీవుండు ॥

తటుకునరాజుంగొల్చి దండనుండె మనుజుండు ।
అట యింద్రజాలముచూచి యంబుధియాదినట్లు ।
ఘటన హరి తనకుకర్తయై యుండగాను ।
కటిలపుటజ్ఞానమునం గుండెనీజీవుండు ॥

దరిద్రుండయినవాడు తక్కకకన్నులుమూసి ।
నిరుపమాంజనముచే నిదానముగన్నయట్లు ।
యిరవై శ్రీవేంకటేశుండిట్టె కరుణించగాను ।
యెరవులేనిభక్తిచే నీడేరుజీవుండు ॥ ౩౮

భైరవి.

పల్లవి

పరిపూర్ణుండవు నీకుబరాకున్న దా నిన్ను ।
మరిగివుండనిదె మావల్లందప్పుగాక ॥

(చరణము)

వినవా నీవేమియైన విశ్వమెల్లావీనులె ।
యెనసి విన్నవించని యెడ్డెతనమింతెకాక ।
కనవా నీవిన్నియు నీకన్ను లేమెందుచూచినా ।
పనితో నాభావము చూపని నేరమిగాక ॥
పలుకవా నీవేమియైన బహుశబ్దమయుండవు ।
అలరిపిలువని నాయవివేకమింతెగాక ।
నిలువవా నాముందర నిఖిలస్వరూపుండవు ।
తెలిసిచూడలేని సందేహమింతెకాక ॥
మన్నించవా నీవె మామఱంగుజొచ్చితినంటె ।
పన్నిమత్తుడనై యున్న పాపకర్మముగాక ।
యిన్నిటశ్రీవేంకటేశ యేలితివిననున్ననిట్టె ।
యిన్నాళ్లెణుంగని భాగ్యమిట్టుండెగాక ॥ ౨౮౭

లలిత.

పల్లవి

తనివిలేక చీకటిదవ్వి దేహి ।
ఘనుండై హరింగొల్చితే కైకొనిరక్షింపడా ॥

(చరణము)

అందిరసవాదమున కాసపడేటిమనసు ।
గొద్దిబిలములుచొచ్చి కూడపెట్టేటి మనసు ।
సంధించిమంత్రవాదాన సాదించేటిమనసు ।
యిందికేశుపైంబెట్టితే నిన్నియునొసంగడా ॥

నెట్టన నంజనగాడై నేలదవ్వించేమనసు ।
అట్టికాయసిద్ధికింగా నాసపడేటిమనసు ।
పట్టిసిద్ధమూలికలపసంజికేటి మనసు ।
దిట్టయై కృష్ణుని మీదంబెట్టితే మన్నించడా ॥

చేరి యట్టిణులపంపు సేయించుకొనేమనసు ।
అరయరాక్షసమాయ లభ్యసించేటిమనసు ।
యీరీతి శ్రీవేంకటేశుహృదయములోం దలంచి ।
పేరుకొని నుతించితే పెంపుననీడేర్చడా ॥

ధన్యాసి.

పల్లవి

తతిగొని యేమరక తలచంగవలెగాక ।
హితవై నీనామమున్నదింక నేలచింత ॥

(చరణము)

దప్పిగొన్నవానికి శీతలోదకమువలె ।
కప్పి పతివ్రతకు మంగళసూత్రమువలె ।
ముప్పిరిదరిద్రునకు ముంగిటిధనమువలె ।
నెప్పుడునీనామమున్నదింక నేలచింత ॥

నలిరేగి విషదగ్ధునకు నివిషమువలె ।
యిలనెండదాకిన దేహికి మంచినీడవలె ।
చెలంగి జాత్యంధునికి సిద్ధంజనమువలె ।
నెలమి నీనామమున్నదింక నేలచింత ॥

పట్టభద్రునోరికి గ్రపంపుబలుకువలె ।
గుట్టునదండ్రికిముద్దు గొడుకువలె ।
గట్టిగాశ్రీవేంకటేశ కడంగి నానాలికెకు ।
యిట్టె నీనామమున్నదింక నేలచింత ॥

సామంతం.

పల్లవి

యిట్టినా చెవులును యిచ్చేటినీయీవులును ।
గట్టిగా నేనల్పుండను ఘనుండవు నీవు ॥

(చరణము)

చిన్ననిమ్మపండేకదా చేతికిచ్చిరాజులచే ।
యెన్నరాని భూములకు నేలికయ్యేది ।
పన్నిపేరుకొని యొక్కపద్యముచెప్పికాదా ।
సన్నల సవార్థములు చాగముగోనేటి ॥

గవ్వవేసితూచికదా ఘనమైనవజ్రము ।
చివ్వననువిలువలుచేసుకొనేది ।
అవ్వలజుట్టు తాటియాకువ్రాశివేశికదా ।
యెవ్వరిచే ధనమైన నిప్పించుకొనేది ॥

కసవుకట్టలువేసికద్దా గోవులచేత ।
కొసరుచుఁ బాలుపిండుకొనియెడిది ।
యెసగశ్రీవేంకటేశ యిట్టినేనుమ్రొక్కేకదా ।
పసగల నీకృపకుం బాత్రుండనైనది ॥ అం౦

కాంభోది.

పల్లవి

యీపాటిసుఖము యిలలోనికీవునికి ।
చేపట్టి యింతసేసిన శ్రీపతి నెఱుంగము ॥

(చరణము)

నిరతింగట్టివేసినవానివిడిచి మోపెత్తితే ।
పరువువారు సంతోషపడినయట్లు ।
దరిద్రుండైనవాని తగురాజుగాజేసితె ।
మురిసెవేడుకైకాని ముందరయెఱుంగడు ॥

గుండుమోయునట్టివాని గొప్పయాతమెత్తించితె ।
అండనే పాడుచు నలపార్చుకొన్నట్లు ।
పండనితపసిందెచ్చి బలుసంహారింజేసితె ।
దండితనమెకాని యందలిపాళ్లుంచడు ॥

పట్టి దున్నే యెద్దుందెచ్చి బండిగట్టినురిపితె ।
నట్టగపుకమేనిమల్లాడినయట్లు ।
గట్టిగాశ్రీవేంకటేశ కష్టునింబుణ్యంజేసితే ।
వట్టియహంకారియై యెవ్వరినిగై కొనండు ॥ ౫౧౧.

గుజ్జరి.

పల్లవి

యెవ్వరునాకుదిక్కు యేమనిచెప్పుదునింక ।
అవ్వలికినివ్వలికి హరినీవెకాక ॥

(చరణము)

యెన్నటిప్రతిబంధమో యెంచం గామక్రోధములు ।
వెన్నాడి నేబుట్టితేన వెంటంబుట్టి ని ।
మున్నీటికోలయెట్టిదో మోహమదమత్సరము ।
లన్నిలోకములం జొచ్చినందుంజొచ్చిని ॥

యెక్కడిబుణమోనాకు నీదేహభోగములు ।
ప్రక్కన నేడనుండినాబడివాయవు ।
తక్కకేనాటికర్మమో తగంబుణ్యపాపములు ।
చిక్కులై కలలోనం జిమ్మిరేచిని ॥

యెందరి పగోకాని యీతమోరాజసములు ।
సందడించి చలములుసాదించిని ।
యిందునెశ్రీవేంకటేశ యింతలోనన్నేలితివి ।
కిందుపడి యీవెనన్ను గెలిపించిని ॥ ౫౧౨

శ్రీరాగం.

పల్లవి

తలమేల కులమేల తపమేకారణము ।
మెలమి హరిదాసులు యేజాతియైననేమి ॥

(చరణము)

కొకముపల్లంబుట్టదా ఘనమైనయశ్వత్థము ।
దాకొని గుల్లలోఁబుట్టదాముత్తెము ।
జొక్కైన విషలతనెజన్మించె దానివిషము ।
మెక్కడ మహానుభావులెందు వుట్టికేమి ॥
చిడిపిరాళ్లంబుట్టవా చెలువైనవజ్రములు ।
పుడమినింగల వల్లంబుట్టదాతేనె ।
చెడగుబిల్లి మేననువెళ్లదాయెనా జవ్వాడి ।
వుడిలోని పుణ్యులెందు నుదయించిరేమి ॥
పంకములోఁబుట్టదా పరిమళపుందామర ।
జొంకపుగీటములందుపుట్టదా పట్టు ।
కొంకక శ్రీవేంకటేశుంగొలిచినదాసులు ।
సంకెలేని జ్ఞాను లెందుజనియించరేమి ॥

కాంభోది.

పల్లవి

చూచెవారికిం గలిమి సుఖమైతోచుంగాని ।
యేచి కావడిమోచెవాడెటుంగునావేగు ॥

(చరణము)

పక్కెరగుట్టముంగంటె పరులకేశృంగారము ।
గుక్కదానికేమోపుగుడ్లకొలంది ।
కిక్కటిసి యధికువాకిటనుండు శిరులెల్ల ।
వెక్కసమై యానుకొన వెసఁబానాతనికి ॥

గదాటాడెవానింగంటె కన్నవారికివేడుక ।
అడుగడుగుప్రయాసమటు వానికి ।
బడినుండు జతురంగబలములు దొరకును ।
చిడుముడి శత్రులపై చింతయాతనికి ॥

పాములవానింగంటె పడుచులకానందము ।
వోముచుఁబ్రాణమువట్టుకుండునాతండు ।
యీమేర శ్రీవేంకటేశ యిల్లెల్లబెడె ఘనున ।
కామిస్తై భోగించదీరదాతనికిప్రొద్దును ॥ ౫౯౪

ఛాయానాట.

పల్లవి

తలంప వెనకనుయ్యి తగరు ముందటదినం ।
దొలంగనాకుందెరువు దోపదేమిసేతు ॥

(చరణము)

మమకార విరక్తిమార్గదూరము నీపై ।
మమతసేయక నాకుమానరాదు ।
మమతమేమో నిర్మమతమేమో దీని ।
క్రమమునక్రమునే గాననేమిసేతు ॥

కర్మమార్గముజన్మగతికించేరువ ని ।
ష్కర్మము పాతకమునకుందొడవు ।
కర్మిగావలెనో నిష్కర్మిగావలెనో యీ ।
మర్మంబు మదము మానదేమిసేతు ॥

శరణాగతరక్షకుండవై నయట్టి ।
తిరువేంకటగిరిదేవుండా ।
పరిపూర్ణుండవో నీవుపరిచ్ఛిన్నుండవో ని ।
న్నరసి భజింపలేనైతి నేమిసేతు ॥ ౫౯౫

మలహరి.

పల్లవి

పాలదొంగవద్దవచ్చిపాడేరు తమ ।
పాలిటిదై వమని బ్రహ్మాదులు ॥

(చరణము)

రోలంగట్టించుక పెద్దరోలలుగా వాపోవు ।
బాలునిముందరవచ్చిపాడేరు ।
ఆలకించి వినుమని యంబరభాగమునందు ।
నాలుగుదిక్కులనుండి నారదాదులు ॥
నోరునిండాజొల్లుగార నూగి ధూళిమేనితో ।
పారేటిబిడ్డనివద్దంబాడేరు ।
వేరులేనివేదములు వెంటవెంటంజదువుచు ।
జేరిచేరియింతనంత శేషాదులు ॥
ముద్దులుమోమునంగార మూలలమూలలదాగె ।
బద్దులబాలునివద్దబాడేరు ।
అదివో శ్రీతిరువేంకటాద్రీశుండితండని ।
చదికివెండికివచ్చెసనకాదులు ॥

ధన్యాశి.

పల్లవి.

నందనందన వేణునాదవినోదము ।
కుందకుంద దంతహాసగోవర్ధనధరా ॥

(చరణము)

రామరామగోవింద రవిచంద్రలోచన ।
కామకామ కలుషవికారవిదూరా ।
ధామధామ విభవత్ప్రితాపరూపపదనుజ ని ।
ర్ధూమదామకరణచతురభవభంజనా ॥

157087

కమలకమలవాస కమలరమణదేవో ।
త్తమ తమోగుణసతతవిదూర ।
ప్రమదత్వ్రిమదానుభవభావకరణ ।
సుముఖసుధానంద శుభరంజనా ॥

పరమపరాత్పర పరమేశ్వరా ।
వరదవరదామలవాసుదేవ ।
చిరచిరఘుననగశ్రీవేంకటేశ్వర ।
నరహరినామ పన్నగశయనా ॥ ౫౬

కన్నడగౌళ.

పల్లవి

వెలికివెళ్లండు చలికివెరవండు ।
వులికి నులికినులికెనయ్యా ॥

(చరణము)

రోగిమై తా రుచులంబొయఁడు ।
భోగిమై రతిపొందొల్లఁడు ।
వేగిమిగిలిన వెడచీకటి నీరు ।
త్రాగిద్రాగిఁదాగెనయ్యా ॥

తొడికిఁదొడుకండు వుడికినుడుకండు ।
కడికిగరండు కడుంజేరండు ।
మడికిగుడికిమానిన మమతలం ।
బుడికిఁబుడికిఁబుడికియ్యా ॥

నిండినిండండు నెరసినెరయండు ।
పండిబండండు బయలింతల ।
అండనే తిరువేంకటాధిపుందలంచుచు !
నుండినుండినుండెనయ్యా ॥ ౫౭

TL
NR
3077/36

ధన్యాశి.

పల్లవి

దేవదేవం భజే దివ్యప్రభావం ।
రావణాసురవైరి రఘుపుంగవం ॥

(చరణము)

రాజవర శేఖరం రవికులసుధాకరం ।
ఆజానుబాహుం నీలాభ్రకాయం ।
రాజారికోదండ రాజదీక్షాగురుం ।
రాజీవలోచనం రామచంద్రం ॥

నీలజీమూతసన్నిభశరీరం ఘనవి ।
శాలవక్షసం విమలజలజనాభం ।
కాలాహినగహారం ధర్మసంస్థాపనం ।
భూలలనాధిపం భోగశయనం ॥

పంకజాసనవినుత పరమనారాయణం ।
శంకరార్జిత జనకచాపదళనం ।
లంకావిశోషణం లాలితవిభీషణం ।
వేంకటేశం సాధువిబుధవినుతం ॥

ఆహిరి.

పల్లవి

యెడమపురివెట్టి పరహితవివేకములోన ।
గడుసువడెం జదువుమెరుంగులు వారెంజలము ॥

(చరణము)

లంపమేయంగదొణంగె లలితంపుమతిలోన ।
తెంపుదిగవిడిచె యెడతెగనిమానంబు ।
చంపదొరకొనియె వెసటలేనితమకంబు ।
యింపుఘనమాయె నేనింకనేమిసేతు ॥

బయలువందిలివట్టిపనిలేనిలంపటము ।
దయవిడువం దొడంగె చిత్తములోనికాంక్ష ।
పయికొన్న మోహంబు పడనిపాట్లంబరచె ।
లయమాయె శాంతి మెల్లనెతీరె నెరుక ॥

చావుంబుట్టువుమాపెచె సంసారబంధంబు ।
దైవమునువిడిచె యాదరికంపుఁబ్రియము ।
శ్రీవేంకటేశ్వరుండు చిత్తరంజకుండు యింక ।
గావలసినది యతనికరుణ ప్రాణులకు ॥ ౩౦౦

శ్రీరాగం

పల్లవి

యెంతగాలమోకదా యీదేహధారణము ।
చింతాపరంపరలం జిక్కువడవలసె ॥

(చరణము)

వడిగొన్న మోహంబు వలలందగులైకదా ।
కడలేనిగర్భనరకములందవలసె ।
నరిమిసుఖములచేత ననువుసేయంగగదా ।
తొడరిహేయపుదిడ్డిందూరాడవలసె ॥

పాపపుంజములచే పట్టువడంగాగదా ।
ఆపదలతోడి దేహముమోయవలసె ।
చూపులకులోనైన సుఖముగానకకదా ।
దిపనభ్రాంతిచెందిరి గాడవలనె ॥

హితుండైన తిరువేంకటేశుంగొలువకకదా ।
ప్రతిలేని నరకకూపమునం బడవలసె ।
అతనికరుణారసంబబ్బకుండంగఁగదా ।
బ్రతిమాలి నలుగడలఁబారాడవలసె ॥ ౩౦౧

నాట.

పల్లవి

తెలిసినం దెలియండు తెలియనివారలు ।
దొలంగుడు బ్రహ్మాదులె యెరుంగుదురు ॥

(చరణము)

వరదుండఖిల దేవతలకు వంద్యుండు ।
గరడుండసురలకుఁగంటకుండు ।
పరమాత్ముండంబుజభవ శివాదులకు ।
బరుల కెల్ల మువ్వురిలోనొకండు ॥

దేవుండు సనకాదిమునులకును బర ।
దైవమఖిలవేదములకును ।
కైవల్యమొసంగు ఘుననిధివిధికి ।
మహావిధి జడులకు యాదవకులుండు ।

ఆద్యుండచలుండు మహాభూతమితం డ ।
భేద్యుండసాధ్యుండు భీకరుండు ।
సద్యఃఫలదుండు సకలమునులకును ।
వేద్యుండితండెవో వేంకటవిభుండు ॥ 30-ఏ

సామంతం ॥

పల్లవి

యెక్కువకులజుండైన హీనకులజుండైన ।
నిక్కమెరింగిన మహానిత్యుండెఘనుండు ॥

(చరణము)

వేదములుచదివియును విముఖుండై హరిభక్తి ।
యాదరించని సోమయాజికంటె ।
యేదియునులేని కులహీనుండై నను విష్ణు ।
పాదములుసేవించు భక్తుండెఘనుండు ॥

పరమమగువేదాంతపథనదొరకియు సదా ।
హరిభక్తిలేనిసన్యాశికంటె ।
సరలిమాలినయంత్యజాతికులజుండైన ।
నరసి విష్ణునివెదకు నాతండఘనుండు ॥

వినియుజదివియును శ్రీవిభునిదాసుండుగాక ।
తనువు పెంపుచునుండుతపసికంటె ।
మొనలేనిశ్రీవేంకటేశుప్రసాదాన్న ।
మనుభవించిన యాతండప్పుడెఘనుండు ॥ 303

శ్రీరాగం.

పల్లవి

కనుఁగొనంగ జీవుండె రంగండు గాక యెరింగినను ।
అనవరత విభవంబులప్పుడెరావా ॥

(చరణము)

విసుగకెవ్వరినైన వేడనేర్చిననోరు ।
దెసలకునుఁ బలుమారుఁదెరచునోరు ।
వసుధాకళత్రుం దడవదుగాక తడవినను ।
యెసంగఁ గోరికలు తనకిప్పుడెకావా ॥

మదమంది యెవ్వరికిమ్రొక్కనేర్చనచేయి ।
వొదిగి యధములనడుగఁబూనుచేయి ।
అదనహరింబూజసేయదు గాక సేసినను ।
యెదురెదురంగోరికలు యిప్పుడెరావా ॥

తడయకేమిటికైనఁ దమకమందెడిమనసు ।
అడరియేమిటికైన నలయుమనసు ।
కడివేంకటేశుగొలువదుగాక కొలిచినను ।
బడిబడిని చెడనిసంపదలిట్లురావా ॥ 304

ముఖారి.

పల్లవి

జనులు నుమరులును జయలిడంగా ।
ఘనుండదె వుయ్యాలకంభముకాడ ॥

(చరణము)

వదలకవలసినవారికివరములు ।
యెదురెదుర్కై తానిచ్చుచును ।
నిదురలేక పెనునిధినిధానమైన ।
కదలండదె గరుడగంభముకాడ ॥

కోరినవారికి కోరినవరములు ।
పూరంతప్రొద్దునొసంగుచును ।
చేరువయై కృపసేసినిదివో ।
కూరిమిలనడిమిగోపురమేడ ॥

వడివేంకటపతి వరములరాయుండు ।
నడుగం గొళ్లుంగన్నులుసతులా ।
బడిబడినొసంగుచుం బ్రాణచారులకు ।
కదిమి నీడదిరుగని చింతలా ॥ 30x

బౌళి.

పల్లవి

కొండదవ్వుట యెలుకంగోరెపట్టుట దిన ।
బండాయెసంసారబంధము ॥

(చరణము)

వెలయజిత్తంబునకు వేరుపురువై బుద్ధిం ।
గలంగించెమోహావికారము ।
కలకాలమునకు లింగము మీదియెలుకయై ।
తలకొనియెనాత్మ పరితాపము ॥

యరయజంచలము చే నాలజాలంబువలె ।
దిరుగదొరకొనియె దనదేహము ।
తిరువేంకటాచలాధిపుని మన్ననగాని ।
పరిపాటింబడదు తనభావము ॥ 30E

భైరవి.

పల్లవి

వీడివోయిదె వింతదొంగా ।
వేడిపాలువెన్న యెరింగినదొంగ ॥

(చరణము)

వెలయనిటంజొప్పువేసేటిదొంగ ।
తలగాననీక దాగుదొంగ ।
తలంకకనేలదవ్వేటిదొంగ ।
తెలిశిసందకాడ దిరిగేటిదొంగ ॥

అడుగుక్రిందమోపక మడచేటిదొంగ ।
అడరితల్లికినై న నలుగుదొంగ ।
అడవిలోనెలవై యున్నదొంగ ।
తొడరి నీలికాశతోనుండుదొంగ ॥

మోసమింతులంజేయు మునిముచ్చదొంగ ।
రాసికెక్కినగుజ్జుపుదొంగ ।
వేసాలకిటువచ్చి వేంకటగిరిమీద ।
మూసినముత్యమై ముదమందుదొంగ ॥ 30e

శ్రీరాగం.

పల్లవి

త్వమేవ శరణం త్వమేవ శరణం ।
కమలోదర శ్రీజగన్నాథా ॥

(చరణము)

వాసుదేవ కృష్ణ వామన నరసింహ ।
శ్రీసతీశ సరసిజనేత్రా ।

భూసురవల్లభ పురుషో త్తమపిత ।
కౌశేయవసన జగన్నాథా ॥

బలభద్రానుజ పరమపురుష దుగ్ధ ।
జలధివిహార కుంజరవరద ।
సులభసుభద్రా సుముఖసురేశ్వర ।
కలిదోషహరణ జగన్నాథా ॥

వటపత్రశయన భువనపాలనజంతు ।
ఘటకారకరణ శృంగారాధిప ।
పటుతర నిత్యవైభవరాయ ।
తిరువేంకటగిరినిలయ జగన్నాథా ॥ 30౮

సామంత్తం.

పల్లవి

ఆదిదేవుండనంగ మొదలనవతరించి జలధిసొచ్చి ।
వేదములును శాస్త్రములును వెదకితెచ్చెనితండు ॥

(చరణము)

వాలితిరుగునట్టి దైత్యవరుల మోహావతులనెల్ల ।
మూలమూలంద్రోశి ముసుగుపాలుసేసె నితండు ।
వేలసంఖ్యనై నసతుల వేడుకలలరంజేసి వొంటి ।
నాలిమగనిరీతింగూడి యనుభవించెనితండు ॥

కడుపులోని జగములెల్లం గదలకుండంబాపరేని ।
పడకనొక్కమనసుతోడం బవ్వళించెనితండు ।
అడుగుక్రిందలోకమెల్ల నడంచఁదలంచి గుఱుతుమీర ।
పొడవువెరిగిమిన్ను జలము పొడిచితెచ్చెనితండు ॥

కొండెవయసునాడు మంచి గోపసతులమనములెల్ల ।
ఆడికెలకునోపి కొల్లలాడిబదికె నితండు ।
వేడుకలర వేంకటాద్రివెలశి భూతకోటి దన్నం ।
జూడుండనుచు మోక్షపదముచూరవిడిచె నితండు ॥ 30౯

ముఖారి.

పల్లవి

మాదృశానాం భవామయదేహానాం ।
యీదృశం జ్ఞానమితి యేపి న వదంతి ॥

(చరణము)

వాచామగోచరం వాంచ్ఛా సర్వత్ర ।
నీచకృత్యైరేన నిబిడికృతా ।
కేచిదపివా విష్ణుకీర్తనం ప్రిత్యా ।
సూచయంతోవా శ్రోతుం న సంత్తి ॥
కుటిలదురోభదనం కూహకం సర్వత్ర ।
విటవిడంబనమెవ వేద్యధికం ।
పటువిమలమార్గసంభావనపరసుఖం ।
ఘటయితుం కష్టకలికాలె న సంత్తి ॥
దురితమిదమేన జంతునాం సర్వత్ర ।
విరసకృత్యైరెవ విశదీకృతం ।
పరమాత్మానం భవ్యవెంకటనామ ।
గిరివరం భజయితుం కె వా న సంత్తి ॥ 3౧౦

శ్రీరాగం.

పల్లవి

కాకున్న సంసారగతులేల ।
లోకకంటకములగు లోభంబులేల ॥

(చరణము)

వినికిగనవలసినను విష్ణుకీర్తనచెవికి ।
వినికిచేసిననదియె వేదాంతబోధ ।
మనికిగనవలసినను మధువైరిపై భక్తి ।
వునికింబ్రాణులకు బ్రహ్మోపదేశంబు ॥

చదువుగనవలసినను శౌరినామము దిరుగం ।
జదువుటే సకలశాస్త్రములసమ్మతము ।
నిదురగనవలసినను నీరజాక్షునికి దన ।
హృదయమర్పణసేయుటది యోగనిదుర ॥
ఆసవలశిన వేంకటాధీశ్వరునికృపకు ।
నాససేయుట పరమానందసుఖము ।
వాసిగనవలసినను వైష్ణవాగారంబు ।
వాసిసేయుట దనకువైభవస్ఫురణ ॥ ౩౧౧

దేశి.

పల్లవి

జీవుండెంతటివాడు చిత్తమెంతటిది ।
తనదైవికముగడవ నెంతటివాడుదాను ॥

(చరణము)

విడిచివోవనియాస విజ్ఞానవాసనలం ।
గడచి మున్నాడె నెక్కడివివేకములు ।
వుడుగనియ్యని మోహమిచ్చి పరమార్థముల ।
మెడవట్టినూకె నేమిటికింక నెరుక ॥

పాయనియ్యని మహాబంధమధ్యాత్మతో ।
రాయడికిందొడంగె సైరణలేలకలుగు ।
మాయనియ్యని కోపమహిమకరుణామతిని ।
వాయెత్తనియ్య దెవ్వరికింజెప్పుదుము ॥

సరిలేనియాత్మచంచలమంతరాత్మకుని ।
నేరంగ నియ్యదు దనకునేటిపరిణతలు ।
తిరువేంకటాచలాధిపుని మన్ననగాని ।
వెరసి యిన్నిటిగెలువ వెరవుమతిలేదు ॥ ౩౧౨

వరాళి.

పల్లవి

యేమిగలదిందు నెంతపెనంగిన వృథా ।
కాముకపు మనసునకు కడమొదలులేదు ॥

(చరణము)

వత్తిలోపలినూనెవంటిది జీవనము ।
విత్తువిూదట పొల్లువిధము దేహంబు ।
భక్తిసేయుటయేమి పాసిపోవుటయేమి ।
సొత్తులసుఖంబులకు వొరలుటలుగాక ॥

ఆకాశపాకాశ మరుదైనకూటంబు ।
లోకరంజకము తమలోనిసమ్మతము ।
చాకిమణుగులజూడ చంచలపు సంపదలు ।
చేకొనిననేమి యివిచెదరిననునేమి ॥

గాదెబోసినకొలుచు కర్మసంసారంబు ।
వేడివిడువనికూడు వెడమాయెబ్రదుకు ।
వేదనలనెడతెగుట వేంకటేశ్వరుకృపా ।
మోదంబువడసినను మోక్షంబుగనుట ॥ 3గ3

శ్రీరాగం.

పల్లవి

కొంచమును ఘనముం గనుగొననేల హరిందలంచు ।
పంచమహాపాతకుండై బ్రాహ్మణోత్తముండు ॥

(చరణము)

వేదములు చదివియును విముఖుండై హరికథల ।
నాదరించని సోమయాజికంటె
యేదియునులేని కులహీనుండై నను విష్ణు ।
పాదసేవకుండు వోబ్రాహ్మణోత్తముండు ॥

పరమమగు వేదాంతపఠన దొరకియు ।
సదాహారిందలంచలేని సన్యాసికంటె ।
మరిగిపసురముఁదినెడి మాలయైనను వాడె ।
పరమాత్మఁగొలిచినను బ్రాహ్మణోత్తముండు ॥
వినియుం జదివియు రమావిభునిం దలంపకవృథా ।
తనువువేపుచుండిరుగు తపసికంటె ।
చనవుగల వేంకటేశ్వరుదాసులకు వెంటంబడి ।
దిరుగు నధముండె బ్రాహ్మణోత్తముండు ॥ 3౧౪

బాళి.

పల్లవి

తెలిసియు నత్యంత దినుండె ।
తన్నుం దెలియుంగ గోరేటితెలివెపో తెలివి ॥

(చరణము)

వలచినసతి దన్ను వడిం గాలందన్నిన ।
అలరి యెట్లనుబ్బునటువలెనె ।
తలంక కెవ్వరు గాలందన్ని నామతిలోన ।
అలుగక ముదమందునదిపో తెలివి ॥

అరిదిమోహపువనిత ఆలిపై దిట్టిన ।
నరవిరై చొక్కినయటువలెనె ।
పరులు దన్ను వెలుపల నిట్లంబలికిన ।
అరలేక రతింజొక్కినదిపో తెలివి ॥

తనివోక ప్రియకాంత తమ్ములపురసమాన ।
ననయమును నటుగోరునటువలెనె ।
తనర వేంకటపతి దాసులప్రసాదంబు ।
అనిశమునుఁ గొనంగోరునదివో తెలివి ॥ 3౧౫

గుండక్రియ.

పల్లవి

పోరాకవోయి తలంపున నున్నదై వంబు ।
జేరనొల్లక పరులంజేరం దిరిగెదము ।

(చరణము)

వడింబౌరు పెనుమృగము వలలలోపలఁదగులు ।
వడివెడలగతిలేక వడఁకుచున్నట్లు ।
చెడనికర్మములలోఁజిక్కి భవముల బాధం ।
బడియెదము గాక యేపనికిం దిరిగెదము ॥

నీరులోపలిమీను నిగిడియామిషము కై ।
కోరిగాలమ్రింగి కూలఁబడినట్లు ।
జారిపోయిననేల సంసారసౌఖ్య ।
వికారంబు మోహాములం గట్టువడియెదము ॥

శ్రీవేంకటేశునాశ్రిత లోకరక్షకుని ।
భావింప దేవతాపతియైనవాని ।
సేవించుభావంబు చిత్తమొడంబడకనె ।
మీవలావలిపనుల నిట్లందిరిగెదము ॥ 3౧౬

శ్రీరాగం.

పల్లవి

సకలసందేహమై జరగుచున్నది యొకటి ।
ప్రకటింప జీవమో బ్రహ్మమోకాని ॥

(చరణము)

వసుదేవుజఠరమను వననిధికి జంద్రుడై ।
అసమానగతిం బొడమినాడితండు ।
వసుధం జంద్రుఁడు నీలవన్నఁడేటికి నాయ ।
కసరెత్తినుం గద్దు గలయంగొనంబోలు ॥

ఇనవంశమున కొకహిత కల్పభూజమై ।
అనఘుండై జనియించి నాఁడితండు ।
ననువైన సురతరువు నల్ల నేఁటికినాయె ।
పెనుఁగొమ్మలో బెంగ పెరిగికాఁబోలు ॥

తిరువేంకటాద్రిపైం దెలియచింతామణై ।
అరిదివలె బొడచూపి నాఁడితండు ।
గరిమె నదియిపుడు చీకటివన్నఁమేలాయె ।
హరినీలమణుల ప్రభ లలమికొనంబోలు ॥ ౩౧౭

ముఖారి.

పల్లవి

చిరతనుండు శ్రీవరుండు ।
పరమం భవ్యం పావనం ॥

(చరణము)

వేదమయుండు కోవిదుం డమలుండు పరుం ।
డాదిపురుషుండు మహామహుండు ।
యేదెసనేమని యేదిదలంచిన ।
నభేదమవాద మఖిలసమ్మతం ॥

నిఖిలనిలయుండు మునివరదుం డధికుండు ।
మఖముఖ శుకాభిమతరతుండు ।
శిఖరం శివం సుశీల నమతిశయ ।
ముఖరం ముఖ్యంమూలమిదం ॥

అనేకప్రదుదుం డనాదినిధనుండు ।
ఘనుండీ తిరువేంకటవిభుండు ।
దినందినం సముదిత రతికోట ।
భజనం సిద్ధాజనం ధనం ॥ ౩౧౮

సామంత్తం.

పల్లవి

యిందరికి నభయంబులిచ్చుంజేయి ।
కందువలగు మంచిబంగ్గారుచేయి ॥

(చరణము)

వెలలేనివేదములు వెదకితెచ్చిన చేయి !
చిలుకుగుబ్బలిక్రిందజేచ్చ్చేచేయి ।
కలికియగుభూకాంతఁగౌగిలించినచేయి ।
వలనై నకొనగోళ్లవాడిచేయి ॥
తనివోక బలిచేత దానమడిగినచేయి ।
వొనరంగ భూదానమొసఁగుచేయి ।
మొనసిజలనిధియమ్మ మొనకుఁదెచ్చినచేయి ।
యెనయ నాఁగేలుధరియించుచేయి ॥

పురసతులమానములు పొల్లసేసినచేయి ।
తురగంబుఁబర పెడిదొడ్డచేయి !
తిరువేంకటాచలాధీశుండై మోక్షంబు ।
తెరువుప్రాణుల కెల్లఁదెలిపెడిచేయి ॥ 3౧౯

పాడి.

పల్లవి

అందరిబదుకులు నాతనివె ।
కందువెల్లశ్రీకాంతునిదె ॥

(చరణము)

వేమరుం జదివెడి విప్రులవేదము ।
సోముకవైరి యశోవిభవం ।
శ్రీమించునమరుల జీవనమెల్ల ।
సుధామధనుని సంతతకరుణే ॥

హితవగు యిలలోని సుఖమెల్లను ।
దితిసుత దమనుండుడెచ్చినదె ।
తతి తల్లిదండ్రితానై కాచిన ।
రతి ప్రహ్లాదవరదుని కృపె ॥
అలరిన యమరేంద్రాదులబ్రదుకులు ।
బలిబంధానుకృపంబరగినవే ।
బలసి మునులయాపదలు వాపుటకు ।
బలునృపభంజను పరిణతలె ॥

పూని యనాథుల పొందుగఁగాచిన ।
జానకివిభుని సరసతలె ।
నానాభూభరణంబులు నందుని ।
సూనుండు చేసిన సుకృతములె ॥
తలకొనిధర్మము తానై నిలుపుట ।
కలుషవిదూరుని గర్వములె ।
నిలిచిలోకములు నిలిపినఘనుఁడగు ।
కలియుగమున వేంకటపతివె ॥ 3౨౦

కన్నడగౌళ.

పల్లవి

పాయక మతినుండి పరగు మేలుం గీడును ।
చేయించి కమ్మ్రె దాఁ జేయుచెవ్వరిది ॥

(చరణము)

వెలయఁజరాచరవిభుండై న విభునాత్మం ।
దలంచుఁగాక ప్రాణి దానేమిసేయు ।
తెలిపి నిమ్మ్రెలభక్తి దీపించి తనుజేరం ।
గొలుపించుకొనలేమి కొరత యెవ్వరిది ॥

కొందరు సుఖులై కొందలేక మెలగంగ ।
కొందరి దుఃఖపుకొరత యెవ్వరిది ।
అందరిమతి వెంకటాద్రివల్లభ నీవు ।
చెంది కర్మములంజేయు చేతయెవ్వరిది ॥ 3౭౧

ఆహిరి.

పల్లవి.

యెండలోనినీడ యీమనసు ।
పండుగాయె సేయంబనిలేదు మనసు ॥

(చరణము)

వానచేత కములవలెనాయె మనసు ।
గోనెంబట్టినబంక గుణమాయెమనసు ।
మానంజిక్కినకొలవంత మాయెఘనసు ।
తేనెలోపలి యీఁగతెఱగాయె మనసు ॥

గడిరాజుబ్రదుకాయె కడలేనిమనసు ।
నడివీధిపసరాయె నయమైనమనసు ।
గడకుగట్టిన పాతగతి దోచెమనసు ।
అడుసులోపలి కంబమై తోఁచెమనసు ॥

తెరువుచూపినజాడఁ దిరుగునీమనసు ।
మరుగుఁజేసిన-చోట మరుగునీమనసు ।
తిరువేంకటేశుపై దిరమైనమనసు ।
శిరిగలిగిన-చోట జేరు నీమనసు ॥ 3౭౨

భూపాళం.

పల్లవి

అలర నుతించరో హరిని ।
యెలయించి మిము భ్రమయించి నీగాలము ॥

(చరణము)

సేయరో మనుజులార చింత హరినింకనైన ।
రోయరో మీభుజియించు రుచులమీద ।
కాయమస్థిరము యీకలిమిధ్రువముచాలఁ ।
బోయెంబో యెందుకుఁగాకవోయెం గాలము ॥

మెచ్చరోమనుజులార మీరే హరికథలు ।
పుచ్చరో మీమదిలోని పోరలెల్లను ।
కొచ్చరోమనుజులార కోరికెలెల్లను మీకు ।
నిచ్చి శుభములు యివియెల్లకాలము ॥

కనరో వెంకటపతిం గన్నులుఁ దనియంగ ।
వినరో యీతనిస్తుతి వీనులునిండ ।
మనరో శ్రీహరిచేతి మన్ననలుమీరు ।
తనమీఁదిమది బుద్ధిదాఁచినగాలము ॥ 3 83

ధన్యాశి.

పల్లవి

చదివెంబో ప్రాణి సకలము గూడా ।
చదువుమీఁదివిద్య చదువడాయెగాని ॥

(చరణము)

శిరులు చంచలమని చేఁతలధ్రువమని ।
పరగుసంసారము బయలని ।
తొరలిన సుఖమెల్ల ధుఃఖమూలమని ।
యెరింగి లోభమువీడ నెరంగడాయెగాని ॥

తలకొన్నధర్మమే తలమీఁదిమోపని ।
వలసి నొల్లమి దైవవశమని ।
కలిమియులేమియుఁ గడవంగరాదని ।
తెలిసి లోభముపీడ దెలియఁడాయెగాని ॥

యేచిన పరహితమెంతయు దమదని ।
వాచవులిన్ని నెవ్వగలని ।
యీచందమున వేంకటేశుచేతలని ।
చూచిలోభము వీడంజూడడాయెగాని । 3తగ

శుద్ధవసంతం.

పల్లవి

యెందుజూచినం దనకు నిన్నియును నిట్లనె ।
కందులేనిసుఖము కలనైనలేదు ॥

(చరణము)

సిరులుగలిగినఫలము చింతంబొరలనెకాని ।
బొరిది సంతోషమించుకయైనలేదు ।
తరుణిగలఫలము వేదనలంబొరలుటెకాని ।
నెరుసులేనిసుఖము నిమిషంబులేదు ॥

తనువుగలఫలము పాతకమునేయనెకాని ।
అనువైనపుణ్యంబు అదియింతలేదు ।
మనసుగలఫలము దుర్మతిఁబొందనేకాని ।
ఘనమనోజ్ఞానసంగతి గొంతలేదు ॥

చదువుగలిగినఫలము సంశయంబేకాని ।
సదమలజ్ఞాన నిశ్చయమింతలేదు ।
యిదియెరింగి తిరువేంకటేశ్వరునిం గొలిచినను ।
బ్రదుకుగలుగును భవము ప్రాణులకులేదు ॥ 3ఐ

అహిరి.

పల్లవి

సతతమునేజేయు ననాచారములకుం గడయెక్కడ ।
మతి ననుంగని కావుము రామారామారామా ॥

(చరణము)

సేసెన నాబ్రహ్మత్యలు శిశుహత్యలు గోహత్యలు ।
ఆసలనెన్నో యెన్నో ఆయాజాడలను ।
యీసున నేనిపుడెరింగియు నెరంగక సేసెదురితపు ।
రాసులకును గడలేదిదె రామారామారామా ॥

నమలెడినావాచవులకు నానావిధభక్షణములు !
కమిలిన దుర్గంధపుశోకమ్ములు దొమ్ములును ।
జమబౌధల నరకంబులసారెకు నన్నెటువలె ।
శ్రీరమణుండ ననుంగాచె విటు రామారామారామా ॥

కపటపు నాధనవాంచలు కలకాలముఁ బరకాంతల ।
జపలపుఁదలంపుల సేతలసంఖ్యములరయంగను ।
యెపుడును నిటువలెనుండెడు హీనుని నన్నెటుగాచెదో ।
రపమున శ్రీవేంకటగిరి రామారామారామా ॥ 3 తి

కన్నడగౌళ.

పల్లవి

కరుణానిధిం గదాధరం ।
శరణాగతవత్సలం భజే ॥

(చరణము)

శుకవరదం కౌస్తుభాభరణం ।
ఆరాధనప్రియమనేకదం ।
సకలరక్షకం జయాధికం ।
సేవకపాలకమేవం భజే ॥

ఉరగశయనం మహోజ్వలంతం ।
గరుడారూఢం కమనీయం ।
పరమపదేశం పరమం భవ్యం ।
హరిం దనుజభయదం భజే ॥

లంకాహారణం లక్ష్మీరమణం ।
పంకజసంభవభవప్రియం ।
వేంకటేశం వేదనిలయం ।
శుభాంకం లోకమయం భజే ॥ 3 ఒ

సామంతం.

పల్లవి

చాలదా బ్రహ్మమిది సంకీర్తనం మీకు ।
జాలెల్లనడగించు సంకీర్తనం ॥

(చరణము)

సంతోషకరమైన సంకీర్తనం ।
సంతాప మణంగించు సంకీర్తనం ।
జంతువులరక్షించు సంకీర్తనం ।
సంతతముదలంచుడి సంకీర్తనం ॥

సామజముం గాచినది సంకీర్తనం ।
సామమున కెక్కుడి సంకీర్తనం ।
సామీప్యమిందరికి సంకీర్తనం ।
సామాన్యమా విష్ణుసంకీర్తనం ॥

జముబారివిడిపించు సంకీర్తనం ।
సమబుద్ధిపొడమించు సంకీర్తనం ।
జమళిసౌఖ్యములిచ్చు సంకీర్తనం ।
శమదమాదులఁజేయు సంకీర్తనం ॥

జలజాసనుని నోరి సంకీర్తనం ।
చలిగొండసుతదలచు సంకీర్తనం ।
చలువగడునాలుకకు సంకీర్తనం ।
చలపట్టితలంచుడి సంకీర్తనం ॥

సరళిసంపదలిచ్చు సంకీర్తనం ।
సరిలేనిదిదియపో సంకీర్తనం ।
సరుసవేంకటవిభుని సంకీర్తనం ।
సరగుననుఁదలచండి సంకీర్తనం ॥ 3 ఓ

శుద్ధవసంతం.

పల్లవి

యెదుటి నిధానమవెటుచూచిన ।
నీవదె వేంకటగిరి యనంతుండా ॥

(చరణము)

సొగిసిభాద్రపద శుద్ధ చతుర్థి ।
తగువేడుక నిందరుగొలువ ।
పగటుసంపదలు బహుళమొసంగు ।
నీవగు వేంకటగిరి యనంతుండా ॥

తొలుత సుశీలకు దుస్సీలవలన ।
వెలయ సంపదలవిముఖుండై ।
వలెనని కొలిచిన వడింగాచిన మా ।
యుల వేంకటగిరియనంతుండా ॥

కరుణంగాచితివి కౌండిన్యుని మును ।
పరగినవృద్ధబ్రాహ్మ్మండవై ।
దొరవులుమావులు ధ్రువముగగాచిన ।
హరివేంకటగిరి యనంతుండా ॥ 3 ఎ

శుద్ధవసంతం.

పల్లవి

యేమిమొరలేరు యేమిమరలేరు ।
యీమాయలంపట చిందమొందనెకాని ॥

(చరణము)

సతులుగలమేలు దాసడింజొరలనెకాని ।
సతమైన సౌఖ్యస్వస్థానంబులేదు ।
హితులుగలమేలు తానిడుమం బొరలనెకాని ।
హితవివేకము నరులకెంతైనలేదు ॥

అధ్యాత్మ సంకీర్తనలు

తనువులెత్తినమేలు తగులాయమేకాని ।
కనుగొనంగ మోగభోగముగొంతలేదు ।
ఘనముగలమేలు తా గర్వాంధమేకాని ।
ఘనుండై నశ్రీనాథుం గనుగొనంగలేదు ॥

చింతగలిగినమేలు చివుకంబట్టనెకాని ।
చింతవేంకటవిభునిఁ జింతించలేదు ।
సంతుగలిగినమేలు సంసారమేకాని ।
సంతతముంజెడని సద్గతిచేరలేదు ॥ 330

ఆహిరి.

పల్లవి

నానాదిక్కుల నరులెల్ల ।
వానలలోననె వత్తురు గడలి ॥

(చరణము)

సతులు సుతులుం బరిసరులుబాంధవులు ।
హితులుగొలువంగ నిందరును ।
శతసహస్రయోజనవాసులు ।
సుప్రతములతోడనె వత్తురుగదలి ॥

ముదుపులుజాళెలు మొగిదలమూటలు ।
కడలేనిధనము గొత్తలును ।
కడుమంచిమణులు కరులు దుర్గములు ।
వడిగొనిచెలంగుచు వత్తురు గదలి ॥

మగుటవర్ధనులు మండలేశ్వరులు ।
జగదేకపతులు జతురులును ।
తగువేంకటపతి దర్శింపగ బహు ।
వగలసంపదల వత్తురు గదలి ॥ 336

నాట.

పల్లవి

యెంతబోధించి యేమినేసిన దన !
దొంతికర్మములు తొలంగెనా ॥

(చరణము)

సతత దురాచారజడునకుం ।
బుణ్యసంగతి దలపోశినంగలిగెనా ।
అతిపాపకర్మబోధకుండై వెలయు ।
దుష్ట మతిందలపోశిన మరికలిగెనా ॥
బహుజీనహింసాపరుండై నవానికి ।
యిహపరములు దైవమిచ్చెనా ।
విహితకర్మములు విడిచినవానికి ।
సహజాచారముజరగెనా ॥
దైవదూషకుండై తిరిగేటివానికి ।
దైవతాంతరము దెల్లిసెనా ।
శ్రీవేంకటేశ్వరుం జింతింపకుండిన ।
పావనమతుడై బ్రతికెనా ॥ 33 ౨

శ్రీరాగం.

పల్లవి

యేటిబ్రదుకు యేటిబ్రదుకు ।
వొక్కమాటలోనె యలమటమైనబ్రదుకు ॥

(చరణము)

సంతకూటములె చవులయినబ్రతుకు ।
దొంతిభయములతోడి బ్రదుకు ।
ముంతనీళ్లనె మునిగేటిబ్రదుకు ।
వంతంబొరలి కడ వరలేనిబ్రదుకు ॥

మనసుచంచలమె మనువయినబదుకు ।
దినదిన గండాల దీరుబదుకు ।
తనియకాసలనె తగిలేటిబదుకు ।
వెనకముందరచూడ వెరపయినబదుకు ॥

తెగి చెండె తీపయి తినియేటిబదుకు ।
పగవారి పంచలపాలైన బదుకు ।
తగువేంకటేశ్వరుం దలంచని బదుకు ।
పొగకునోపక మంటఁ బొగిలేటిబదుకు ॥ 333

లలిత.

పల్లవి

సకలసంగ్రహము సకలసంచయము ।
అకృతసుకృతమిది హరినామం ॥

(చరణము)

సకలవేదశాస్త్రముల సారమిది ।
సకలమంత్రరాజంబునిది ।
సకల పురాణరసముల మధురమిది ।
అకుటిలపావనం హరినామం ॥

సకలతత్వ సంశయఖండనమిది ।
సకలకర్మనిశ్చయమునిది ।
సకలవిధిరహస్య ప్రధానమిది ।
అకారణహితం హరినామం ॥

సకలదేవతాస్వామిప్రియంబడి ।
సకలలోక రక్షణము నిది ।
ప్రకటఁవేంకటపతి నామాంకిత !
మ కించనధనం హరినామం ॥ 336

పాడి.

పల్లవి

కటకటా జీవుండాకాలముదోలుకరాగ ।
సటవటలనే ప్రొద్దుజరపేవుగా ।

(చరణము)

సమతనన్నియనం జదివి కడపటను ।
కుమతివై అందరింగొలిచేవుగా ।
తమిగొని ప్రేమనెంతయును గంగకుంభోయి ।
తమకించి నూతినీరుద్రాగేవుగా ॥

తనువుంబ్రాయమునమ్మి దానధర్మముమాని ।
చెనటివై కర్మలుసేసేపుగా ।
వొనరంగ మీదనొడ్డిన మొగులునమ్మి ।
దోనెలనీళ్లువెళ్లం ద్రోసేవుగా ॥

యెలమితోదిరువేంకటేశుం గొలువలేక ।
పొలము రాజులవెంటఁ బొయ్యేవుగా ।
చిలుకకువలె బుద్ధిచెప్పినం గానలేక ।
పలుమారుకేతోజుంబాడేవుగా ॥

సామంతం.

పల్లవి

అందరికాధారమైన ఆదిపురుషుఁడితండు ।
విందై మున్నారగించె విభురునికడ నితండు ॥

(చరణము)

సనకాదులుగొనియాడెడి సర్వాత్మకుండితండు ।
వనజభవాదులకును దైవంబైన తండ్రితండు ।
యినమండలమునజెలఁగేటి హితవై భవుండితండు ।
మునువుట్టినదేవతలకు మూలభూతియితండు ॥

సిరులొసంగి యశోదయింట శిశువైన తండ్రితండు ।
ధరనావులమందలలో తగం జరించె నితండు ।
నరసతలను గొల్లెతలకు జనవులొసంగెనితండు ।
అరసి కుచేలునియట్టుకులాదరించె నితండు ॥

పంకజభవునకును బ్రహ్మపదమొసంగెను యితండు ।
సంకీర్తనలాద్యులచే జట్టిగొనియె నితండు ।
తెంకిగనె కాలముం బరదేవుండయిన యితండు ।
వేంకటగిరిమీద ప్రభలవెలసిన ఘనుండితండు ॥ 33౬

నాట.

పల్లవి

కాయము జీవుండుగలనాడె తెలివయలె ।
యీయత్నములు దనకెన్నండు ॥

(చరణము)

సతతము సంసారజడుండు దానట యాత్మ ।
హితవుదెలుసుకాలమెన్నండు ।
రతిసరసముల పూరకె ప్రాయమెడలంగ ।
యితరసుఖము దనకెన్నండు ॥

యెడపక ద్రవ్యమోహితుండై తిరుగం దన ।
యిడుమపాటు మానుటెన్నండు ।
కడలేని పొలయలుకలచేతం దనదేహ ।
మిడియంగ నిజసుఖమెన్నండు ॥

శ్రీవేంకటేశునింజేరి తక్కినసుఖ ।
మేవగించుకాలమెన్నండు ।
శ్రీవల్లభునికృప సిరిగాదలంచి ।
జీవుం డీవై భవముగాంచుటెన్నండు ॥ 33౭

సామంతం.

పల్లవి

అతండె సకలవ్యాపకుం డతండె యాతురబంధువుం ।
డతండు దలంపులముంగిట నబ్బుటయెన్నండొకొ ॥

(చరణము)

సారెకు సంసారంబను జలనిధులీదుచు నలసిన ।
వారికి నొకదరిదాపగు వాడిక నెవ్వండొకొ ।
వేరిన యజ్ఞానంబను పెనుజీకటి తనుంగప్పిన ।
చేరువ వెలుగై తోచెడి చెలియింక నెవ్వండొకొ ॥
దురితపుకాననములలో త్రోవటుదప్పినవారికి !
తెరువిడె పొమ్మని జూపెడి దేవుండిదెవ్వండొకొ ।
పెరికిన యాశాపాశము పెడగేలుగఁ దనుంగట్టిన ।
వెరవకుమని విడిపించేటివిభుఁడింక నెవ్వండొకొ ॥
తగిలిన యాపదలనియెడి దావానలములుచుట్టిన ।
వెగడకుమనివడినాప్పెఁడి బిరుదింక నెవ్వండొకొ ।
తెగువయుదొప్పనుంగలిగిన తిరువేంకటవిభుండొక్కఁడె ।
సొగిసి తలంచినవారికి సురుతరువగువాడు ॥ 330

ముఖారి.

పల్లవి

యెక్కడనున్నా నితండు ।
దిక్కయి మాదెసం దిరిగెగాక ॥

(చరణము)

సరసుండు చతురుండు జగదేకగురుండు ।
పరమాత్ముం డఖిలబంధువుండు ।
హరి లోకోత్తరుం డతండె నామతి ।
సిరితోబాయక చెలంగెగాక ॥

ఉన్నతోన్నతుం డుజ్వలుండధికుండు ।
పన్నగశయనుండు భవహరుండు ।
యిన్నిటంగలిగిన యిందిరారమణుండు ।
మన్ననతో మము మనిపెంగాక ॥

మమతల నలమేల్మంగకు సంతత ।
రమణుండు వేంకటరాయుండు ।
జమళిసంపదల సరసవిభవముల ।
తమకంబున మముం దనిపెంగాకా ॥ 33౯

కన్నడగౌళ.

పల్లవి

విశ్వప్రకాశునకు వెలియాడలోనేడ ।
శాశ్వతునకూహింప జన్మమికనేడ ॥

(చరణము)

సర్వపరిపూర్ణునకు సంచారమికనేడ ।
నిర్వాణమూర్తికిని నిలయమికనేడ ।
పుర్విధరునకుగాలూఁదనొక-చోటేడ ।
పార్వతిస్తుత్యునకు భావమికనేడ ॥

నానాప్రభావునకు నడుమేడమొదలేడ ।
ఆననసహస్రునకు నవ్వలివలేడ ।
మానిహృదయస్థునకు మాటేడపలుకేడ ।
జ్ఞానస్వరూపునకు గానవిననేడ ॥

పరమయోగీంద్రునకు పరులేడతానేడ ।
దురితదూరునకు సంస్తుతినిందలేడ ।
తిరువేంకటేశునకు దివ్యవిగ్రహ మేడ ।
హరికినారాయణున కవుంగాములేడ ॥ 3౮౦

వసంతం.

పల్లవి

తలంపులోపలితలంపు దైవమితండు ।
పలుమారుబదియును బదిమైనతలంపు ॥

(చరణము)

సవతై నచదువులు సరుగదెచ్చినతలంపు ।
రవళిందరిగుబ్బలిని రంజిల్లుతలంపు ।
కవగూడంగోరి భూకాంతముంగిటితలంపు ।
తివిరిదూషకుగోళ్లం దెగటాచ్చుతలంపు ॥

గొడగువట్టినవానిం గోరి యడిగినతలంపు ।
తడబడక విప్రులకు దానమిడుతలంపు ।
పొడిశిజలనిధినిగడకూర్చి తెచ్చినతలంపు ।
జడియక హలాయుధము జళిపించుతలంపు ॥

వలపించి పురసతుల వ్రతముచెరిచినతలంపు ।
కలికితనములు చూపంగలిగున్నతలంపు ।
యిలవేంకటాద్రిపై నిరవుకొన్నతలంపు ।
కలుషహరమై మోక్షగతిచూపుతలంపు ॥ 380

పాడి.

పల్లవి

అన్నదాదినాం అన్యేషాం ।
తస్మై తస్మై తత్రచపునశ్చ ॥

(చరణము)

సతతాధ్యయననిష్ఠాపరాణాందృఢ ।
వ్రతినాంయతినాంవనవాశినాం ।
గతిరీహాస్మర్తుంతుజగత్యాంపర ।
స్థితిరియంకావిష్ణుసేవాపునశ్చ ॥

మోహినామత్యంతముష్కరాణాంగుణ ।
గ్రాహినాంభువనై కకఠినానాం ।
దేహసంక్షాళనవై దేశికోవాసదా ।
శ్రీహరిస్మరణవిశేషః పునశ్చ ॥

కింకుర్వాణదుఃఖితజీవినాం ।
పంకిలమనోభయభ్రాంత్తానాం ।
శంకానివర్వ్యతిస్సరసాకాశ్రీ ।
వెంకటాచలపతేర్వినుతిః పునశ్చ ॥ 3ర-3

సామంత్తం.

పల్లవి

దొరకునా యితనికృప తుదిపదంబు ।
అరిది విభవము లొల్లమనినాఁబొదలు ॥

(చరణము)

సొలపలర నితండు గృపం చూచు టరుదని కాక ।
యింపుసామాన్యమా యితనికరుణ ।
లంపటము ఘనమైన లక్ష్మీ కటాక్షములు ।
సంపదలు తోడనే చల్లువెదలాడు ॥

తగ నీతనిపై భక్తిదగులుటరుదనికాక ।
నగుట సామాన్యమా ననిచియితండు ।
జగదేకహితములుగ సరసతలు సౌఖ్యములు ।
దిగులువాయంగ నితండు దిప్పుదీరాడు ॥

తిరువేంకటాద్రి సిద్ధించుటరుదనికాక ।
మరుగందనునిచ్చునా మరియొకరిని ।
యిరవై నభోగములు యిష్టసామ్రాజ్యములు ।
విరివిగొని యితనిదయవెంటనేతిరుగు ॥

ఆహిరి. 383

పల్లవి

చెలినేడు తానేమి సేయునమ్మ ।
చెలియేమిసేయు నీచెలులేమిసేయుదురు ।
చెలువై నవిభుమేని చెలువింతసేయంగ ॥

(చరణము)

సతినేడి బంగారు చవికెలోఁజిత్రంపు ।
గతులెంతచూపినం గడకంటఁజూడదు ।
అతనిజూచిన మంచియబ్బరపుజూపులు ।
అతనివెంటనె యెనటుగాఁబోలును ॥
తేనియలూరేటి మంచి తియ్యని మాటలు మంత్ర ।
గానములుగా వినుపించి కడువేసరితిమి ।
వానిమాటలు విన్నవలనై న ముదమున ।
వీనులు ముద్రించిన విధముగాఁబోలును ॥
నిచ్చళపుమోమున నెయ్యముదై లువారె ।
బచ్చనచేఁతలు గుబ్బలపై నిండనొప్పును ।
అచ్చపువేడుక వేంకటాద్రీశుం డీరేయి ।
నెచ్చెలికి నిచ్చినట్టె నేరుపుగాఁబోలును ॥ 384

సామంత.

పల్లవి

యిత్తడి బంగారు సేయ నింతకు నేరుతునంటా ।
కొత్తసేతలెల్ల దొరకొంటిగానీవు ॥

(చరణము)

హీనులై నవారు నిన్ను నేర్చికొలిచిన ఘన ।
మైనపదవులంబెట్టి యెటువలెనె ।
మానక యెవ్వఁతెనై న మచ్చికందగిలి నాతోనా ।
నీపట్టి సరిసేసెగదరా నీవు ॥

కడుచాతకులు నిన్నుంగదిశి కొలిచేరంట ।
నడరి పుణ్యులంజేయు నటువలెనె ।
కడంగి యెవ్వ్వెతెనై న గాజుమాణిక్యమునేసి ।
వడిసన్ను గెరలించవద్దురా సీవు ॥

దిందుపడ మాయసేసి దేవ్రండనేగానంట ।
నందరిభ్రమలం బెట్టునటువలెనె ।
అందమైన తిరువేంకటాద్రీశుని ప్రేమ ।
చెంది నన్నుంగూడి దాచంజెల్లునా నీవు ॥ 3౪౫

బాళి.

పల్లవి

యెక్కడచొచ్చేది భవమేదియుం గడపలగానము ।
వుక్కనం బరితాపానలమూరకమండెడిని ॥

(చరణము)

హృదయవికారముమాన్పంగ నేతెరంగును సమకూడదు ।
మదనానందముచేరుపంగ మందేమియులేదు ।
పొదలినదేహ గుణంబులందో నడువంగ గతి గానము ।
బ్రదికించిన కోరికెలకుం బ్రాయముదిరిగినది ॥

కమలినయజ్ఞానంబిది కన్నులముందరఁ గానదు ।
తిమిరముపొదిగొని చూడ్కిం దెరువేమియులేదు ।
తెమలని యాశాపాశము తేరి పగ సత్వముచాలదు ।
మమకారము వెడలింపఁగ మతియెప్పుడులేదు ॥

దురితంబులు పుణ్యంబులు తోడుబడ నాత్మనుం బెనగొని ।
జరగంగ శరీరధారికి సత్కర్మములేదు ।
తిరువేంకటగిరి పతియగు దైవశిఖామణిపాదము ।
శరణనిబ్రదుకుట దప్పను సన్మార్గములేదు ॥ 3౪౬

గుండక్రియ.

పల్లవి

ప్రాణులనేరమి గాదిది బహుజన్మపరంపరచే ।
ప్రాణులుసేసిన తమతమ పాపఫలముగాని ॥

(చరణము)

హరి సకలవ్యాపకుండని అందరుఁజెప్పంగ నెరింగియు ।
పరదైవంబులం గొలువకపాయరు మానవులు ।
నరపతిభూమేలంగ భూవరు భజియింపంగనొల్లక ।
పరిసరవర్తుల వెంబడిం బనిసేసినయట్లు ॥
పొందుగ తమతమసేసిన పూజలు మ్రొక్కులుగైకొను ।
అందముగాఁ బురుషోత్తముం డాతండెకలడనియు ।
అందరు నెరింగియు యితరులం జెందుదురున్నతశైలము ।
నందక చేరువ తరువుల నందుకొనినయట్లు ॥
శ్రీవేంకటపతి యొక్కండె చెప్పఁగ జగములకెల్లను ।
దైవము నాతుమలోపలి ధనమనంగా వినియు ।
సేవింపరు పామరులీదేవుని మధురంబొల్లక ।
వావిరిఁబులుసులుచేధులు వలెనని కొనునట్లు ॥ 382

ధన్యాశి.

పల్లవి

ఘోర దురితములచే గుణవికారములచే ।
నీరీతింబడు నాకు నేదిదెరువు ॥

(చరణము)

హరిజగన్నాథు లోకారాధ్యు ।
నెఱుంగనేరని వాని కేదిదెరువు ।
పరమపురుషుని జగద్భరితనంతరావ్యాప్తి ।
నిరవు కోలుపని వాని కేది దెరువు ॥
శ్రీవేంకటేశుం దలంచినవెనక సకలంబు ।
నేవగింపని వానికేది దెరువు ।
దేవోత్తముని మహిమ దెలిసితెలియంగలేని ।
యీవివేకంబునకు నేదిదెరువు ॥ 385

ఆహిరి.

పల్లవి

యేపనులు సేసినా నిటువలెనేమో ।
యీపనికిం జొరనిపని యేటిలోపైరు ॥

(చరణము)

హరికథలమీది ప్రియమబ్బునా తొంటి తను ।
పరిపక్వమగు దపఃఫలముగాక ।
గరిమె నివి లేకున్నం గలకాలములుజేయు ।
నిరతంపుదపమెల్ల నీటిలోగ్రోత ॥

నారాయణునిభక్తి ననిచెనాధనమెల్ల ।
బారజల్లిన దానఫలమదియవో ।
కోరియివిలేకున్న కోటిదానములైన ।
పేరుకొని వరదం గలపిన చింతపండు ॥

వేంకటేశ్వరుండె దైవంబనుచు ।
జదువుంగలిగిన మంచి చదువదియేమో ।
పదిలముగ నీవిధముపట్టియ్యకునను ।
చదువుల సురులు మున్ను చదివేటిచదువు ॥ 3రా

శ్రీరాగం, జంపె.

పల్లవి

అణురేణు పరిపూర్ణుండైన శ్రీవల్లభుని ।
బ్రణుతించువారు వోబ్రాహ్మలు ॥

(చరణము)

హరినామములనే సంధ్యాదివిధులొనరించు ।
పరిపూర్ణ మతులు వోబ్రాహ్మలు ।
హరిమంత్ర వేదపారాయణులు హరిభక్తి ।
పరులైనవారు వోబ్రాహ్మలు ॥

యేవిచూచినను హరియిన్నిటంగలఁడనుచు ।
భావించువారు వోబ్రాహ్మలు ।
దేవకినందనుండె దేవుండని మతిందెలియు ।
పావనులువారు వోబ్రాహ్మలు ॥

ఆదినారాయణున ననయంబుఁదమయాత్మ ।
బొదుకొలిపినవారు బ్రాహ్మలు ।
వేడరక్షకుండై న వేంకటగిరీశ్వరుని ।
పాదసేవకులువో బ్రాహ్మలు ॥ 3x0

దేశాక్షి.

పల్లవి

సీతాశోక వినూతకవో ॥
పాతాళలంకాపతివిభాళా ॥

(చరణము)

హనుమంతరాయా అంజనితనయవో ।
వనధిలంఘనగాత్ర వాయుపుత్రా ।
యినకులాధిప నిజహితజగన్నుత ।
వనజోదరసేవకసత్వాధనిక ॥

ప్రళయాంతకరూప బలాధిప రవిఫల ।
గిళన ప్రతాపసుగ్రీవప్రియ ।
కుళక దానవసంకులవిదారణ ।
భళిభళిజగత్పతిబలుబంట ॥

పంకజాసను దివ్యపదవై భవ వో ।
లంకిణి ప్రాణవిలంఘున ।
వేంకటేశ్వరు సేవా వీరమహాధీర ।
కింకరరాయసుఖభవా ॥ 3x8

శ్రీరాగం.

పల్లవి

యిన్ని జన్మములేటికి హరిదాసు ।
లున్నపూరం దానుండినంజాలు ॥

(చరణము)

హరిభక్తులయింట యన్నము గొనువారి ।
వరుపుడై వుండవలెనన్నంజాలు ।
పరమభాగవత భవనంబులఁ జెడ్డ ।
పురుపు దానయిపొడమినంజాలు ॥

వాసుదేవుని భక్తవరుల దాసులు మున్ను ।
రోసిన యెంగిలిరుచిగొన్నంజాలు ।
శ్రీసతీశునిం దలంచినవారి దాసాన ।
దాసుండై వుండఁదలచినంజాలు ॥

శ్రీవేంకటేశుంజూచినవారి శ్రీపాద ।
సేవకుండై వుండ జేరినంజాలు ।
యీవిభుదాసుల హితులపాదధూళి ।
పావనమై సోంకిబ్రదికినంజాలు ॥ 3౫౭

ముఖారి.

పల్లవి

భోగీంద్రులును మీరుఁబోయిరండు ।
వేగనమీఁదటి విభవములకు ॥

(చరణము)

హరుండపోయిరా అజుండనీవునుం బోయి ।
తిరిగిరా మీఁదటి తిరుణాళ్లకు ।
సురలు మునులును భూసురలుఁ బోయిరండు ।
అరవిరి నిన్నాళ్లు నలసితిరి ॥

జముండపోయిరా శశియునీవునుబోయి ।
సుముఖుండవై రా సురలంగూడి ।
గుములై దిక్పతులుదిక్కులకుం ।
బోయిరండు ప్రమదాన నిన్నాహ్వ్లుబడలితిరి ॥

నారదసనకసనందనాదులు ।
భూరివిభవముల బోయిరండు ।
దూరముగాఁబోకిట్టె తొరలి వేంకటగిరి ।
జేరి నన్నిట్లనే సేవించుడి ॥ 3x3

సామంతం.

పల్లవి

అతనికెట్ల సతమైతి నొకడు ।
హితవో పొందులహితవో యెఱుంగ ॥

(చరణము)

హృదయము తలంపున నిరవై నంగదా ।
పదిలమాను లోపలిమాట ।
వెదకినచిత్తము వెరవెఱంగదు నే ।
నెదిరి నెఱుంగ నేనెమియునెఱుంగ ॥

కాలూద మనసుగలిగికదా నా ।
తాలిమి మతిలోం దగులాట ।
మేలిమిపతితో మెలంగుటేదో నే ।
నేమో నేనిపుడెక్కడో యెఱుంగ ॥

నేడని రేపని నేనెఱుంగికదా ।
పోడిమి మతిలో పొరపాటు ।
వాడె వేంకటేశ్వరుండు రాఁగలిగె ।
ఆడుజన్మమె నాటిదియెఱుంగ ॥ 3x8

కేదారగౌళ.

పల్లవి

నీవున్న-చోటువై కుంభము నెరుసులుమటి-చోరరాదు ।
పావనమనిచెప్పేది వేదముపాలించంగవలెను ॥

(చరణము)

దేవుఁడా నాదేహమేనీకు తిరుమలగిరిపట్టణము ।
భావింపహృదయకమలమె బంగారపుమేడ ।
వేవేలు నావిజ్ఞానాదులు వేడుకపరిచారకులు ।
శ్రీవల్లభా యిందులో నితరచింతలువెట్టకువే ॥
పరమాత్మానామనసె బహురత్నంబులమంచంబు ।
గరిమేలనాయాత్మె నీకు కడుమెత్తనిపరపు ।
తిరముగ సుజ్ఞానదీపమున్నది దివ్యభోగమె ఆసందము ।
మరిగితి నీ వున్నయెడల నింక మాయలం గప్పకువె ॥
నినిచిన నావూరుపులె నీకు నారదాదులపాటలు ।
వినయపునాభక్తియె నీకును వినోదమగుపాత్ర ।
అనిశము శ్రీవేంకటేశ్వర అలమేల్మంగకుం బతివి ।
ఘనుండవు నన్నేలితివింక కర్మములెంచకువె ॥ 3౫౫

రామక్రియ.

పల్లవి

మటి నేనేమిసేయంగలను మాధవ నాశక్తిగలదిదియె ।
నెఱవుగ భువిలోగలిగినవెల్ల నీసొమ్ములే కలవి ॥

(చరణము)

ధరణీధరా నాతపమనంగానేటిది ।
యిరవుగ నామనసు మీదెత్తుటయింతె నీకు । ౫౫
పరగంగ నాలోనిభక్తియనఁగా నేటిది ।
సరగున నాయాత్తుమ నీకుసమర్పణయనుఁటె ॥

నుడిగొని పై నాస్తుతియనంగా నేటిది ।
నుడిగిననానుడుగులు నీకునోరనె యప్పించితి ననుచు ।
వడిగా నేగై కొన్న వ్రతమనంగా నేటిది ।
జడియక నీవాడననుకొనుచు శరణనుచుకలది ॥

శ్రీవేంకటేశ నాశిలంబునఁగా నేటిది ।
దావతిపడక నీదాసులకు దాసుండ నేననుటింతే ।
వేవేలుగ నే బూజించె విధమనంగానేటిది ।
భావమున నలమేలుమంగపతివి ।
నీపాదములకు మ్రొక్కటయింతె ॥ 3౪౬

బాళి.

పల్లవి

నేనెంతవాడను నిన్ను నడిగినంచె ।
వీనుల నీ కథలెల్లవినుటేకాక ॥

(చరణము)

అలిగిన నలుగక యన్యులు మరి దూర ।
బలికినను మారువలుకక ।
కలచినం గలగక సరికొట్టినను ।
మూలుగనివాడుగదా ముక్తికినర్హుండు ॥

నగిననుం దా నగకనాతులెవ్వరైనఁ ।
దగిలిపెనంగినఁదగులక ।
వగచినా వగవక వ్రతముచేటిచెమంచె ।
మొగమోడకున్న వాడె ముక్తికినర్హుండు ॥

విటిచినావిఱుగక విష్ణుభక్తియెదాటున ।
వెఱపించిన మటివెఱవక ।
నెఱవై శ్రీవేంకటేశ నీపాదములెనమ్మి ।
మెఱుగులేని వాడె ముక్తికినర్హుండు ॥ 3౪౭

రామక్రియ.

పల్లవి

సకలదేవతలు నీశరీరమని సర్వేశ్వర నినుం దలంచుటమేలు ।
వికటమేల నిను యేకాగ్రబుద్ధి నీ వేడుకతోసేవించెనింకను ॥

(చరణము)

శివదుర్గరవిగణాధిప క్షేత్రపాలక సహితముగా ।
భువిలో మిమ్మును పంచపూజగాఁ బూజింతురు కొందరు ।
తివిరి యిందరును బంతినే పొత్తుల దేవరలై పొరిచూపు సేతురని ।
వివరముగా నిన్నేకొలిచితి నీవె వహించుకొని రక్షించవె ॥

బహువిద్యాధర భేతాళ బ్రహ్మరాక్షస గణాదుల ।
సహచరుంగా మిమ్ముం గామ్య కర్మముల సారె భజింతురు కొందరు ।
మహిమలుచూపుచు వేల్పులదండై మనసుల వంతులు వెదకుదురనుచును ।
విహితధర్మమని నిను శరణంటిని వెలయంగ ననుం దయజూడగదే ॥

అతిమాయాయంత్ర తంత్ర మంత్రాంతర సాధనయుక్తముగా ।
యితరులు గొందరు చిల్లర తెరువుల యెనయించి మిమ్ము నర్చింతురు ।
తతినివితమలో ననోన్య విరుద్ధములని యపాయసహితములనియును ।
గతియంటి నీ యలమేలుమంగకును పతి శ్రీవేంకటేశుండకావవె ॥ 3౫౮

దేశాక్షి.

పల్లవి

యిది నీమాయయో యింద్రజాలమో యేమియు నెఱుంగను ।
సదరపు నాకర్మవశంబుననే సంకల్పించెదనో యెఱుంగను ॥

(చరణము)

నరకములనుభవించె యప్పుడు నాయాతనాదేహంబు ।
నఱముతో నఱకుదురు యమభటులు నలియదప్పటిం జరుగును ।
సరినశిపత్రములు నాటుసమయదెంతైనా జిగిరింపుచుండు ।
వరుసం దప్తలోహా తైలంబులలో వైతురు పోవదువేనుతగులు ॥

అంతట నొకతల్లి కడుపునంబుట్టదు అతికోమలమగు మేను మోచుకొని ।
వంతుల బాల్యకౌమార్యయౌవనవయసులం బెక్కు భావముకాదు ।
కాంతలంగవయుదు రక్తమాంసములుం గమ్మటినోరును యేమిటం దనియదు ।
వింతగా నాహారంబులు గొందును వెస నాకటియును దీరదు ॥

మెఱయంగ గలలో నన్నియుగందును మేలుకాంచితేనటతాను ।
మఱచితిఁ దలంచితి సర్వాపరాధములు మఱి యన్నియు నేజేసితిని ।
తటితో శ్రీవేంకటేశ నాపాలిటి దైవము యలమేల్మంగపతి ।
గుటిగా నావిన్నప మవధరించు గోవింద గోపింద గోవిందా ॥ 3౪౯

సాళంగనాట.

పల్లవి

వెదకివెదకి చొప్పులెత్తుచును విచారించితి నిన్నాళ్లే ।
యిదివో కంటిని శ్రీవేంకటగిరియెదుటనే నీ శ్రీపాదములు ॥

(చరణము)

ఘన తులసి కాననంబులో కాపురమునేతువనంగాను ।
అనిశముబద్మవనంబునను ఆడుచునుండుదు వనంగాను ।
నిను నీదాసులు పాడేచోట్ల నెలవై యూలింతువనంగాను ।
యినమండలమున నుండుదువనంగా యీమాటవినినేను ॥

పైకొని క్షీరాంబుధిలో నెప్పుడు పవళించివుందువనంగాను ।
వైకుంఠంబున వెలుగొందుచు సర్వము భావించెవనంగాను ।
దాకొని జీవులలో నెప్పుడు నంతర్యామివై వుందువనంగాను ।
లోకము నీవై వుండుదువనంగా లోలతని మాటవిని నేను ॥

పరమయోగీంద్రులు తలపోయుచునున్న భావములో నుందువనంగాను ।
పరిపరివిధముల పుణ్యకర్మములపాయక చరింతువనంగాను ।
గరిమలనెప్పుడు అలమేల్మంగకౌగిటిలోవాడవనంగాను ।
యిరవుగ శ్రీవేంకటేశుండవనంగా యీమాటవిని నేను । 3౬౦

లలిత.

పల్లవి

యెంతటివాడవు నిన్ను నేమని నుతింతును ।
వింతలు నీ కమరకుండగావిచారించె నేను ॥

(చరణము)

పాలసముద్రములోనం బవళించివుండె నీకు ।
బాలుండవై తేనవెన్న బాతాయెనా ।
కాలమెల్లను శ్రీకాంతకొగిట నుండె నీకు ।
గొల్లవై తె గొల్లెతలంగూడ వేడుకాయెనా ॥
పరమపదమునందు బ్రహ్మమైవుండె ।
పెరిగే రేపల్లెవాడప్రియమాయెనా ।
సురులనెల్ల గావ సులభుండవై ననీకు ।
గరిమెతోడం బసులగావ వేడుకాయెనా ॥
యేప్రొద్దు ముక్తుల నెనసిపుండెనీకు ।
గోపాలురతోగూడుండగోరికాయెనా ।
బాపురె యలమేల్మంగపతి శ్రీవేంకటేశ్వర ।
యేప్రొద్దు నిట్టిలీలలే హితవాయెనా ॥ 3౬౧

శ్రీరాగం.

పల్లవి

తెలియదు నీమనసుదేవోత్తమా ।
సులభుండవని విని చొరంబారి మనసు ॥

(చరణము)

చూతును నీమూర్తినిచొప్పుగా గన్నులెదుట ।
ఆత్మ దలపోసెననుచును అలవరచుకొందును ।
నీతియెంచిచూచితేను నీవెంతనేనెంత ।
యీతల నాయగ్గలికెకునేమనుచున్నాడవో ॥

నెట్టుకొనం బూజింతు నీవునావాడవెయంట ।
పెట్టెలోన నుంచి చక్కఁబెట్టుకొందును ।
యెట్టిది నాసాహసంబు యేమిట నిన్ను మెప్పించితి ।
నట్టనడుమ నన్నెట్టు నవ్వుతావున్నాడవో ॥

నొడిగి నినుంబిలుచునోరునిండా బేరుకొని ।
యెడయకెందున్నాడవో యెక్కఁడెక్కఁడ ।
అడరి శ్రీవేంకటేశ అలమేల్మంగపతివి ।
వడినన్నేలితి వెటువంటిసుకృతివో ॥ 3ఓ-1

పాఁఠి.

పల్లవి.

సందేహమెక్కఁడాలేదు సంతోషించుకొంటినేను ।
కందువ బ్రహ్మానందము గై కొంటినేను ॥

(చరణము)

నున్నగా సంకీర్తన నానోరికిచ్చితి గనుక ।
నన్నురక్షింతువేయనుచు నమ్మితినేను ।
పిన్ననాఁడె నీవు నన్నుం బేరుకొంటివి గనుక ।
యెన్నంగ నీడేర్తువని యియ్యకొంటినేను ॥

శ్రీకాంతుండ నీమూర్తి నాచిత్తములో నిల్పంగాను ।
నాకు నీవుగలవని నమ్మితినేను ।
దాకొని లోకములో నీదాసుండనిపించఁగా ।
యీకడ నేలితివనియెఱింగితి నేను ॥

కైవసమై నీవు నాకుకలలో నానతియ్యఁగా ।
నావద్దనున్నాడవని నమ్మితినేను ।
యేవేళ శ్రీవేంకటేశయెదుటనే వుండగాను ।
పావనమైయిన్నిటను ప్రబలితినేను ॥ 3ఓ-3

సాళంగనాట.

పల్లవి

గెలిచితి భవముల గెలిచితి గామాదుల ।
యిల నీవేలికవై తివింక నేడవెఱపు ॥

(చరణము)

హరి నీకు నేదాసుండననై దొకసలిగ ।
వొరశి యచ్చుమోచిన దొకసలిగె ।
అరయబ్రసాదజీవి ననేటి దొకసలిగె ।
యిరవాయె నన్నిటనాకింక నేడ వెఱపు ॥

అట్టె నాలోన నున్నాడవనేటి దొక బలిమి ।
వొట్టి విన్నుంబాడేటి దొకబలిమి ।
గట్టిగా నీభాగవతకరుణయొక బలిమి ।
యెట్టు నేనెమిసేసినా యింక నేడవెఱపు ॥

వొట్టి నీవేగతియని వుండె నేమమొకదాపు ।
వుప్పతిల్లు నీపై భక్తి వొకదాపు ।
నేర్పున శ్రీవేంకటేశ నీసేవవొకదాపు ।
యెప్పుడు నీవె దిక్కు- యింక నేడవెఱపు ॥ 3౬౪

కుంతలవరాళి.

పల్లవి

మానరాదు నీకింక మమ్ముంగావవలెను ।
పనిపట్టి నీకు నీవె బిరుదులేవున్నవి ॥

(చరణము)

సరలి నిన్ను భక్తరక్షకుఁడని నారదుండు ।
పరువడి లోకములం బాడిపాడిచాటినాడు ।
పరగ నీయథములకు శాసనాలై వేదములు ।
మెరయుచు బ్రహ్మనాల్గు మొగములనున్నవి ॥

శరణాగత వజ్రపంజరుండని వాల్మీకి ।
సురలకు రామకథచూపి జెప్పె గుతీగాను ।
పోరి నీసుద్దులివె పురాణపత్రికలై ।
పెరుగుచు వ్యాసుల పెట్టెలలోనున్నవి ॥
తారకబ్రహ్మమవనితగం గాశిలోశివుండు ।
యేరుపరచి ప్రాణులకిప్పుడుఁ జెప్పుచున్నాడు ।
యీరీతి శ్రీవేంకటేశ యిందుకుసాక్షులునీవారలు ।
ఆరూఢి గరుడగంభమండనేడున్నవి ॥ 3ఓ౫

లలిత.

పల్లవి

పురాణపురుషా నామనోరథము పొందుగ నీడేర్చవే ।
నిరుహేతుకాడ యానిధివినివనగావిందు ॥

(చరణము)

యెపుడు ప్రసన్నుండవౌదువో యనుచుయెదురుచూతు నీకు ।
అపురూపంబగు నీసూక్తులు విన నాలింతువీనులను ।
వుపమలనిన్ను ను వశముచేసుకొన నూహింపుచుండుదును ।
చపలుండనై నీమన్ననలే యిటు సారెకుంగోరుదును ॥
సతతము నీభావముదెలుసుకొనంగ చదువులలో వెదకుదును ।
తతి నీశ్రీపాదతీర్థముగొనంగ తమకింతునేను ।
హితవరులగు నీదాసులతో ననన్నెంచుకొనంగదగుదును ।
అతిమోదంబున నిన్ను నుతించె యందులకె నేనోరూరుదును ॥
యేడనై న నీభక్తిగలుగుటకు యేప్రొద్దును నేబ్రార్థింతు ।
వేడుకతో నీసేవసేయుటకు వేళగాచియుందు ।
జోడుగా నలమేల్మంగకుంబతివై చూపట్టిన శ్రీవేంకటేశ్వర ।
జూడచూడ మము రక్షించేవని సంతసమందుచునుండుదును ॥ 3ఓ౬

సామంతం.

పల్లవి

ఆహా యేమిచెప్పేది హరి నీచిక్క– ।
ఊహాపోహాలచేత వూడిపోవు వయసు ॥

(చరణము)

చేతజిక్కినట్లుండు చెప్పినదాకజ్ఞానము ।
ఆతలంగడచితేను అట్టటుపోవు ।
ఆతిం జేసినట్లుండు నాఅడిదేహమాయుష్యము:తో ।
ఆత్మయెడశితేను అదివదలవును ॥

నిక్క–మువలెనెవుండు నిద్రించుదాక గల ।
ప్రక్క–న మేలుకొంటెను బట్టబయలు ।
దక్కినయట్లనెవుండు ధనధాన్యములు యింట ।
చక్క–ననుభవించితె సరికీసరికీయకాను ॥

సులభమువలెనుండు చూచేటియీలోకము ।
యిలంజేకొనంగోరితే నెలయించును ।
యెలమి శ్రీవేంకటేశ యిది నీకల్పితమె ।
తలపోసి మెలంగ నీదాసులెఱుంగుదురు ॥ 3&2

శుద్ధవసంతం.

పల్లవి

కాదనితోలంగరాదు కరుణించంబాడినీకు ।
వేదములుచాటిచెప్పే విశ్వవ్యాపకుండవు ॥

(చరణము)

కాచెనన్న చరమశ్లోకము నాకుంబూటకాఁపు ।
చూచి నీవేడనుండినా జూపి యిచ్చి ।
ని కాచినమ్మించెయభయకరమె నాకుంబూటకాపు ।
యేచిన నాలోని భయమెల్లండీర్చిని ॥

నీవుననున్న బుట్టించిన నిమిత్యమే పూటకాపు ।
పోవక రక్షించుమని బుద్ధిచెప్పిని ।
దేవుండవై నిలిచిన నీధీమసమెపూటకాపు ।
కేవలమై బిరుదులెక్కించి రక్షించిని ॥

పోనీక నీబంట్లుచెప్పే బోధనాకు పూటకాపు ।
యేనెపానవై నా నిన్నుయింటంబెట్ట ।
పూని శ్రీవేంకటేశ్వర పూటకాపు లిందరును ।
వీనులలో నీకుం దామేవిన్నవించేరు ॥ 3౬౮

పరాళి.

పల్లవి

అట్టెపెంచితేఁ బెరుగు నడంచితేనడంగును ॥
దిట్టలై వివేకులార తెలుసుకోరో ॥

(చరణము)

తలంచకుండగవలె తలంచితె గ్రామాదులు ।
పొలుచు నిప్పుల నెయిపోశినట్లు ।
కలుగకుండగవలె కలంగితేను మనసు ।
చెలంగి చీమలపుట్ట చిమ్మిరేగినట్లుండు ॥

యెడమియ్యకుండవలె యెడమిచ్చితె గోపము ।
విడివడ్డకోతికి వెట్టెతినట్లు ।
పొడిగట్టకుండవలె పొడిగట్టితేనాసలు ।
కడళ్లతో సముద్రము కడతేరనట్లు ॥

తగులకుండంగవలె తగిలితేభోగములు ।
జిగురుగండెం బట్టులుచిక్కినట్లు ।
తగశ్రీ వేంకటేశ్వరుఅసులిందుభ్రమయ్యు ।
జిగిమించె నమృతము చేతికిచ్చినట్లు ॥ 3౬౯

శ్రీరాగం.

పల్లవి

యింతసేయకుండితే నేనేడనుందును ।
యెంత పుణ్యమో నీకు యేమి చెప్పే దింకను ॥

(చరణము)

అట్టె నన్నుద్ధరించిన యదే నీప్రతాపము ।
వొట్టిసంపన్నుంజేసె నీ వుదారత్వము ।
గుట్టున వెనకవేసుకొనే నీపంతము ।
యిట్టినాభాగ్యమునెందు యేమి చెప్పేదింకను ।
నరకము వెళ్లంది నన్ను నీసాహసము ।
సరగజ్ఞానించేసి నీచాతుర్యము ।
మతిగించుకొనె నన్ను మతి నీవాత్సల్యము ।
యిరవాయె నావేడుక యేమి చెప్పేదింకను ॥
నన్ను లోకపూజ్యం జేసే నాడె నీదొరతనము ।
విన్నపము లాలించె నీవిచారము ।
మన్నించె శ్రీవేంకటేశ మమ్ము నీపట్టపుదేవి ।
యిన్నిట బ్రతికించితి వేమి చెప్పేదింకను ॥ 320

రామక్రియ.

పల్లవి

నేనె తలంచ నిన్ను నేరమి యేమిచెప్పేది ।
శ్రీనాథ నన్నుంగృపశేషి వోర్చుకొనవే ॥

(చరణము)

పరగం గన్నులకు రెప్పలు దాపై వుండినట్టు ।
దరిదాపై వున్నాఁడ వింతటా నాకు ।
అరసి దేహానకు ముంజేయి అడ్డమై వున్నయట్టు ।
వరుస నాకు సహాయమై వత్తువునీవు ॥

వీనులకు నెప్పుడు విని కెలంకై వున్నట్టు ।
పూనుకొని చుట్టమవై పోషింతువు ।
మానక జీవునికి మనసు దొడ్డై వున్నట్టు ।
ఆనుకో నెప్పుడుందగులై నీవున్నాడవు ॥

మలసి నాలికెకు నీమంత్రము ఫలమైనట్టు ।
అలరి నాకిటు దాతవై వున్నాడవు ।
తలకొన్న బిడ్డలకు తలిదండ్రివై వున్నట్టు ।
సులభపు శ్రీవేంకటేశుండవై వున్నాండవు ॥ 328

మధ్యమావతి.

పల్లవి

నాయంత నేవుద్దండంబున నీ నగరుబంచి సోదించంగలేదు ।
పాయక ననుమన్నించ్చి యేలుకొని ప్రకాశమాటమేలు ॥

(చరణము)

ధరలోని రూపము నీవె దాచుకొని యుండంగను ।
గరుడధ్వజమె నీగుఱుతు కనుపించెను నాకు ।
బిరుదులువొగడె శ్రుతులచేతనెపై కెఱింగితినేను ।
పరగిన నీప్రతాపతేజమే బయలుసేసెనిన్ను ॥

యెవ్వరికి నసాధ్యుండవై నీవు యేకతమున నుండగాను ।
గవ్వసేసి నిను నాకుండెలిపెను రచనల నీమహిమె ।
చువ్వన నీవిచ్చు వరదహస్తమే చొప్పు చూపంగానుఁ గంటిని ।
నివ్వటిల్లు నీకరుణ యిందరికి నిన్నిటువలెనె ముంగిటం బెట్టె ॥

శ్రీవేంకటగిరిపై రహస్యమునం జెలంగుచు నుండగాను ।
భావింప నలమేల్మంగ సంపదలె పట్టిచ్చెను నీప్రభావము ।
దైవికమునం బ్రకటించిన తొంటివుదారగుణము విని శరణు చొచ్చితిమి ।
యీవలనావల మీచిహ్నములే యింతసేసెమిమ్ము ॥ 329

అధ్యాత్మ సంకీర్తనలు

శంకరాభరణం.

పల్లవి

అటువలెనె సుజ్ఞాని యన్నిపుణ్యములుం జేసి ।
తటుకున హరికిచ్చి దానుండవలెను ॥

(చరణము)

వూరిపసులనమేపి వొప్పగించి యిండ్లకు ।
చేరి జంగిలివాడు నిశ్చింతుండై వుండు ।
తెరకాండు మోపుమోచి తెచ్చి నగరికొప్పించి ।
నేరుపుతో వెట్టివాడునెమ్మది నిద్రించును ॥

అట్టిబూరెలువండిన యాపె చేతులటచూపి ।
యింటివారి కొప్పగించి యేగినయట్లు ।
నట్టుతోడంబేరటాలు నాగవల్లియైనమీద ।
వొంటిందనలెవున మూరకున్నయట్లు ॥

కూటమివచ్చినవాడు గుంపులెల్లవిచ్చిపోతె ।
యేటివాడుంగాక తనయిచ్చనేవుండు ।
పాటించి శ్రీవేంకటేశు బట్టు యేలికెపనులు ।
గాటన నన్నించ్జేయుంగర్తయేమిగాడు ॥

323

సౌరాష్ట్రం.

పల్లవి

యిందరికంటె నెక్కుడు యెంచంగ యోగీశ్వరుండు ।
అంది కనుంగొను తనయంతర్మానెపుడు ॥

(చరణము)

చూడంగలవన్నియును చూడనీయోగీశ్వరుండు ।
బూడిదిలోకచ్చకాయె పొరయండెందు ।
యేడనై నానుండని యిచ్చెన యోగీశ్వరుండు ।
వాడలో కుమ్మరిపురువువలె నెంద్దునంటడు ॥

చెనటి యేపుణ్యమైన జేయని యోగీశ్వరుండు ।
నూనెగొల్చిన కుంచమైనశికీలును ।
వీనుల నేమైనను వినని యోగీశ్వరుండు ।
నానేటితామరపాకై నడుమందనుంతును ॥
వొడ్డిచవులుగొనని ఉత్తమయోగీశ్వరుండు ।
జిడ్డంటనినాలికై నిశ్చింతాననుండు ।
యెడ్డవలె మెలంగనియెదలో యోగీశ్వరుండు ।
దొడ్డశ్రీవేంకటేశ్వరుతోనెరమించును ॥ 328

పాడి.

పల్లవి.

యేమిటివంకసుఖము యెంచి చెప్పగావచ్చు ।
కామించక మానుటే అక్షయసుఖముగాక ॥

(చరణము)

మెలలేని పదార్థాలు వేడుకవలెనెవచ్చు ।
చెలంగినాశమునొంది చింతపుట్టించు ।
పలులంపటములెల్ల పనికివచ్చినట్టుండి ।
తలంచినట్టువడక తడబాటుసేయును ॥
సరి నాహార నిద్రలు సహజమువలెనుండి ।
అరుదై వేళలందప్పి యలయించును ।
పరుల సంగతములు భక్తితోనె వానగూడె ।
పెరిగి తగులములై పెనంపులంబెట్టును ॥
వుపకారి దానధర్మాలొడంబాట్లై మించి ।
విపరీతమై బలశి వెసరింపించు ।
యెపుడు శ్రీవేంకటేశ యివియెల్ల నీచేష్టలు ।
వుపమించి తెలిశితే వొద్దికతోనుండును ॥ 328

సులహారి.

పల్లవి

పరమాత్ముండవునీవు పరతంత్రుడనేను ।
హరినీవు సర్వజ్ఞుండవజ్ఞానము దెల్పవె ॥

(చరణము)

సంతతముసర్వలోకసాక్షివి నీవు గనుక ।
యెంత నే నెఱుంగకున్న నెఱిగించవె ।
యింతట నింద్రియములనేలెవాడవు గనుక ।
చెంతనే లోలుండనై న చేరిబుద్ధిచెప్పవె ॥
జడియ నిబంధమోచనుండవు నీవు నే ।
విడువకున్న మలిమతవిడిపించవె ।
తడయకనీవె సూత్రధారివి గనుకనె ।
నడుమం దెరువు దప్పిన దప్పనీకవె ॥
అనివిశ్వాలోచనుండవై నాడవు గనుకనే ।
గానని యర్థములెల్లం గనిపించవె ।
జానుగ శ్రీవేంకటేశ జగత్కుటించివిగనుక ।
నానావిధములను నన్నేలి పోషించవె ॥

సాళంగం.

పల్లవి

యివియె తొల్లిటివారు యెంచినడచినశాంతి ।
వివరించి కొలిచితే విష్ణుండె శాంతి ॥

(చరణము)

సకలవుద్యోగములు జాలించుటేశాంతి ।
సుఖదుఃఖములు విడుచుటేశాంతి ।
వొకరేమియిచ్చినను వొల్లకుండుటశాంతి ।
ప్రకటించిరచ్చలకువాయుటేశాంతి ॥

మహిమోదిపనులెల్ల మానియుండుఁ జుమ్ శాంతి ।
సహజబాంధవములు జారుఁజుమ్శాంతి ।
బహుకుతర్కములకుఁ బారకుండుఁ జుమ్శాంతి ।
విహితవిషయముల విడుచుఁజుమ్శాంతి ॥

ధీరకెనిశ్చింతమున నుండఁగలదెశాంతి ।
కోరకుండె సాత్వికగుణమెశాంతి ।
భారము శ్రీవేంకటేశుపై బెట్టుఁజుమ్శాంతి ।
ధీరత తోడుత గుణాతీతుండౌఁ జుమ్శాంతి ॥ 322

సామంతం.

పల్లవి

భక్తవత్సలుండవుగా భావించ నీకిదెదగు ।
శక్తినీకంతైనఁగద్దు సర్వేశ్వరా ॥

(చరణము)

నావాడవేయని వుందు నలి నీవెవ్వరికైన ।
ఆవల నందరి వాండవై వుండుదువు !
భావించ నిందుకొఁకా బహురూపుండవై తివి ।
వేవేలు శిరసులతో విశ్వమూరితి ॥

నీపేరు నానాలికపై నెలకొనె యీరీతి నే ।
దాపై యిందరి నోళ్లం దగిలున్నవి ।
యేపున బెక్కునామము లిందుకా పెట్టుకొంటివి ।
వోపి నానాశబ్దములతో నుర్విధరా ॥

యేలికెవు నాకని మెంచుకొంద్దునేపొద్దు ।
యీలీల నందరికి నేలికవట ।
తాలిచితి వసంతావతారాలు నివి పనికొ ।
వేళతో నానాగతిశ్రీవేంకటేశ్వరా ॥ 325

సామంతం.

పల్లవి

భావించనేచినవారి భాగ్యముకొలదిము క్తి ।
శ్రీవల్లభుండె జీవన్ము క్తి ॥

(చరణము)

చూచితలంచెవారికి సులభాననుండుము క్తి ।
కాచుకున్నవారికి గలదుము క్తి ।
చేచేత నందుకొంచె చేరువనే వుండుము క్తి ।
యేచికొలిచితె దనయింటనుండుము క్తి ॥
తగిలిసాము శేశితె దనలోనున్నదిము క్తి ।
పగ లేకుండితె భూమిపై దెము క్తి ।
నొగలక నుడిగితే నోరనె వున్నదిము క్తి ।
బగివాయకుండితే బట్టబయిటనెము క్తి ॥
ధరియించుకుండ్డితె తనువుపై నుండుము క్తి ।
అరశితె గురుస్మరణందుండుము క్తి ।
యిరవై శ్రీవేంకటేశు నెప్పుడు శేవించ్చితేను ।
దొరకి పుణ్యులకు నెదుట నుండుము క్తి ॥ 32ఎ

గుజ్జరి.

పల్లవి

యీయీయీ యీయీయీ యీయీరీతి ।
నాగుణముయిదె నాయందెతగిలెను ॥

(చరణము)

మనస్సున నే నినుఁదలంచి ।
మాటలంగొసరుదును ।
వొక్కొకపరి ।
వినయముతో నీకువేవేలుమ్రొక్కులు మ్రొక్కుదును ।

వొక్కొకపరి ।
మనంబగుభక్తిని బయలు ।
కౌంగిట నలముదును వొక్కొకపరి ।
తనియక వేడుకతోను దైమానినుంబొగడుదును ॥
జగత్తున నేనినువెదకి సారెకునవుదును ।
వొక్కొకపరి ।
పగటున నీనామములు పాడుచుం జెలంగుదును ।
తగులుచు నినుంబూజించి తగం బ్రియమునంజొక్కుదును ।
వొక్కొకపరి ।
నిగమములను నిన్నువిని నీరజనాభా వెర వెరగందుదును ॥
అంతట నీమహిమగని అటునీదాస్యమే కోరుదును ।
వొక్కొకపరి ।
చెంతల నీదాసులంజూచి సేవసేసి నిను నడుగుదును ।
వొక్కొకపరి ।
అంతరంగమున శ్రీవేంకటేశ ।
అలమేల్మంగతోఁబొడచూపితివి ।
సంతసమునసే నీపాదములకు శరణుచొచ్చి ।
నేబ్రదికితిని ॥ ౩౮౦

లలిత.

పల్లవి

కొసరితినోఁ బెనంగి గునిశి మోక్షమడుగ ।
వెసనీబంట్ల నింతె నీవె దిక్కునాకు ॥

(చరణము)

బలిమిని బిడ్డండై న బ్రహ్మంతవాడనా ।
అలసముద్రుండుమామ యంతవాడనా ।
చలువై న నీమఱంది చంద్రు నంతవాడనా ।
యెలమి నీతో బుట్టినయింద్రునంతవాడనా ॥

చనవున మీతండ్రి కస్యపునంతవాడనా ।
అనుజుండై న లక్ష్మణునంతవాడనా ।
మనవికి మీబావ ధర్మజునంతవాడనా ।
అనుంగుందాతై నభీష్మునంతవాడనా ॥

నునికై నయల్లుండభిమన్యునంతవాడనా ।
అనిరుద్ధుండు మనుమండంతవాడనా ।
ఘనుండ శ్రీవేంకటేశకల్పించి నీవాడించ్చుంగా ।
పనివూనిమెలగేటి ప్రతిమెనునేను ॥ ౩౮౧

సాళంగనాట.

పల్లవి

కావకుంటె నేదిగతి కమలాక్షా యిందరికి ।
నీవే వుపకారివై నిలిచితిగాక ॥

(చరణము)

జీవురిడిరెకొంటుకు శ్రీరంగవేంకటాద్రి ।
దేవభూములందు నీదివ్యమూర్తులు చూపి ।
వేవేలు నీగుణములు వేదశాస్త్రములందెల్పి ।
యీవలరక్షించేవు నిన్నే మనినుతింతుము ॥

అంతట బాదతీర్థములై న గంగాదినదులు ।
పొంతనె యేడేడకు పుణ్యపురుషులనిల్పి ।
వంతదీర నేకాదశిప్రతాచారాలుగల్పించి ।
యెంతెంతప్రయాసపడే విదేపనై నీవు ॥

నానావిధమంత్రపు నీనామజపముగల్పించి ।
ధ్యానము యజ్ఞము మొదలై న పూజలు గడించి ।
యీనెపాన శ్రీవేంకటేశ బ్రదుకుమనుచు ।
కానుకగొనియిచ్చేవు ఘనవరములను ॥ ౩౮౨

గౌళ.

పల్లవి

వేడ విచారాలువద్దు విష్ణుండితండె ।
యెడయనివరములిచ్చి నీ దేవుండె ॥

(చరణము)

ముంన్ను బలభద్రునికి మూర్తియై నిలిచినవాడు ।
సన్నిధై మునులచేఁబూజగొన్నవాడు ।
బెన్ను మీర శేషాద్రికి శిఖరమైయున్నవాడు ।
యిన్నిటికెక్కుడైన వాడిదేవుండె ॥

చదువులలోఁజెప్పి స్వయంవ్యక్తమైనవాడు ।
కదిశి గుహుని సేవగైకొన్నవాడు ।
వెదకంగా సురలకువిశ్వరూపై యున్నవాడు ।
యెదుటఁగానంగవచ్చె నీ దేవుండె ॥

తొండమాంజక్రవర్తితో మాటలాడినవాడు ।
నిండుకొనిపెద్దలకు నీడైనవాడు ।
అండనె శ్రీవేంకటేశుండలమేలుమంగతోడ ।
యెండనీడ కన్నుల వాడిదేవుండె ॥ 3ర3

కాంబోధి.

పల్లవి

అటుగాన శరణంటె అపరాధములెంచకు ।
తటుక్కున బ్రదికించి దయంజూడవె ॥

(చరణము)

యెంచరాని నేరములు యిన్నిఁజేసి యేలికెకు ।
వంచనతో బ్రొక్కితే భావముగరంగు ।
పొంచి పొంచి వెగటుగాబోరినవాడైనను ।
మంచిమాటలాడితె సమ్మతి హితుండౌను ॥

ఆనాజ్ఞ దోశినట్టి యాతండ్రైన యేలికకు ।
కానిక చేతికిచ్చితే గరుణపుట్టు ।
మొనముతో సొమ్మెల్లాముచ్చిలించి తినివచ్చి ।
ధీనతతో లెంకయ్తే దిగులెల్లఁబాపును ॥

వాలాయించి దూరుచేశివచ్చినైనా యేలికకు ।
వేళగాచి కొలిచితే వేడుకవుట్టు ।
యీలీల శ్రీవేంకటేశ యేజాతివాడైనను ।
మూల నీముద్రమోచితె మునుపే రక్షింతువు ॥ ౩౮

బాళి.

పల్లవి

యితండె బ్రహ్మస్వరూప మితండె పరతత్వము ।
యితండె స్వయంవ్యక్తమితనితలంచుండె ॥

(చరణము)

హరి వేంకటాద్రినుండునని పురాణములు చెప్పు ।
పరమేష్ఠికి విశ్వరూపము చూపెనందురు ।
సరుసనే జనులకు స్వప్నములో మాటలాడె ।
పరుషలకు వరాలుపై పైనిచ్చెను ॥

మునులుపూజించిరట మున్నెయామూర్తిని ।
సనకాదియోగీంద్రులిచ్చటనె వేదకిరట ।
యెనలేనిమహిమలు యెప్పుడునుంగలవట ।
ఘన దివ్యజ్ఞాన సిద్ధిగలవాడట ॥

అలమేల్మంగపురమందుగాపురమున్నది ।
యిలశ్రీవేంకటేశుండితండై వున్నాడు ।
తలంప నితనిపేరేధరించ్చిరి లోకులెల్ల ।
తెలుసుకొంటె దానెద్రిష్టదేవుండు ॥ ౩౯

గుజ్జరి.

పల్లవి

యెక్కడ పోయెనో జాతస్మరత్వము యేమిసేయంగలవాడను నేను ।
దిక్కు నీవె హరిననున్నంగాచుటకు దేవదేవ యింకబోధించవే ॥

(చరణము)

తిరముగ జన్మాంతరమున సంప్పాదించిన సుజ్ఞానంబున ।
స్మరించి యీపుట్టుగున గడమనె సాధించెదనని యంటెనా ।
అరయం దల్లిగర్భంబున వెడలినయపుడె అన్నియుమఱచితిని ।
ధరలోపలనే విడువకత్రావిన మరులుంబాలు ననుమక్కుంజేసెను ॥

అంతటనేఁబెద్దవెరిగి బుద్దెటింగి అటు నీమాయాప్రపంచమునను ।
చేతల బహువిధసృష్టిలోదగిలి చిక్కువడుచు నేబ్రమశితిని ।
చింతించి నేమతివెక్కులు చదువుచు చిత్తములో బహుసంశయములోబడి ।
అంతటనంతట జరగి జరగి కడునజ్ఞానముపాలైతిని ॥

ముదిశిన పిమ్మట లోభమోహాములు ముంచుకొనంగ నటులోలుండనైతి ।
వదలక భువిపై బ్రహ్మదేవుండటుప్రాశిన ప్రాతలు నిజమాయె ।
చెదరక యలమేల్మంగ విన్నపము చేకొని శ్రీవేంకటేశ కాచితివి ।
బ్రదికితి నింక నాచార్యునియానతి ఫలియించెను నాభాగ్యమువలన ॥ 3౮

బాళి.

పల్లవి

సంగరహితుండై సంగాక శాంతమాత్మ కేలగలుగు ।
సంగతెఱంగనట్టి వారిజాడలూరకుండునా ॥

(చరణము)

వెలయ నన్నుపొంతనున్న వెన్న గరంగకేలమాను ।
పెలుచంజల్ల తోడిపాలు పేరకుండునా ।
అలరి యరడువద్దితీగె అంటంబారకేలమాను ।
చెలులసరసనున్న వారి చిత్తమూరకుండునా ॥

బెరశి యినుముతోడియగ్ని పెట్టు వడకయేలమాను ।
విరులతేనెచూచి తేటివిడువనేర్చునా ।
వొరసి యుల్లింగూడికప్రముగె గంథమేలమాను ।
శిరులతోడమెలంగువారు చింతలేక వుందురా ॥

వూరిచవుటనేల జలములుప్పనుండకేలమాను ।
వూరుంగాయకదవ బెట్లువురులకుండునా ।
కోరి శ్రీవేంకటేశుకొమ్మ యలమేలుమంగ ।
జేరకున్న వారి కతలు చెప్పనెట్టువచ్చును ॥ 3ూ2

మలహరి.

పల్లవి

మరవంగనియ్యదు రేచును మాయాప్రపంచమిదివో ।
తెఱంగింకనేదో తెలియదు దేహము మోచినను ॥

(చరణము)

యెక్కడి మనోరథంబులు యెన్నోతలఁపునంబారును ।
తక్కక భుజించి యేకాంతంబున నున్నపుడు ।
చొక్కపుచుట్టరికంబులు చుట్టుక యింట్టికి వచ్చును ।
గ్రక్కున సంసారబంధము కట్టుకొనినయంత ॥

పెనగొని పంతపుమాటలు పెక్కులునోరనువెడలును ।
గొనకొని నలుగురిలోపలం గూరుచుండినవేళ ।
వనితలు వద్దనేవుండ్డి వావులుతానె కూడును ।
మనసొడంబడి తనలో గామముమిక్కుటమైన ॥

చేతులంబెనగొని కర్మము చేతలుయేమో సేయించు ।
యెతులరాజ్యమదంబున నెనశిన సమయమునా ।
యీతల శ్రీవేంకటేశ్వర యేలితివిటు ననునీవే ।
కౌతుకముగ శరణాగతికాచును మమ్మెపుడు ॥ 3ు్ర

సామంతం.

పల్లవి

నేనె భాగ్యవంతుండను నీకృపగలిగెను నాకు ;
జ్ఞానమిచ్చితివి నేసంసారము సేయంగాను ॥

(చరణము)

పుట్టుదరిద్రుండై వున్నప్పుడు వచ్చినసంపద ।
అట్టె వేపచేదుడాగె యప్పటితీపు ।
దట్టమై యాకలిగొన్నతఱిగలయాహారము ।
గట్టి గాజవియైనట్టు గలిగె నీభక్తి ॥
చిక్కులేక భీతివాశిన మిాదిసంతోషము ।
నిక్కపురోగము మానినసౌఖ్యము ।
మిక్కిలి యప్పులు దరిమెరసె దొరతనము ।
గ్రక్కున నాకబ్బినట్టు గలిగె నీభక్తి ॥
జడిసి యెండదాకిన సమయమందలి నీడ ।
అడవిలోపల సహాయమైనతోడు ।
అడరి దొరకినట్టు అట్టె శ్రీవేంకటేశ ।
కడంగి నీకృపవల్లంగలిగె నీభక్తి ॥ 3వ్ర

వరాళి.

పల్లవి

ఆమూరితియే యీమూరితి అందునిందు భేదము లేదు ।
సామార్కనేత్రుండ విశ్వరూపములు చూచినవారమే మునుయేము ॥

(చరణము)

బలిమితోడ వత్సాపహరణమున బ్రహ్మకుని మాయ చూపితివి ।
విలసిల్లంగ రణభూమిని నరునకు విశ్వరూప మటుచూపితివి ।
అలరిని నీరూపు జలమధ్యంబున అక్రూరునకటుజూపితివి ।
చెలంగి కుమారస్వామికి నారూపు శ్రీవేంకటగిరింజూపితివి ॥

దైవికముగ దుర్యోధనునభను ప్రతాపము నీరూపు చూపితివి ।
ఆవిధముననే నీరూపము దక్కు-నాశ్రమమున నటుచూపితివి ।
నీవిధమెఱంగని భీష్మకు నీకు మఱి నిర్మలరూపము చూపితివి ।
శ్రీవేంకటగిరి నారూపంబెచేరి పరుషలకుంజూపితివి ॥

పుట్టినపుడె వసుదేవునకు చతుర్భుజములని రూపు చూపితివి ।
జట్టిగ గొల్లెతలకు రూపము రాసక్రీడలలో జూపితివి ।
యిట్టె నారదునకు ద్వారకలో యింట్లింట నీరూపు చూపితివి ।
పట్టుగ శ్రీవేంకటేశ్వర అరూపమె మాకీప్పుడు చూపితివి ॥ 3:0

సామంతం.

పల్లవి

దైవమా నీతప్పు లేదు తలంచేవారి భాగ్యమె ।
వేవేలుగా నుతియించి వేదములే నిన్నును ॥

(చరణము)

నీవు గలవనే చోట నీగుణములుఁగలవె ।
నీవు లేనిచోట నిర్గుణమౌను ।
భావించితె మనసులోంబరగు నీసాకారము ।
ఆవలనిన్నుంగాన నిడడే నిరాకారము ॥

యెటెంగి కనుగొంచెను యీజగమెల్ల నిజము ।
యెఱంగక మఱచితె నింతామిథ్య ।
వుఱకభక్తిసేసితేను నుండునందు భేదము ।
నెఱయనొల్లకుండ్డితే నిలుచున భేదము ॥

తపము ఫలించెనంచె దండనుండు మోక్షము ।
యెపుడునిష్ఫలమంచె యెన్నండు లేదు ।
కృప నలమేల్మంగకధిప శ్రీవేంకటేశ్వర ।
కపటములింకనేల కావవెయిందఱిని ॥ 3౯౧

లలిత.

పల్లవి

కటకటా యీయాత్మలే గతి నీడెరగలరు ।
యిట్టు నీకుశరణంటె యిట్టె రక్షింతువు ॥

(చరణము)

చేరి నీమహిమ చిరజీవులనడిగేమంటె ।
ఆరీతి జీవులు బ్రహ్మాదిదేవతలింతె ।
వారుం దమపుట్టినయివ్వలగానితొల్లింటి ।
నీరూప మింతింతని నిశ్చయింపలేరు ॥

అందరికి శ్రుతులే ఆధారమనాదినుండి ।
పొందుగా నడిగేమంటె పొడచూపవలియును ।
కంద్దువరుషుల పాఠక్రమములవచ్చెనింతె ।
అందరియర్థములు నిశ్చయములు సేయ లేరు ॥

అదిగాన యెంచి సనకాదులు శుకాదులును ।
మొదలనే నినుంగొల్చి ముక్తులనిపించుకొనిరి ।
అదనందక్కున వుపాయముల నింతవున్నదా ।
పదిల యలమేల్మంగపతి శ్రీవేంకటేశా ॥ 3-3

బౌళిరామక్రియ.

పల్లవి

యింతమాత్రము మానె మనిందుని కేమిగూడిని ।
చెంతధర్మమునకు రక్షించేవు నీవు నన్ను ॥

(చరణము)

పిడికెడు బియ్యమె పేదరికంబగువేలిమి ।
తోడింబడ సంధ్య మూడుదోశిళ్లునీళ్లు ।
నుడిగి జపమువేళ నూటయెనిమిదెంచ్చేది ।
తడుపుకొనేది తీర్థస్నానములన్నియును ॥

వూరకయా కలిగొని వుండేది మావ్రతములు ।
నిరసపుటాహారాలు నిష్టలెల్లను ।
వూరందోటలపువులొగి దేవపూజలు ।
గొరవైనబ్రతుకులు కోరేటి తపములు ॥

బలసాకుతిలటు దభ్భలు పితృపూజలు ।
పలుకకుండేది మాబలుమోనము ।
యిలపై శ్రీవేంకటేశ యిందు నిన్ను మెప్పించేమా ।
కలిగినదిమాకు నీకరుణెకాకా ॥ 3-3

సామంతం.

పల్లవి

యెట్టుదోయవచ్చు వినినెంతటి వారికైనను ।
పట్టి నీకు శరణంటె బ్రదికింతువు గాక ॥

(చరణము)

మాలతనమునంటిది మతిందగులుంగామము ।
అలరిముట్టు వంటిది యంటుంగ్రోధము ।
కేలినొదిగించు నెంగిలివంటిది లోభము ।
వాలాయించి యెందుండైనావచ్చునులోకులకు ॥

చుట్టి మధ్యమువంటిదె చొక్కించు మోహము ।
వట్టిమాంసము వంటిది వయోమదము ।
పుట్టిన భ్రమవంటిది పొదిగిన మచ్చరము ।
వుట్టిపడి నోరూరించు నూరకె ప్రాణులకు ॥

గోడమఱంగువంటిది గుట్టు తోడిసంసారము ।
విడని కట్టువంటిది వేడుక యాశ ।
యీడనె శ్రీవేంకటేశ యేలితివి నీదాసుల ।
జాడదప్పనియ్యవు యీచందము జీవులదై ॥ 3-4

శంకరాభరణం.

పల్లవి

తనమనసే తనకు తారుకాణ వచ్చుగాక ।
విను కలి పరబుద్ధి వీనులంబట్టినా ॥

(చరణము)

చుట్టమైనవాడు తన చోటికి నమ్మికే గాక ।
వెట్టివాడు సతమూనా వేగినంతను ।
అట్టి తనయింటియన్న మాకటికొదగుంగాక ।
పొట్టం బొరుగువిందులు పొద్దు దప్పకుండునా ॥

వాడికైయైన యిల్లాలు వంశమునకెక్కుంగాక ।
కూడగొట్టుకాంత తనకులమయ్యెనా ।
వాడలో మంచిగుణము వాసివన్నెండెచ్చుగాక ।
యేడనైనా యపకీర్తి హీనమెకదా ॥

యెక్కువ హరింగొల్చితే నిహపరములిచ్చుంగాక ।
తక్కిన దేవతలింతటిక్కో పేరా ।
చక్కని శ్రీవేంకటేశుండు సర్వాంతరాత్మకుండు ।
తక్కక మనుజులాల తలంచి బ్రదుకరో ॥ 3=x

శ్రీరాగం.

పల్లవి

యెట్టు వేగించేదిందుకె గురేశితరకాండ్లు ।
వెట్టిపేమి సేయుమంటా వెన్నడించేరిపుడు ॥

(చరణము)

వొంటికాలం గుంట్టిగకుంట్టి వూరిబండెలకుంజిక్కి ।
పంటదాకా దున్నె నొక్కపసురము ।
గంటు గంటు లాకలొత్తి కల్లలనడిమిపంట ।
కుంట్టివాడు గావలుండి కుప్పలేరుపరుచె ॥

కలదిక్కు-మంచము కన్నవారెల్లంబండేరు ।
తలెతోదొగ్గినంబ్బలిదావకూళ్లు ।
వెలంగంతలకొంపలు విడుంబట్లుచూపేరు ।
తలవరులెందులోన దప్పువెదకేరు ॥

వొళ్లుచెడ్డవాడొకండు వుభయమార్గము గొని ।
కల్లదొరపుట్టుభడి కడుంగట్టిని ।
చల్లని శ్రీవేంకటేశ సకలలోకపతివి ।
యిల్లిదే నీశరణంటిమిందరినింగావలె ॥ 3-6

లలిత.

పల్లవి

తప్పదు తప్పదు దైవముకృప యిది ।
ముప్పిరి నింతా ముకుందుడే ॥

(చరణము)

వెక్కసపుమతి వెలుతులుదేరిన ।
నెక్కడచూచిన నీశ్వరుండె ।
గుక్కక యాసలు గోసి వేశినను ।
నిక్కమడుగడుగు నిధానమె ॥

పొంచి శరీరపు భోగములుడిగిన ।
చుంచుబొపములు సుకృతములె ।
దంచేటివిషయపు తగులమింబొసిన ।
యెంచి చూచినను యిహామే పరము ॥

శ్రీవేంకటపతి సేవె కలిగిన ।
వేవేలు వగలువేడుకలె ।
చేవదీరె సందియములేదిదె ।
భావమునమ్మిన ప్రపన్నులకును ॥ 3-8

బాళి.

పల్లవి

దేవ నీవి చేదెంచుకు దీనికింగా నింతయేల ।
యేవేళ మాయెరుకలు యెందుకుంగొలుపును ॥

(చరణము)

యెవ్వరివశములు బుట్టిరింగినదచె మన ।
యివ్వల నారాయణ నీవియ్యకలేదు ।
దప్పు చేరువ మనసు యిచ్చయితే గనక ।
రవ్వగ మృగాదులెల్ల రాజ్యమేలనేరవా ॥
సారెకు నిన్నుందలపించ జంతువులవశమా ।
కేరి నీవు జిహ్వంబలికించగాగాక ।
యీరీతి లోకమెల్లం దమయిచ్చకొలందులనయితే ।
దూరానగొక్కరలు చదువవా వేదాలు ॥

యిందరి పాపపుణ్యాలు యిన్నియు నీచేతలే ।
కందువ స్వతంత్రులుగారు గాన ।
చందపు శ్రీవేంకటేశ శరణంటినిదె నీకు ।
చెంది నీవెకాతుగాక చెంతటనువలెనా ॥ 3-5

సామంతం.

పల్లవి.

పరుసమొక్కటెకాదా పయిండిగా జేసేది ।
అరయ లోహమెట్టున్నా నందుకేమి ।

(చరణము)

వనజనాభునిభక్తి వదలకుండినజాలు ।
మనసు యెందుదిరిగినా మటియేమి ।
మొనసి ముద్రలుభుజముల నుండితేజాలు ।
తనుపెంత హేయమైన దానికేమి ॥

శ్రీకాంతునామము జిహ్వాదగిలితెజాలు ।
యేకులజుండై నను హీనమేమి ।
సాకారుడై న హరిశరణుచొచ్చినఁజాలు ।
చేకొని పాపములెన్ని చేసిననేమి ॥

జీవుండెట్టున్న నేమి జీవునిలోయంతరాత్మ ।
శ్రీవేంకటేశునకాచింతయేమి ।
యేవల నంబరమైన యిహమైన మాకుఁజాలు ।
కైవశమాయె నతండుకడమలించేమి ॥ ౩౯౬

భూపాళం.

పల్లవి

మిన్నక వేపాలు మాని మేలుకోవయ్యా ।
సన్నల నీయోగనిద్రచాలు మేలుకోవయ్యా ॥

(చరణము)

ఆవులు పెయులకుంగా నటించి చిదుకవలె ।
గోవిందుండ యింక మేలుకొనవయ్యా ।
ఆవలి వలిపడుచులాటలు మరిగివచ్చి ।
త్రోవగాచుకున్నారు ప్రొద్దున మేలుకోవయ్యా ॥

వాడల గోపికలెల్లావచ్చి నిన్నుముద్దాడం ।
గూడియున్నారిదె మేలుకొనవయ్యా ।
తోడనె యశోద గిన్నెతో బెరుగువంటకము ।
యీడకుండెచ్చిపెట్టె నింక మేలుకోవయ్యా ॥

పిలిచినందగోపుండు పెరుకొనియుదె కన్నుం ।
గొలుకులువిచ్చి మేలుకొనవయ్యా ।
అలరిన శ్రీవేంకటాద్రిమీది బాలకృష్ణ ।
యిల మావాటలు వింటువింక మేలుకోవయ్యా ॥ ౪౦౦

పాడి.

పల్లవి

యిందునుండ మీకెడలేదు ।
సందడిసేయక చనరో మీరు ॥

(చరణము)

నాలుక శ్రీహరినామంబున్నది ।
తూఁచుంబారరో దురితములు ।
బారిభుజంబునచక్రంబున్నది ।
తాలిమి భవబంధములటుదలరో ॥

అంతర్యామై హరివున్నాఁడిదె ।
చింతలువాయరో చిత్తమున ।
వింతలజెవులను విష్ణుకథలివిగో ।
పొంతంగర్మములు పోరోమీరు ॥

కాపయి శ్రీవేంకటపతి పేరిదె ।
నాపై నున్నది నయమునను ।
కోపపు కామాదిగుణములార మీఁ ।
రేపున కడంగడ నెండై నంబోకో ॥

రామక్రియ.

పల్లవి

నీయాజ్ఞ దలమోచి నీదేహధారినై తి ।
యీయెడ గోవిందుండ నేనీడే రెడెట్లో ॥

(చరణము)

తనువు ఖేసరినాను తలంపువెసరదు ।
ధనముగడించేటి తరితీపున ।
చెనకి మగండువిడిచిన మామవిడువని ।
పనియాయె హరి నాబ్రదుకుజాడయెట్లో ॥

ప్రాయముముదిశినను భావముముదియదు ।
వేయైన సంసారవిషయాలను ।
వోయయ్య కలివోసెనా వుట్లదిక్కు-చూచేడె ।
మాయదాయనింక నామనసుజాడెట్లో ॥

కడలేని నావిధులు కన్నులారంజూచి నీవు ।
నడుమ శ్రీవేంకటేశ ననున్నేలితి ।
నొడుగులు డప్పినను నోముపలముదప్పని ।
అడియాలమచ్చెనాకు నానతిచ్చితెట్లో ॥ ర౦౨

భూపాళం.

పల్లవి

మేదిని జీవులంగావ మేలుకోవయ్యా ।
నీదయ మాకెల్లరకు నిద్ర మేలుకోవయ్యా ॥

(చరణము)

తగుగొపికలకన్ను దామరలువికసించె ।
మిగుల సూర్యనేత్రుండ మేలుకోవయ్యా ।
తెగువరాక్షసులనే తిమిరమువిరియంగ ।
నెగడిన పరంజ్యోతి నిద్ర మేలుకోవయ్యా ॥

ఘనదురితపు నల్లంగలువలు వికసించె ।
మినుకుశశివన్నుండ మేలుకోవయ్యా ।
పనివడి వేదాలనెవకులెల్లంబలుకంగ ।
జనక యాశ్రితపారిజాత మేలుకోవయ్య ॥

వరలక్ష్మి కుచచక్రవాకములొండొంటిరాయ ।
మెరయు దోషారహిత మేలుకోవయ్య ।
పోరశి నీవు నిత్యభోగములు భోగించ ।
నిరతి శ్రీవేంకటేశనెండు మేలుకోవయ్యా : ర౦౩

లలిత.

పల్లవి

ఆతుమ సంతసమెట్టుటది యెఱుకా తా ।
నేతెరువునొల్లకుండుటిదియే యెఱుకా ॥

(చరణము)

ముంచినబంధములలో మునుంగుచు నడక తా ।
నంచలవిడందన్నుటది యెఱుకా ।
చంచలపువిషయాల సగ్గుచు ముగ్గుచుగాక ।
యెంచిహరిందలపోయుటిదియే యెఱుకా ॥

పాయనియర్థములకు బంట్లుబంటై తిరుగక ।
ఆయతమై మోసపోనిదది యెఱుకా ।
ప్రాయపుగామినులతో బలుమారుజేయుపొందు ।
హేయమని తలపోయుటిదియే యెఱుకా ॥

ధరమీదంగల ప్రాణితతులనోప్పించక ।
అరయంగ సముండగుటది యెఱుకా ।
గతిమల శ్రీవేంకటపతిదాసుండై ।
యిరవొంద సుఖించుటిదియే యెఱుకా ॥ ౪౬

రామక్రియ.

పల్లవి

యిందిరానాయక యిదె వోమాపాటు ।
చెండె నీవే గతి చేకొనవయ్యా ॥

(చరణము)

తీసెంగొరికతిదివులోకవంక ।
లాసె సంసారలంపటము ।
మూసెం గర్మమునుకొని పరచింత ।
నేనేదేమింక జెప్పేదేమి ॥

వంచినాసలు వలశినచోటికి ।
పొంచి దుర్గుణభోగములు ।
ముంచి యీవనమోహాంధకారము ।
యెంచేదేమి సోదించేదేమి ॥

యెటింగి జిత్తము యించుకించుకనిన్ను ।
మఱవని నీపై భక్తిమరినుండగా ।
నెటి శ్రీవేంకటపతివి నీవెకాతువుగాక ।
వెఱచి నేజేసే విన్నపమేమి ॥ ౯౦॥

రామక్రియ.

పల్లవి

నారాయణాయ నమో నమో నానాత్మనే నమో నమో ।
యీరచనలనే యెవ్వరుదలంచిన యిహపరమంత్రములిందరికి ॥

(చరణము)

గోవిందాయ నమో నమో గోపాలాయ నమో నమో ।
భావజగురవే నమో నమో ప్రణవాత్మనే నమో నమో ।
వైవేశాయ నమో దివ్యగుణాయ నమో నమో యనుచు ।
యీవరుసలనే యెవ్వరుదలంచిన యిహపరమంత్రములిందరికి ॥

దామోదరాయ నమో నమో ధరణీశాయ నమో నమో ।
శ్రీమహిళాపతయే నమో శిష్టరక్షణే నమో నమో ।
వామనాయ తే నమో నమో వనజాక్షాయ నమో నమో ।
యీమేరలనె యెవ్వరుదలంచిన యిహపరమంత్రములిందరికి ॥

పరిపూర్ణాయ నమో నమో ప్రణవాగ్రాయ నమో నమో ।
చింతనశ్రీవేంకటనాయక శేషశాయినే నమో నమో ।
నరకధ్వంసాయ నమో నమో నరసింహాహ్వాయ నమో నమో ।
యిరవుగ నీగతినెవ్వరుదలంచిన యిహపరమంత్రములిందరికి ॥ ౯౦౬

లలిత.

పల్లవి

అంతర్యామి అలశితి సొలశితి ।
యింతట నీశరణిదె చొచ్చితిని ॥

(చరణము)

కోరినకోర్కులు కోయనికట్లు ।
తిరపు నీవవి తెంచకా ।
భాగపుబగ్గాలు పాపపుణ్యములు ।
నేరుపులబో నీవు నీవువద్దనకా ॥

జనులసంగములం జక్కరోగములు ।
విను విడువవు నీవు విడిపించకా ।
వినయపుద్వైన్యము విడువని కర్మము ।
చనదదె నీవిటుసంతపరచకా ॥

మదిలోచింతలు మయిలలు మణుంగులు ।
వదలవు నీవవివద్దనకా ।
యెదుటనె శ్రీవేంకటేశ్వర నీవడె ।
అదనంగాచితివి అట్టిట్టనకా ॥ ౪౦౭

ఆహిరి.

పల్లవి

దేవ నీమాయ తిమిరమెట్టిదో నా ।
భావము చూచిగొబ్బునంగావలె ॥

(చరణము)

వెడదుఃఖమపుడెల్ల వెసరుచుండుదుగాని ।
తడవి విరతింబొందితలంగలేను ।
అడియాసలందిరిగి అలయుచుండుదుగాని ।
మడిదోసకుల నివిమానలేను ॥

హేయము శ్రీసుఖమని యెఱుంగుచుండుదుగాని ।
పాయపుమదము చేతం బాయలేను ।
పాయని పాపాలుచూచి భయమందుచుందుంగాని ।
వోయయ్య యివిసేయకుండలేను ॥

కలకాలమిన్నియునుం గందు విందుంగాని మఱి ।
యెలమినొక్కటనైన యెచ్చరలేను ।
బలిమి శ్రీవేంకటేశబంధముక్తునింజేసి ।
తలంపులో నెలకొని దయంజూడవయ్యా ॥ ౪౦౮

పాడి.

పల్లవి

అభయమభయమో హరినీకు ।
విభుండవింతటికి వెరవింకనేది ॥

(చరణము)

జడిగొని మదిలో శాంతము నిలువదు ।
కడుంగడు దుస్సంగతివలన ।
యిడుమలేనిసుఖమించుకగానము ।
అడియాసల నాయలమటవలన ॥

తలంపులోన నీతత్త్వమునిలువదు ।
పలులంపటముల భ్రమవలన ।
కలిగిన విజ్ఞానగతియును దాగెను ।
వెలివిషయపు పెరివికులవలన ॥

ప్రక్కనఁబాపపుబంధములాడెను ।
చిక్కక నినుం దలంచినవలన ।
చిక్కులువాసెను శ్రీవేంకటపతి ।
నిక్కమునాకిదె నీకృపవలన ॥ ౪౦౯

బాళి.

పల్లవి

కొందరికివి సమ్మతియైతే కొందరికవిగావు ।
యిందరిలోపల నీవెడమాయలు యేగతిందెలిసెనే నయ్యా ॥

(చరణము)

దూరము కర్మమునకు జ్ఞానముతోడనె వొండొకటికిని ।
దూరము పరమునకుం బ్రపంచము తొలుతవిరుద్ధంబు ।
దూరము విరతికి సంసారము తుదమొదలేలేదు ।
యీరీతుల నీవెడమాయలు యేగతిందెలిసెద నేనయ్యా ॥
కూడదు దేహమునకు వాత్మకు గోత్రవిరోధంబెన్నండును ।
కూడదు కోపమునకు శాంత్తము గుణావగుణములను ।
కూడదు బంధమునకు మోక్షము కోరికలేకట్లుగాన ।
యేడగొలందిగా శ్రీహరిమాయలు యేగతిందెలిసెద నేనయ్యా ॥

శ్రీవేంకటపతి నన్నిగతింజిక్కించితివి జగమునను ।
భావింపంగరాదు నీమహిమ బహుముఖముల యర్థముగాన ।
యేవిధమును నేటికి నాకింక యెందెందని తగిలెదనేను ।
దైవికమగు నీదాసానదాస్యము దక్కినదే నాకు ॥ ౪౧౦

పాడి.

పల్లవి

అంతయు నీవె హరిపుండరీకాక్ష ।
చెంత నాకునీవె శ్రీరఘురామా ॥

(చరణము)

కులమును నీవే గోవిందుండానా ।
కలిమియు నీవే కరుణానిధి ।
తలంపును నీవే ధరణీధరానా ।
నెలవును నీవే నీరజనాభా ॥

తనువును నీవే దామోదరుడా ।
మనికియు నీవే మధుసూదనా ।
వినికియు నీవే విఠలుండా ।
వెనకముందు నీవె విష్ణుదేవుండా ॥

పుట్టుగు నీవె పురుషోత్తమా కొన ।
నట్టనడుము నీవే నారాయణా ।
యిట్టి శ్రీవేంకటేశ్వరుండానాకు ।
నెట్టయినగతి యింక నీవే నీవే ॥ ౪౧౧

బాళి.

పల్లవి

అన్నిట నీవంతర్యామివి అవుట ధర్మమే అయినను ।
యెన్నంగ నీవొక్కండవే గతియని యేచికొలుచుటే ప్రపన్నసుగతి ॥

(చరణము)

యేకాంతంబుననుండినపతిని యెనసి రమించుటే సతిధర్మంబు ।
లోకము రచ్చలలొనుండిన పతిలోగొనిపై కొనిరానట్లు ।
యీకొలందులనే సర్వ దేవతలయిన్నిరూపులై నీవున్నప్పుడు ।
కైకొని నిను బహుముఖములం గొలుచుటగాదా పతివ్రతధర్మంబు ॥

పూనినబ్రాహ్మణులలోపల నే నినుంబూజించుట వేదోక్తధర్మము ।
శ్వానకుక్కటాదులలోపల నిను సరిం బూజించంగరానట్లు ।
యీనియమములనే ప్రాకృతజనులను యీశ్వర నీశరణాగతిజనులను ।
కానక వొక్కట సరిగాఁజూచుటకాదం వివేకధర్మంబు ॥

శ్రీవేంకటపతి గురువను మతినేసేవే నాకును శిష్యధర్మము ।
ఆవలనీవల నితరమార్గములు యాత్మలోన రుచిగానట్లు ।
భావింపంగ సకలప్రపంచమును బ్రహ్మంసత్యజ్ఞానమనంతము ।
కైవశమై యిన్నిటా వెనుతగులుకాదా వివేకధర్మంబు ॥ ౪౧౨

ఆహిరి.

పల్లవి

కొరువంచరో కొటారు ।
ఆరసి మనసా అంతరాత్మకు ॥

(చరణము)

కొండలపొడవులు కోరికకుప్పలు ।
పండినపంటలు భవములివి ।
నిండినరాసులు నిజకర్మంబులు ।
అండనెయివి మాయారంభములు ॥
వెలిధాన్యంబులు విషయపురాసులు ।
పొలివారెటి వూరుపుగములు ।
కలుషపుమదమున కావుగప్పినవి ।
అలవిమీర మాయారంభములు ॥
బడి నింద్రియముల బంతులునురిపె ।
కడురతుల దండగట్టలతో ।
యెడనెడ శ్రీవేంకటేశు మహిమలనే ।
అడియాలపు మాయారంభములు ॥ ౪౧౩

ఆదిత: గీతానాం సంఖ్యా ౪౧౩.

157087
TL
035,1x
35N36

శ్రీ:

తిరుమల-తిరుపతి-దేవస్థానం వారిచే ప్రచురింపబడిన

పుస్తకసూచిక.

1. శ్రీవేంకటాచలమాహాత్మ్య ... సంపుట I and II, సంస్కృతమూలశ్లోకములు, హిందీ-భాషావివరణసహితము, దేవనాగరిలిపి.
2. ,, ... సంస్కృతమూలశ్లోకమాత్రము, తెలుగులిపి.
3. ,, ... సంస్కృతమూలశ్లోకమాత్రము, దేవనాగరిలిపి.
4. విమానార్చనకల్పమను మరీచిసంహితా ... ... సంస్కృతభాష, దేవనాగరిలిపి.
5. శ్రీవేంకటేశ్వరస్తుతి ... ... సంస్కృతభాష, తెలుగులిపి.
6. శ్రీవేంకటేశ్వరసుప్రభాత ... ... దేవనాగరిలిపి and తెలుగులిపి, ప్రత్యేకము.
7. తిరుపతి ప్రాచీన - శిలాశాసన - పరిశోధనచరిత్రము Epigraphical Report.
8. తిరుపతి ప్రాచీన-శిలాశాసనము. సంపుట I ... 236 శిలాశాసనార్థసహితము.
9. ,, ,, సంపుట II ... 168 ,,
10. ,, ,, సంపుట III ... 229 ,,
11. ,, ,, సంపుట IV ... 251 ,,
12. ,, ,, సంపుట V ... 176 ,,
13. ,, ,, సంపుట VI ... 192 ,,
in part I and II, వంశవృక్షాది.
14. శ్రీవేంకటాచల-ఇతిహాసమాలా (సంస్కృతభాషాత్మక) ... ...
15. తాళ్ళపాకసంకీర్తనగ్రంథావళి—Vol. I ... సంకీర్తనలక్షణాదిమండితము.
16. ,, ,, Vol. II అధ్యాత్మసంకీర్తనలు 415 సంకీర్తనలు.
17. ,, ,, Vol. III శృంగారసంకీర్తనలు. 650 సంకీర్తనలు.
18. అష్టమహిషీకల్యాణము తాళ్ళపాక-తిరువేంగళనాథవిరచితము, 7365 ద్విపదసహితము.
19. పరమయోగివిలాసము తాళ్ళపాక-తిరువేంగళనాథవిరచితము, 12755 ద్విపదసహితము.
20. ఉషాకల్యాణము తాళ్ళపాక-తిరువేంగళనాథవిరచితము, హరివంశమూలసహితము.

For copies apply to :—

The Commissioner,

T. T. Devasthanams, TIRUPATI.